సాహితీ
గత వారం పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

14-5-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 104 పేజీలు: 10+4 వెల: 6.50

ముంబయిలో తుఫాన్: పోలింగ్‌కు అంతరాయం

మోడీ ప్రసంగాలపై పిటిషన్‌ను తోసిపుచ్చిన హైకోర్టు

9లో

# ఓటెత్తిన ఎపి



సోమవారం విజయవాడలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద బారులుతీరిన ఓటర్లు



సోమవారం విజయవాడలో ఓ వృద్ధురాలిని ఓటు వేసేందుకు తీసుకువస్తున్న దృశ్యం

## మళ్లీ అధికారం మాదే: సిఎం జగన్

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ అత్యధిక స్థానాలతో గెలుపును సాధిస్తున్నామని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఎక్స్(ట్వీటరు) సామాజిక మాధ్యమంలో ఆయన సోమవారం ట్వీట్‌లో తాను ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. తిరిగి అధికారాన్ని చేపడుతున్నామ న్నారు. గత ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన 99శాతం వాగ్దానాలను అమలు చేసామన్నారు..ఈ ఎన్నికల్లో తొమ్మిది కీలక హామీలో నవరత్నాలు + ప్రజలు ముందు ఉంచామన్నారు.అమలుగాని వాగ్దానాలు చేయలేనని ప్రజలు స్పష్టంగా చెప్పానన్నారు. ఎవ్వరు ఎన్ని చెప్పిన, ఎంత దుష్ప్రచారం చేసిన జనం తన పక్కన నిలిచారన్నారు.తమబిడ్డ మాట నిలబడతాడని నమ్మార న్నారు. అందుకే వారు తనకు తిరిగి పట్టం కడుతున్నార న్నారు.చేసిన ప్రతి వాగ్దానం నేరవేర్చాను, నూటికి 99శాతం పనులు చేసానన్నారు. చేయలేని వారికి >>2



ఓటువేసిన సిఎం జగన్

## అసెంబ్లీ, లోక్‌సభ సీట్లకు ఒకేదఫా పోలింగ్

### మందకొడిగా ప్రారంభమైనా పుంజుకొన్న ఓట్లు

### పూర్తయ్యే వేళకు దాదాపు 82% పోలింగ్

### విజయవాడలో ఓటువేసిన గవర్నర్, సిఇఒ

### పులివెందులలో సిఎం జగన్, మంగళగిరిలో విపక్షనేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఓట్లు




ఓటువేసిన మాజీ సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ,లోక్‌సభ స్థానాలకు పోటీ అత్యంత రసవత్తరంగా, ప్రశాంతంగానే జరిగింది.సోమవారం పోలింగ్ సమయం ముగిసే సమయానికి రాష్ట్రంలో ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి 82 శాతానికిపైగా పోలింగ్ జరిగింది.పోలింగ్ మొదట మందకొండి సాగిన క్రమంగా భారీ స్థాయిలో పెరిగింది. అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు తప్ప ఎక్కడ చెప్పుకోదగ్గ అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు.తెనాలిలో అక్కడ శాసనసభ్యుడు అన్నబత్తునికి పోలింగ్‌బూత్ దగ్గర వాగ్వాదం జరిగింది.ఈ క్రమంలో ఆయనపై దాడి జరిగింది. ఈ సందర్భంలో కొంత ఘర్షణ వాతావరణం జరిగింది.అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం పాపక్కగారి పల్లె. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం రెంటాల,కడప జిల్లా చాపాడు మండలం చిన్న గులవలూరు, అనంతపురం జిల్లా కల్యాణదుర్గం మండలంలోను, >>2



పిఠాపురంలో ఓటువేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్



తాడేపల్లిగూడెంలో డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ



మంత్రి విడదల రజని



మంత్రి అంబటి దంపతులు



సిఇఒ ముఖేష్ కుమార్ మీనా



రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి

# పలుచోట్ల పోలింగ్ హింసాత్మకం



[illegible] మండలంలో [illegible] దృశ్యం

## రెండు చోట్ల కాల్పులు, లాఠీచార్జి

### బహాబాహీకి దిగిన వైఎస్సార్సీ, టిడిపి శ్రేణులు

(ప్రభాతవార్త)... రాష్ట్రంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినప్పటికీ కొన్ని ప్రాంతాలు మాత్రం రణరంగాన్ని తలపించాయి. భారీ ఎత్తున మోహరించిన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టేం దుకు లాఠీ ఛార్జి చేయాల్సి వచ్చింది. ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో కాల్పులు జరిపారు. సరిహద్దు భద్రతా బలగాలను సమస్యాత్మక ప్రాంతాల్లో ముందుగానే మోహరింపచేయడంతో ఎటువంటి ... గుంటూరు, ప్రకాశం, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో పలుప్రాంతాల్లో టిడిపి, వైఎస్సార్సీ శ్రేణులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పలు ప్రాంతాల్లో ఇరువర్గాలకు చెందిన కార్లు ధ్వంసం అయ్యాయి. గుంటూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీకి చెందిన నేత కారుకు నిప్పు పెట్టారు. తిరుపతి నియోజకవర్గం రామచంద్రపురం బ్రాహ్మణకాలువ సమీపంలో వైఎస్సార్సీ కార్యకర్తలు దొంగ ఓట్లు వేయడానికి వచ్చారని ఆరోపిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు వారిని అడ్డుకునే ప్రయ్నతం చేశాయి. ఈ విషయం తెలిసిన ఇరువర్గాలకు చెందిన కార్యకర్తలు భారీగా అక్కడికి చేరుకున్నారు. దీనితో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరువర్గాలు దాడులకు దిగడంతో సీఆర్‌పిఎఫ్ బలగాలు గాలిలోకి కాల్పులు జరిపాయి. ఇరువర్గాలను చెదరగొట్టి పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేవిధంగా చర్యలు తీసుకు న్నారు. ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం ముటుకూరులో వైఎస్సార్సీ, టిడిపి శ్రేణుల మధ్య ఘర్షణ, లాఠీ ఛార్జీ చేసినా ఫలితం లేకపోవడంతో మూడు రౌండ్ల కాల్పులు జరిపిన పోలీసులు. కానిస్టేబుల్‌తో పాటు ముగ్గురికి తీవ్రగాయాలు. సత్యసాయిజిల్లాలో నల్లమాడ మండలం నల్ల సింగయ్య గారిపల్లిలోని పోలింగ్ కేంద్రం వద్ద రిగ్గింగ్ జరుగుతోందని ప్రచారం జరగడంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు హుటాహుటిని అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. దీనితో కొందరు వారిద్దరిపై దాడికి యత్నించడంతో ఉద్రిక్త వాతావరణ నెలకొంది. భద్రతాబలగాలు అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు,

అనంతపురం తాడిపత్రిలో కమాన్ సర్కిల్‌లో వైఎస్సార్సీ, టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ వాతా వరణం నెలకొంది. పరస్పరం రాళ్లతో దాడి చేసుకో వడంతో కొందరికి స్వల్ప గాయాలు అయ్యాయి. పలు వాహనాలను ధ్వంసం చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. అన్నమయ్య జిల్లా పుల్లంపేటలో వైఎస్సార్సీ, జనసేన ఏజెంట్ల మధ్య వివాదం తలెత్తింది. వీరి ఘర్షణతో విసుగు చెందిన ఓటర్లు ఇవిఎంలను పగులగొట్టారు. దీనితో కొద్దిసేపు పోలింగ్ నిలిచిపోయింది. వెంటనే అధికా రులు ఇవిఎంలను తీసుకువచ్చి పోలింగ్ >>2

# రీపోలింగ్ అవసరంలేదు..

### హింసాత్మక ఘటనలకు బాధ్యులపై కఠిన చర్యలు: సిఇఒ ఎంకె మీనా

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణం లోనే జరిగాయని ఎపి ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.అక్కడక్కడ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నా యన్నారు.ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఘటనలకు బాధ్యులపై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. సోమవారం ముఖేష్‌కుమార్ మీనా మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సంద ర్భంగా చోటు చేసుకున్న అన్ని అంశాలపై పరిశీలకులనుంచి నివేదికలున్నాయన్నారు. సున్నిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ అమలులో ఉందన్నారు.ప్రతి అంశాన్ని క్షుణంగా పరిశీలిస్తామని తెలిపారు.

ఇక తెనాలి, మాచర్ల, అనంతపురంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటలను తీవ్రంగా పరిగణించినట్లు వివరించారు. ఎన్నికల కమిషన్. గృహనిర్భంధంతోపాటు కేసులు పెట్టాలని ఆదే శాలు జారీ చేసిందని చెప్పారు.పుంగనేరులో నిందితులను వదిలేసిన ఎస్ఐని సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. సాయంత్రం 4-6 గంటల మధ్య ఎట్టువంటి సంఘటనలు జరిగినా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిం చింది. కాగా సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల పలు దుర్ఘటనలు జరగడాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారం ముఖేష్ కుమార్ మీనా తీవ్రంగా పరిగణించారు. ముఖ్యంగా తెనాలి, మాచర్ల,అనంతపురంలో జరిగిన సంఘటలకు బాధ్యులైన వారిని వెంటనే గృహ నిర్భంధం చేయటంతో..కేసులు పెట్టాలని ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారు.

ఇక, పుంగనూరులో జరిగిన సంఘటనలో నింది తులను వదిలేసిన ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు సిఇఒ ముకేష్ కుమార్ మీనా వివరించారు.ఎక్కడ రీపోలింగ్ నిర్వహిం చాలనే అంశంపై ఎటువంటి ఫిర్యాదులు ఇప్పటికి రాలేదన్నారు.ఆయా అంశాలపై >>2



## రెండు ఎన్‌కౌంటర్లలో 11 మంది మృతి

### గడ్చిరోలిలో ముగ్గురు, చత్తీస్‌గఢ్‌లో 8 మంది

**గడ్చిరోలి(మహారాష్ట్ర), మే 13:** రాష్ట్రంలోని గడ్చిరోలి జిల్లాలో సోమవారం మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు మావెఓయిస్టులు మృతిచెందారు. వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారురర. మావోయిస్టు ల్లోని పెరిమిలి దళం సభ్యులు కాట్రన్‌గడ్డ గ్రామంలో బసచేసిఉన్నట్లు సమాచారం అందుకోవ డంతో పోలీసులు అటుగా బయలుదేరారు. భమ్రాగడ్‌తాలూకాలో స్థావరంగా ఉంటున్న మావోయిస్టులు తిరుగుబాటుకు పథక రచన చేస్తున్నట్లుగా ఉందని ఎస్‌పి నీలోత్పల్ తెలిపారు. సి-60 కమాండోలు, గడ్చిరోలి పోలీసులు వెంటనే ఆప్రాంతానికిచేరుకుని గాలింపు ప్రారంభించారు. మావోయిస్టులు వెంటనే తేరుకుని కాల్పులు ప్రారంభించారని, దీనితో సి-60 సిబ్బంది అందుకు తగ్గట్లుగా ప్రతిఘటించారని >>2

# నైరాశ్యంలో చంద్రబాబు

### సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్య

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబుకు తన రాజకీయ భవితవ్యం ఏమిటో నేటితో తెలిపోయిందని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.ఆయన నైరాశ్యంతో తమ పార్టీ కార్యకర్తలపై దాడులకు ఊసిగొల్పుతున్నారన్నారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కుప్పం, మాచర్ల, తాడిపత్రి, చిత్తూరు,దర్శి నియోజకవర్గాల్లో టిడిపి హింసాత్మకం ఘటనలు ఇసి దృష్టికి తీసుకువెళ్తున్నామన్నారు.ఓటమి భయంతో టిడిపి దాడులకు దిగుతొంది.వైకాంగ్రెస్ పార్టీ శ్రేణుల వీటిని పట్టించుకోకుండా సంయమనంతో, శాంతియుతంగా వ్యవహరించి పెద్ద ఎత్తున పోలింగ్ జరిగేందుకు సహకరించాలని ఆదేశించా మని, వారు పార్టీ కోసం అదే విధంగా నిలబడ్డారన్నారు.ఓటు వేసేందుకు వచ్చిన మహిళ లపై దుర్భాషలు ఆడుతూ,బెదిరిస్తూ, దాడులకు దిగుతున్నారన్నారు.చెదరని సంకల్పంతో మహిళలు భారీగా ఓటు వేసేందుకు తరలివస్తున్నారన్నారు. గంగాధర నెల్లూరు,విశాఖ వెస్ట్ నియోజకవర్గాల్లో బౌన్సర్లతో టిడిపి నేతలు హల్‌చల్ చేసారన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికల చరిత్రలో మొదటిసారిగా బౌన్సర్లును దించిన చరిత్ర టిడిపి దన్నారు..పలు చోట్ల ఇవిఎంలు పనిచేయకపోవడం,నెమ్మదిగా పనిచేయడం వల్ల వృద్దులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఇసి దృష్టికి తీసుకుని వెళ్ళామన్నారు.ఎండవేడిమి భరించలేక,క్యూలో నిలబడలేక వృద్దులను ఇబ్బం దులు పడుతున్నారన్నారు.ఈ విషయం ఇసికి తెలిపామన్నారు.కొందరు సిబ్బంది నిర్లక్ష్యపూరి తంగా వ్యవహరిస్తున్నందున ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామ న్నారు. పోలింగ్ సరళిని గమనిస్తే తాము మంచి మేజార్టీతో అధికారంలోకి వస్తామన్నారు.ఎక్కడెక్కడ నుంచి వచ్చిన ఓటర్లు ఇక్కడి పరిస్దితులు గమనించి సీఎం జగన్‌కే ఓటు వేయాలని నిర్ణయించుకున్నారన్నారు. తమ పార్టీ కచ్చితంగా గెలుస్తుందన్నారు.ఈ విజయాన్ని ఎవ్వరు ఆపలేరన్నారు.

## వర్షంలో తడుస్తూ ఓటు వేసిన జనం

3లో

# సిబిఎస్ఇ ఫలితాలు విడుదల

### టెన్త్‌లో 93.60%

### 12 తరగతిలో 87.98% ఉత్తీర్ణత

### రెండో స్థానంలో విజయవాడ

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) 10వ, 12వ తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను సీబీఎస్‌సీ సోమవారం ప్రకటించింది. 10వ తరగతిలో 93.60 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. 12వ తరగతిలో 87.98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు సీబీఎస్ఈ ప్రకటించింది. విద్యార్థులకు సంబం ధించిన ఫలితాల సిబిఎస్ఇ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు సిబిఎస్ఇ 10వ, 12వ తరగతి ఫలితాల కోసం ఎదురు చూస్తుండగా.. సోమవారం సిబిఎస్ఇ ఫలితాలను విడు దల చేసింది. సోమవారం ఉదయం 12వ >>2




ఓటు వేస్తున్న గవర్నర్ నజీర్



ఓటువేస్తున్న వైఎస్ షర్మిల



ఓటు వేసిన సజ్జల రామకృష్ణారెడ్డి



ఓటు వేసిన టిటిడి ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి

# ఓటెత్తిన ఎపి

>> చిత్తూరు జిల్లా పిలేరు, ప్రకాశం జిల్లా కొండెపి నియోజకవర్గం ముప్పాళ్ళలో, శ్రీసత్యసాయిజిల్లా పుట్టపర్తి మండలం నల్లపింగయ్యపల్లి, అనంతపురం జిల్లా ఉరవకొండ సమీపంలో పోలింగ్ కేంద్రాల దగ్గరల్లో వైఎస్సార్సీ,టీడీపీ కార్యకర్తలు, పోలింగ్ ఎజెంట్లు నడమ వాగ్వాదాలు, తోపులాటలు జరిగాయి.పరస్పరదాడుల్లో కొందరు గాయపడ్డారు.అనంతపురం జిల్లాలో వైకాంగ్రెస్,టీడీపీ మద్దతుదారులనుంచి పోలీసులు మరణాయుధాలు స్వాధీనం చేసుకున్నారు.పల్నాడు జిల్లా మాచర్లలో ఇవిఎంలు ధ్వంసం చేసారు.గన్నవరంలో టిడిపి, వైఎస్సార్సీ వర్గాల నడుమ ఘర్షణలు జరిగాయి.దర్శిలో టిడిపి,వైకాంగ్రెస్ కార్యకర్తలు పరస్పర కవ్వింపులకు దిగారు.ముగ్గురు టిడిపి కార్యకర్తలు కిడ్నాప్‌కు గురైనట్లు ఆ పార్టీ శ్రేణులు ఆరోపించాయి.వారు సురక్షితంగా ఉన్నట్లు ఇసి తెలిపింది.చంద్రబాబు పోటీ చేస్తున్న కుప్పం,లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరిలోను టిడిపి, వైకాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి.ఇక పోలింగ్ విషయానికి వస్తే సోమవారం అనుహ్యంగా ఓట్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆరంభంలో విశాఖ, కోస్తాంధ్ర జిల్లాలో తప్పించి దాదాపు రాష్ట్రమంతటా మంద కొడిగా సాగిన పోలింగ్ ఉదయం 9గంటల సమయానికి ఊపందుకుంది. అప్పటికి కేవలం 9.2శాతం ఉన్న పోలింగ్ శాతం క్రమంగా పెరిగింది.11గంటల ప్రాంతానికి దాదాపు 25శాతానికి పెరిగింది.భారీగా ఓటర్లు పోలింగ్‌బూత్‌లకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఉదయం 7గంటల ఓటింగ్ ఆరంభమైతే మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 40.26శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.అప్పటికి 1.70 కోట్ల మంది ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు.అప్పటికి అత్యధికంగా కడప జిల్లాలో 45.5శాతం మేర పోలింగ్ జరిగింది.తరువాతి స్థానాల్లో కృష్ణా, కోనసీమ, చిత్తూరు, బాపట్ల,నంద్యాల జిల్లాల్లో పోలింగ్ రికార్డు అయింది. అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 32.80శాతం మేర పోలింగ్ నమోదయ్యింది. పులివెందుల నియోజకవర్గంలో దగ్గదగ్గర 50శాతం పోలింగ్ పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు.ఈ సాయంత్రం పోలింగ్ ముగియడానికి కొద్ది ముందుగా నమోదైన ఓట్ల శాతాన్ని గమనిస్తే అల్లూరి సీతారామరాజు జిల్లాలో 52 శాతం,అనకాపల్లిలో 72శాతం,అనంతపురం 70శాతం, అన్నమయ్య జిల్లా 62శాతం,బాపట్ల జిల్లా 72శాతం, చిత్తూరు జిల్లా 72శాతం కోనసీమ 74శాతం, తూర్పుగోదావరి జిల్లా 72శాతం, ఏలూరు 67శాతం, గుంటూరు 68శాతం. కాకినాడజిల్లా 65శాతం, కృష్ణాజిల్లా 71శాతం, కర్నూలు జిల్లా 66శాతం, నంద్యాల 68శాతం, ఎన్టీఆర్ జిల్లా 52శాతం,పల్నాడు 79శాతం, పార్వతిపురం మన్యం జిల్లా 64శాతం,.సత్యసాయి జిల్లా 64శాతం, శ్రీకాకుళం 70శాతం, తిరుపతి 70శాతం, విశాఖపట్టణం 74శాతం, విజయనగరం 66శాతం,పశ్చిమగోదావరి జిల్లా 68శాతం కడప 68శాతం పోలింగ్ జరిగినట్లు సమాచారం, పోలింగ్ గడువు ముగిసిన తరువాత కుడా అనేక జిల్లాల్లో అప్పటికే వరుస లైన్లలో ఉన్నవారికి ఓటింగ్‌కు ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 82శాతానికిపైగా ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి సాయంత్రం అయిదు గంటల సమయానికికే 2.64కోట్లు మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించు కున్నారు.పోలింగ్ 19 ఏళ్ల యువకులనుంచి శతాధిక వృద్ధులు,దివ్యాంగులు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.పసిబిడ్డలతో సహ పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చిన వారు,కంటి చూపులేని వారు సహాయకులతో కలిసి వచ్చి ఓట్లు వేసారు. వృద్దులను,దివ్యాంగులు ఓటు వేసేందుకు వీలుగా వారిని వీల్‌చెయిర్స్,ఇతర సాధనాల ద్వారా ఎన్నికల సిబ్బంది.పోలీసులు పోలింగ్ కేంద్రాలకు తీసుకుని వచ్చి ఓటింగ్‌కు వీలు కల్పించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరింపచేసారు. ఎటు వంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సాధ్యమైనంత వరకు భద్రతా చర్యలు చేపట్టారు. ఇక ప్రముఖుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం జగన్ పులివెందులలో,టిడిపి నేత చంద్రబాబు, జనసేన నేత పవన్ కల్యాణ్‌లు మంగళగిరిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, రాష్ట్ర ప్రథమ పౌరుడు,గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సతీసమేతంగా విజయవాడ సెంట్రల్ నియోజరవర్గ పరిధిలో ఓటరుగా ఉన్నారు. ఆయన తన భార్యతో కలిసి రైల్వే పంక్షన్‌హాల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఇసి ముఖేష్‌కుమార్ మీనా కుడా ఇదే పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. విజయవాడ, నరసరావుపేట, జగ్గయ్యపేట ప్రాంతాల్లో ట్రాన్స్‌జెండర్లు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు.ఈ రోజు ఉదయం 7గంటలకు పోలింగ్‌కు ముందు మ్యాక్ పోలింగ్ నిర్వహించారు.పలు ప్రాంతాల్లో కొద్దిసేపు ఈవీఎంలు మొరాయించడంతో అధికారులు ఇబ్బందిపడ్డారు.

# పలుచోట్ల పోలింగ్ హింసాత్మకం

>> కొనసాగించారు. కడప జిల్లా జమ్మలమడుగులో వైసీపీ కూటమి కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు వెంటనే భారీగా మోహరించి పరిస్థితిని అదుపుచేశారు. పల్నాడు జిల్లా క్రోసూరులో కూడా ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. వెల్దుర్తి మండలం గొట్టిపాడు వద్ద జనసేన నేత కారుకు ప్రత్యర్థి వర్గం కార్యకర్తలు నిప్పు పెట్టారు. ముప్పాళ్ల మండలం నార్నెపాడులో అంబటి రాంబాబు అల్లుడు ఉపేష్ కారుపై దాడి చేయడంతో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. రెంటాలలో కూటమి అభ్యర్థి బ్రహ్మారెడ్డి కారు అద్దాలు ధ్వంసం చేశారు. పల్నాడు జిల్లా పాల్వాయిగేటు దగ్గర సిట్టింగ్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కారుపై జరిగిన దాడిలో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. మాచర్ల నియోజవర్గం రెంటచింతల మండలం తుమ్మూరు కోటలో ఒక వర్గం వారు ఈవీఎంలను ధంసం చేయడంతో సుమారు రెండు గంటల పాటు పోలింగ్ నిలిచిపోయింది. కృష్ణాజిల్లా పోరంకిలోని ఒక కేంద్రంలో దొంగ ఓట్లు పోల్ చేస్తున్నారని వైఎస్సార్సీ, టిడిపి వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. బాపట్ల జిల్లా చీరాల మండలం గవినివారిపాలెంలో తెలుగుదేశం పార్టీ ఏజెంట్‌పై వైసీపీ కార్యకర్తలు దాడి చేశారని ఆరోపణలు రావడంతో పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్న టిడిపి అభ్యర్థి కొండయ్య కారుపై దాడి చేయడంతో కారు పాక్షికంగా ధ్వంసం అయ్యింది. కృష్ణా జిల్లా వల్లభనేని వంశీ కారును అడ్డుకున్న టిడిపి కార్యకర్తలు. ఇరు వర్గాల మధ్య తోపులాట. చెప్పులతో పరస్పరం దాడులు చేసుకున్న కార్యకర్తలు. అనకాపల్లి కొత్తరేవు పోలవరం గ్రామంలోని ఒక పోలింగ్ కేంద్రంలో కుర్చీలతో కొట్టుకున్న వైసీపీ,టిడిపి కార్యకర్తలు. అనంతపురం కుందిర్పి మండలం బెస్తవారిపల్లిలో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారంటూ పరస్పరం రాళ్లు రువ్వుకోవడం ఉద్రిక్తత నెలకొంది. స్వల్ప లాఠీ ఛార్జితో ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు. కృష్ణాజిల్లా మోపిదేవిలంక గ్రామంలో తెలుగుదేశం, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో పలువురు కార్యకర్తలకు గామాలు. ఆసుపత్రికి తరలింపు. కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లంలో ఇటుకలతో దాడులు చేసుకున్న ఇరువర్గాలు. ముగ్గురికి తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలింపు. కాగా పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి. వెంటనే అధికారులు వాటి స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేశారు. దీనితో సుమారు అరగంట నుంచి రెండు గంటల వరకు పోలింగ్‌కు అంతరాయం ఏర్పడింది. ఎన్నికల కమిషన్ ముందుగానే గుర్తించిన 120 సమస్యాత్మక ప్రాంతాల్లో స్థానిక పోలీసులతో పాటు మిలట్రీ బలగాలను మోహరింపచేశారు. ఆంధ్రపోలీసులతో పాటు చెన్నయ్, కర్నాటక పోలీసులను కూడా బందోబస్తుకు వినియోగించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి తరలిరావడంతో పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం ఆరు గంటల వరకు క్యూలైన్లు కొనసాగాయి. ఆరుగంటల సమయంలో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లందరికీ ఓటు వేసే అవకాశం కల్పించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. దీనితో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లతో పోలింగ్ కొనసాగించారు. దీనితో రాత్రి పొద్దుపోయేవరకు పోలింగ్ జరిగింది.

# సిబిఐఎస్ఇ ఫలితాలు విడుదల

>> తరగతి ఫలితాలను ప్రకటించగా.. సాయంత్రం 10వ తరగతి ఫలితాలను విడుదల చేశారు. 10వ తరగతిలో 93.60 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 2.12 లక్షల మందికి 90 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చాయి. 47,983 మందికి 95 శాతానికి పైగా స్కోరన సాధించారు. అత్యధికంగా తిరువనంతపురంలో 99.75 శాతం, విజయవాడలో 99.60 శాతం, చెన్నైలో 99.30 శాతం, బెంగళూరులో 99.26 శాతం ఉత్తీర్నత నమోదైంది. సిబిఎస్ఇ 10వ తరగతి పరీక్షలు ఈ ఏడాది ఫిబ్రవరి 15 నుంచి మార్చి 13వ తేది వరకు నిర్వహించారు.

**12వ తరగతిలో 87.98 శాతం ఉత్తీర్ణత**

సీబీఎస్ఈ 12వ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో 87.98 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 91.52 శాతం అమ్మాయిలు ఉండగా.. 85.12 శాతం మంది బాలురు ఉన్నారు. పాసైన వారిలో 1.16 లక్షల మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించారు. 24,068 మంది విద్యార్థులు 95 శాతానికి పైగా స్కోర్ సాధించారు. ఇక 12వ తరగతిలోనూ తిరువనంతపురం మొదటి స్థానంలో నిలిచింది. తిరువనంతపురంలో 99.91 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. విజయవాడలో 99.04 శాతం, చెన్నైలో 98.47 శాతం, బెంగళూరులో 96.95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు సిబిఎస్ఇ బోర్డు ప్రకటించింది. సిబిఎస్ఇ 12వ తరగతి వార్షిక పరీక్షలను ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2వ తేది వరకు నిర్వహించారు.

# మాదే: సిఎం జగన్

>> వివరించానన్నారు. తాను నేరుగా ప్రజల మధ్యకు వెళ్ళినప్పుడు.చేసిన పనులు చెప్పినప్పుడు వారు విశ్వసించారన్నారు.వారి మన్ననలు,దేవుని దయతో ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తానన్నారు. పోలింగ్ జరిగిన అన్ని చోట్ల నుంచి పాజిటీవ్ నివేదికలు వస్తున్నాయన్నారు.ఈ సమయంలో కూడా ప్రజలును మభ్యపెట్టడానికి చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు ప్రయత్నిస్తున్నారన్నారు.వారి మైండ్ గేమ్‌లకు కాలం చెల్లిందన్నారు. ప్రజలు తనతో ఉన్నారన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి రీత్యా పునరేకిరణ అంశానికి కట్టుబడి ఉంటానన్నారు.దేవుని చల్లని దీవెనతో తాను అధికారంలోకి వస్తానన్నారు.పులివెందుల నుంచి పోటీ చేస్తున్న సీఎం జగన్ తన సతీమణితో కలిసి అక్కడ తన ఓటు హక్కును వినియోగించు కున్నారన్నారు.

# 11 మంది మృతి

>> ఎస్‌పి వివరించారు. కాల్పులు విరమించిన తర్వాత ఒక పురుషుడు, ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతదేహాలె స్పాట్‌నుంచి రికవరీచేసుకున్నట్లు తెలిపారు. వారిలో పరిమిలి దళం ఇన్‌ఛార్జి కమాండర్ వాసుకూడా ఉన్నట్లు చెప్పారు. ఎకె47 రైఫిల్, కార్బైన్, ఇన్సాస్ రైఫిల్, మావోయిస్టుసాహిత్యం వంటివి స్పాట్‌లో లభించాయి. మావోయిస్టులు మార్చి జూన్‌మధ్య కాలంలో తమ కేడర్‌ను పటిష్ఠం చేసి శక్తివంతం అయ్యేందుకుగాను భారీ దాడులు నిర్వహించేందుకు పథకం వేసారు. గ్రీన్‌కవర్ ఆసరగాచేసుకుని అటవీప్రాంతాల్లో మాటువేసిదా డులకు పాల్పడుతున్నారని ఎస్పీ నీలోత్పల్ తెలిపారు.

**ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మృతి**

ఛత్తీస్‌గడ్‌లోకొనసాగుతున్న మావోయిస్టు గాలింపు చర్యల్లో భాగంగా సోమవారం సెమ్రా ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురుదాడుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందినట్లు తేలింది. సుక్మాజిల్లా బోటెతెంగో ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతాదళాలు అక్కడికి వెళ్లి స్థానిక పోలీసులతో కూంబింగ్ నిర్వహించాయి.

మావోయిస్టులు తారసపడటం ప్రత్యేక టీమ్‌ను చూడగానే కాల్పులు జరిపారని, ప్రతిఘటించేందుకు జరిపిన కాల్పుల్లో ఎనిమిది మంది మరణించినట్లు చెపుతున్నారు. అయితే ఇంకా కొనసాగుతున్న ఎదురుకాల్పులు మరికొంతమంది హతమయ్యే అవకాశం ఉన్నట్లు చెపుతున్నారు. ఘటనా ప్రాంతంలోపోలీసులు భారీ ఆయుధ డంప్‌ను స్వాధీనంచేసుకున్నారు.

# రీపోలింగ్ అవసరంలేదు..

>> సమగ్రనోట్ ఇస్తామన్నారు.ఓటరు జాబితా విషయంలో ఈ సారి ఎటువంటి ఫిర్యాదులు లేవని సీఈవో ముఖేష్‌కుమార్‌మీనా స్పష్టం చేసారు. ఇవిఎంలకు సంబంధించి కొన్ని సమస్యలు వచ్చాయి.275 బీయూలు,217 సీయూలు,600ల వీవీ ప్యాట్‌లకు సంబంధించి సమస్యలు తలెత్తాయి. పోలింగ్ కేంద్రాలు వద్ద 20వేల యంత్రాలు అదనంగా ఉంచామన్నారు.మాచర్ల కేంద్రంలో ఈవీఎంలు దెబ్బతిన్నాయి. ఇంజినీర్లు యంత్రాలను పరిశీలించి,డేటా వస్తుందని చెప్పారు.ఇదే నియోజకవర్గంలో 8 కేంద్రాల్లో మార్చి మళ్ళీ పోలింగ్ నిర్వహించామన్నారు.ఇక ఆ రోజు పోలింగ్ గడువు ఆరుగంటల తరువాత కుడా 3500ల పోలింగ్ కేంద్రాల వద్ద అప్పటికి క్యూలైనుల్లో ఉన్నవారికి ఓటు వేసేందుకు వీలు కల్పించామన్నారు.అందువలన ఈ కేంద్రాల్లో రాత్రి 10గంటలకు దాటినా పోలింగ్ జరిగే అవకాశం ఉందన్నారు.

**తెనాలిఎమ్మెల్యే అన్నాబత్తునిపై చర్యలు తీసుకున్నాం**

తెనాలి ఎంఎల్ఏ అన్నాబత్తుని శివనాగేశ్వరరావు ఓటరుపై చేయిచేసుకున్న ఫిర్యాదుపై విచారించి ఆయనపై చర్యలు తీసుకున్నట్లు సిఇఒ మీనా తెలిపారు.పోలింగ్ పూర్తయ్యే వరకు ఎమ్మెల్యే శివకుమార్‌ను గృహనిర్బంధంలో ఉంచాలని ఆదేశించామన్నారు. తెనాలిలో ఒక పోలింగ్ బూత్‌లోకి ఎంఎల్ఏ వెళ్తుండగా,క్యూలైన్‌లో ఉన్న గొట్టిముక్క సుధాకర్ అభ్యంతరం తెలిపారు.అతని అన్నాబత్తుని చేయి చేసుకున్నారు.ఓటరు ఆయనను తిరిగి కొట్టారు.ఈ వీడియో బాగా వైరల్ కావడంతో ఇసి స్పందించి,ఎంఎల్ఏపై చర్యలకు ఆదేశించింది.

## వారం - వర్జ్యం

తేది : 14-05-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
సప్తమి తె.4.20, పుష్యమి మ.1.04,
వర్జ్యం రా.3.07-4.52
దు.ఉ.8.19-9.11, 2) రా.11.50-12.42
శుభసమయం ఉ.6.14-7.57,
సా.6.39-7.37
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు.

**వృషభం :** దూరపు బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**మిథునం:** బంధుమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. తగాదాలకు దూరంగా వుండడం మంచిది.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**సింహం :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.వస్త్రాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కన్య :** దగ్గర వ్యక్తులు కీలక విషయంలో సహకరిస్తారు. సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయి.

**తుల :** స్నేహ పరిచయ బాంధవ్యాలు మెరుగుపడతాయి. కుటుంబ సభ్యులతో కొన్ని ముఖ్య విషయాలు చర్చిస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు పదోన్నతులు లభిస్తాయి. ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది.

**ధనుస్సు:** దేవాలయ సందర్శనం చేసుకుంటారు. క్రీడల యందు ఆసక్తి కలిగివుంటారు.

**మకరం :** ఆర్థిక సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. తగాదాలకు దూరంగా వుండండి.

**కుంభం :** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ధనలాభం పొందుతారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:13/05/24

DAY - SINGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 475985
2nd Prize Rs.7000/- 58048
3rd Prize Rs.3500/-
02192 07586 14317 19948 29542
57862 71833 81480 85964 90363
4th Prize Rs.200/-
0750 2129 3236 4202 6080 7199 7329
7607 7660 7667
5th Prize Rs.100/-
1309 3355 3503 3802 4284 4505 4531
4866 7708 7742
6th Prize Rs.50/-
0099 2033 3382 4976 6065 8186 9356
0173 2066 3414 5106 6312 8204 9470
0214 2232 3545 5160 6393 8309 9534
0215 2270 3564 5168 6406 8337 9555
0472 2392 3618 5247 7152 8351 9561
0495 2416 3697 5251 7187 8482 9831
0704 2463 3733 5350 7219 8649 9867
0717 2566 3833 5477 7231 8705 9962
1006 2593 4011 5521 7280 8828 9966
1008 2637 4294 5596 7470 8894 9980
1307 2647 4475 5627 7529 8902
1447 2933 4575 5673 7622 8915
1557 2994 4781 5899 7704 8923
1578 3219 4789 5994 7793 9002
1724 3264 4938 6036 7935 9216

DAY - KUIL SERIES Dr No:239
1st Prize Rs.100000/- 236627
2nd Prize Rs.7000/- 08110
3rd Prize Rs.3500/-
07658 12976 42651 49296 61236
75206 76429 81226 84372 94857
4th Prize Rs.200/-
0930 1228 6487 7037 7101 7768 8284
8630 9319 9866
5th Prize Rs.100/-
0812 1616 1625 2590 3724 3839 4964
6597 7187 7774
6th Prize Rs.50/-
0141 1677 3468 4837 6339 7411 9204
0181 1789 3497 4849 6425 7544 9362
0206 1794 3620 5003 6452 7580 9387
0223 1813 3670 5062 6502 7594 9596
0340 1904 3723 5110 6591 7643 9615
0343 2009 3755 5143 6613 7843 9689
0351 2017 3782 5247 6616 7890 9701
0399 2041 3802 5381 6691 8278 9728
0595 2060 3837 5607 6788 8389 9759
0650 2300 3870 5726 6875 8493 9979
1052 2644 3980 5895 6958 8496
1134 2663 4417 5900 6979 8707
1201 2740 4503 5982 7055 9040
1371 2978 4732 6130 7212 9084
1489 3337 4757 6242 7391 9096

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:13/05/24

DAY - ROSA SERIES Dr No:239
1st Prize Rs.100000/- 571432
2nd Prize Rs.7000/- 51777
3rd Prize Rs.3500/-
01258 03319 03665 42538 44972
76981 79474 82114 83107 90858
4th Prize Rs.200/-
0689 1758 2145 2945 3039 3418 5168
6571 7903 9575
5th Prize Rs.100/-
0647 2645 3846 4670 5997 7417 7805
8894 8911 9182
6th Prize Rs.50/-
0258 1797 2967 4198 5702 7758 9036
0283 1928 3038 4228 5727 7823 9157
0294 2001 3089 4230 6071 7997 9190
0535 2152 3122 4601 6096 8010 9211
0538 2159 3211 4655 6156 8060 9237
0773 2222 3284 4926 6344 8194 9382
0818 2417 3348 5005 6424 8302 9788
0832 2438 3489 5017 6521 8312 9925
0847 2478 3507 5144 6938 8327 9957
0984 2526 3698 5227 7135 8387 9998
1103 2591 3713 5238 7366 8406
1162 2664 3736 5278 7425 8507
1230 2666 3950 5427 7599 8618
1246 2908 4143 5617 7632 8703
1676 2930 4186 5678 7639 8941

DAY - DEAR SERIES Dr No:239
1st Prize Rs.100000/- 742318
2nd Prize Rs.7000/- 61261
3rd Prize Rs.3500/-
00047 14951 18035 25932 26630
27677 49813 64501 64535 80406
4th Prize Rs.200/-
0879 2435 4182 4639 5094 5266 5518
5877 7108 8782
5th Prize Rs.100/-
0128 1410 1533 3008 3414 4077 4210
5810 8934 9876
6th Prize Rs.50/-
0062 1634 3054 4797 6204 7759 9038
0071 1680 3136 4870 6506 7853 9213
0078 1920 3826 5090 6555 7856 9294
0232 1943 3828 5351 6640 7874 9363
0444 1957 3989 5354 6962 7914 9474
0500 1965 4003 5422 7089 7942 9490
0804 1970 4009 5617 7241 8281 9543
0877 2352 4162 5748 7310 8283 9641
0881 2609 4231 5770 7322 8343 9657
0898 2689 4432 5874 7343 8344 9820
0915 2776 4456 5909 7455 8698
1084 2823 4505 5962 7483 8857
1179 2860 4710 5994 7530 8865
1337 2891 4769 6071 7574 8970
1592 2929 4791 6091 7710 8997

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:13/05/24

DAY - THANGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 968404
2nd Prize Rs.7000/- 78846
3rd Prize Rs.3500/-
10859 27083 39046 52128 56158
58024 75994 91363 91957 92136
4th Prize Rs.200/-
0557 2044 5523 8098 8154 8205 8333
8674 9148 9646
5th Prize Rs.100/-
0281 0822 2106 2958 3148 3529 3999
6861 9247 9704
6th Prize Rs.50/-
0215 1464 3118 4121 5261 7391 8112
0385 1477 3119 4133 5448 7460 8239
0480 1509 3172 4173 5550 7561 8313
0722 1532 3181 4216 5558 7599 8628
0830 1577 3221 4270 6067 7631 8629
0907 1975 3254 4347 6181 7700 9245
0919 2025 3362 4375 6205 7756 9402
0920 2166 3438 4576 6262 7796 9686
1006 2320 3454 4635 6439 7797 9745
1026 2734 3480 4653 6751 7865 9770
1029 2786 3520 4848 6803 7911
1046 2812 3627 5067 6858 7929
1089 3008 3869 5080 7228 7930
1096 3071 3997 5148 7350 7989
1210 3092 4025 5223 7351 8104

DAY - VAIRAM SERIES Dr No:98
1st Prize Rs.50000/- 139279
2nd Prize Rs.7000/- 85657
3rd Prize Rs.3500/-
04026 08581 21693 23816 28907
36927 37997 57371 64251 77553
4th Prize Rs.200/-
0493 2455 4335 5541 6094 6422 8351
8390 8482 8484
5th Prize Rs.100/-
0049 0484 0815 5329 5476 6889 7106
8914 9007 9900
6th Prize Rs.50/-
0005 1572 3022 4675 6140 7951 9351
0079 1829 3083 4819 6224 8034 9388
0129 1879 3229 4824 6274 8047 9458
0140 1898 3466 4888 6295 8056 9472
0266 1917 3468 5093 6455 8075 9589
0275 2055 3681 5137 6672 8109 9615
0507 2071 3891 5192 6773 8204 9806
0542 2546 3980 5413 6934 8207 9851
0652 2549 4056 5551 7120 8263 9876
0654 2628 4081 5640 7205 8407 9895
1014 2754 4425 5652 7258 8591
1084 2770 4437 5849 7332 8603
1223 2788 4513 5949 7504 9174
1225 2951 4528 6066 7668 9187
1400 2973 4554 6119 7919 9188

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:13/05/24

DAY - NALLANERAM SERIES Dr No:239
1st Prize Rs.50000/- 644341
2nd Prize Rs.7000/- 99113
3rd Prize Rs.3500/-
03164 17932 18831 25094 27943
42288 67218 74884 94292 98637
4th Prize Rs.200/-
3054 3066 3525 3819 4339 4345 5207
5909 6502 8218
5th Prize Rs.100/-
0087 0826 1996 2532 3736 4346 5255
6408 7723 9334
6th Prize Rs.50/-
0026 1546 3334 4738 6503 7351 9125
0133 1627 3466 5103 6504 7474 9130
0134 1665 3545 5127 6567 7603 9531
0265 1673 3555 5301 6615 7608 9642
0426 2015 3642 5351 6622 7631 9662
0427 2174 3726 5622 6651 7818 9715
0513 2389 3756 5628 6848 7948 9793
0605 2742 3848 5679 6870 8004 9795
0757 2867 3962 5736 6907 8137 9805
0932 2877 3985 5953 6922 8203 9924
0999 3185 4325 5999 7025 8362
1026 3187 4382 6103 7075 8602
1066 3219 4579 6350 7124 8727
1089 3327 4652 6462 7201 8761
1349 3329 4657 6501 7282 9046

DAY - MANI SERIES Dr No:98
1st Prize Rs.50000/- 417526
2nd Prize Rs.7000/- 65081
3rd Prize Rs.3500/-
07866 12798 40069 40103 42919
66550 73319 75906 76701 81309
4th Prize Rs.200/-
0124 0723 2035 2609 4043 5882 5971
6091 9336 9340
5th Prize Rs.100/-
0968 1316 1992 2849 2923 4783 6607
6928 7568 9970
6th Prize Rs.50/-
0174 1473 2735 4321 6278 7735 9096
0393 1609 2816 4483 6320 7844 9132
0450 1660 2907 4575 6450 7921 9181
0560 2030 2931 4786 6463 7986 9294
0625 2156 3017 4929 6486 8064 9297
0658 2172 3290 4977 6714 8085 9391
0711 2221 3426 5436 6779 8151 9595
0782 2239 3434 5546 6828 8328 9678
0866 2332 3941 5705 6877 8419 9739
0917 2338 3956 5805 6975 8480 9802
0924 2376 4024 5837 7021 8715
1068 2389 4053 5959 7046 8904
1109 2398 4056 6056 7080 8939
1325 2617 4166 6110 7127 9087
1379 2659 4174 6244 7310 9093

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:13/05/24

DAY - KUMARAN SERIES Dr No:239
1st Prize Rs.50000/- 784893
2nd Prize Rs.7000/- 49203
3rd Prize Rs.3500/-
00720 04197 06698 50173 51538
52563 82276 86915 94582 94679
4th Prize Rs.200/-
0061 0630 3117 3936 4400 4999 5504
5794 6429 9062
5th Prize Rs.100/-
0005 0479 1785 4224 4577 5069 5360
5536 7983 9045
6th Prize Rs.50/-
0212 1684 2706 4952 6255 7574 8955
0218 1705 2799 5057 6300 7664 9150
0237 1715 2936 5084 6311 7835 9211
0335 1728 3010 5102 6346 7836 9220
0351 1805 3049 5155 6537 8017 9228
0448 1909 3053 5433 6555 8047 9251
0482 2052 3389 5465 6608 8126 9653
0707 2509 3763 5492 6626 8169 9726
0879 2564 3810 5641 6970 8309 9811
0885 2597 3989 5713 7038 8352 9977
1160 2635 4138 5833 7117 8392
1226 2636 4251 5903 7119 8753
1246 2670 4310 5981 7159 8802
1576 2683 4341 6071 7294 8852
1604 2695 4738 6079 7438 8889

DAY - VISHNU SERIES Dr No:239
1st Prize Rs.50000/- 334549
2nd Prize Rs.7000/- 73859
3rd Prize Rs.3500/-
04299 24165 34443 37308 49050
60491 65470 67815 74189 88496
4th Prize Rs.200/-
1269 2207 2417 3350 6615 7365 8765
9015 9206 9282
5th Prize Rs.100/-
0014 0802 1863 2203 2662 2887 3723
5610 6682 8593
6th Prize Rs.50/-
0054 1180 1973 3835 5619 7575 9399
0122 1247 2073 4046 5809 7602 9409
0220 1266 2102 4125 5942 7614 9426
0274 1282 2124 4414 5977 7884 9467
0279 1412 2320 4582 6119 7960 9478
0334 1424 2421 4681 6128 8316 9648
0390 1451 2533 4686 6175 8320 9721
0693 1467 2573 4747 6279 8503 9940
0721 1515 2606 4905 6429 8510 9963
0752 1538 2608 4991 6616 8573 9980
0816 1563 2630 4994 6745 8699
0823 1677 2925 5097 6904 8753
0841 1782 3284 5201 6950 8760
1106 1923 3351 5478 7363 8938
1174 1966 3380 5479 7553 9371

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:13/05/24

DAY - SWARNALAXMI SERIES Dr No:239
1st Prize Rs.50000/- 831857
2nd Prize Rs.7000/- 93728
3rd Prize Rs.3500/-
14632 27389 35480 48797 53637
62935 69638 74412 89505 96461
4th Prize Rs.200/-
0246 0847 3199 3311 5511 5530 5601
5785 6090 8432
5th Prize Rs.100/-
0562 1123 1414 2897 3051 5843 7504
9261 9558 9795
6th Prize Rs.50/-
0058 1588 3042 4912 6499 7514 9101
0084 1764 3075 4921 6527 7631 9463
0366 1878 3376 4984 6551 7664 9584
0408 1951 3791 5073 6644 7672 9629
0548 1967 3808 5189 6665 8008 9661
0603 1995 4141 5358 6810 8041 9704
0941 2322 4320 5377 6883 8115 9814
1019 2465 4411 5749 6979 8445 9900
1043 2488 4492 5756 6983 8548 9913
1054 2572 4535 5769 7005 8555 9925
1073 2588 4678 5837 7305 8590
1085 2708 4734 5894 7321 8645
1238 2809 4844 5928 7344 8710
1386 2951 4845 6081 7357 8963
1390 3019 4866 6150 7508 8987


DAY - LION SERIES Dr No:98
1st Prize Rs.50000/- 574999
2nd Prize Rs.7000/- 24845
3rd Prize Rs.3500/-
14762 28906 35486 48568 57657
61154 71846 84930 88535 93578
4th Prize Rs.200/-
0301 1339 2264 2416 3372 3389 3721
4987 5033 6482
5th Prize Rs.100/-
1295 2306 3420 4806 5055 5363 6202
7202 7592 9812
6th Prize Rs.50/-
0252 1642 2680 3964 5706 6837 8801
0295 1947 2689 4000 5949 6970 8871
0296 2051 2764 4045 5997 7096 8931
0329 2103 2896 4326 6057 7218 8966
0334 2105 2950 4389 6099 7349 9095
0597 2123 2960 4465 6122 7570 9159
0831 2194 2997 4478 6248 7640 9245
0899 2295 3064 4678 6275 7729 9443
0992 2413 3109 4805 6304 7803 9561
1000 2460 3134 4844 6332 7807 9682
1185 2549 3183 5038 6594 7870
1197 2575 3352 5171 6606 8038
1222 2603 3867 5264 6654 8353
1291 2656 3936 5309 6689 8571
1299 2675 3952 5332 6784 8598

14-5pg3exHNWMJQEf.qxd:14-5pg3exHNWMJQEf.qxd 01/01/01 6:59 AM Page 1




రాజంపేట పార్లమెంటు అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు


ఓటు వేసిన నాదెండ్ల మనోహర్


ఓటు వేస్తున్న విజయసాయి రెడ్డి


ఓటు వేసిన వైఎస్ భారతి

# తిరుపతి జిల్లాలో దొంగ ఓటర్ల కలకలం

## వైఎస్సార్సీ, టిడిపి మధ్య ఉద్రిక్తత

## ఆర్‌సిపురం మండలం బ్రాహ్మణకాలువలో గాల్లోకి పోలీసు కాల్పులు


దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**తిరుపతి,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా వ్యాప్తంగా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ దొంగ ఓటర్ల కలకలం రేకెత్తించడం తప్ప 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి లోప్రశాంతంగాముగిసింది.సాయంత్రం 6గంటలవరకు పోలింగ్ కేంద్రాల్లో క్యూలో నిల బడిన ఓటర్లందరికీ రాత్రి 8గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఉదయం 7గంటలకుప్రారంభమైనఎన్నికల ఓటింగ్ సరళి ఒకటిరెండు పోలింగ్ కేంద్రాల్లో ఇవిఎంలు మొరాయించడం తప్ప మిగిలిన అన్ని చోట్ల సకాలంలో ఓటింగ్ మొదలైంది. ఉదయం 6గంటలకే క్యూలో నిలబడిన ఓటర్లు పోలింగ్ ప్రక్రియ మొదలవడంతో ఓటు హక్కు వినియో గించుకున్నారు. తిరుపతి జిల్లా అంతటా పూర్తిస్థాయిలో భారీగా పోలీసుబలగాలు మోహ రింపజేసి, భద్రత కల్పించడంతో అంతా ప్రశాంతంగా ముగిసింది.సాయంత్రం 6గంటల సమ యానికి తిరుపతి జిల్లాలో 65శాతం పోలింగ్ నమోదైంది. తిరుపతి జిల్లాలోని తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, సూళ్ళూరుపేట, సత్యవేడు,చంద్రగిరి నియోజక వర్గాల్లోని అనేకపోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు సాయంత్రం 6గంటలకు కూడాబారులుతీరి వున్నారు. రాత్రి వరకు పోలింగ్ చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 2,140పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, 1,461 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌తో నడిచాయి. తిరుపతిజిల్లాలో పట్టణ ప్రాంతాల్లోనే గాక గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ సారి ఓటర్లు ఎంతో ఉత్సాహంతో ఉదయం నుండి ఓటు వేయడానికి ఉత్సాహం చూపారు.రాష్ట్రంలోనే తిరుపతి అసెంబ్లీకి అత్యధికంగా 46మంది అభ్యర్థులు పోటీలో ఉండటంతో ఓటర్లు కూడా తమ అభ్యర్థికి ఓటు వేసేందుకు కొంత సమయం పట్టింది.తిరుపతి జిల్లాలో 18,12,980మంది ఓటర్లు ఉండగా ఇటీవలకొత్తగా 41,993మంది యువత ఓటు హక్కు ఏర్పరచు కున్నారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 3,02,503 మంది ఓటర్లు, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 2,48,536మంది ఓటర్లు, వెంకటగిరి నియోజకవర్గంలో మొత్తం 2,43, 582 మందిఓటర్లు, గూడూరు నియోజక వర్గంలో మొత్తం 2,45,205మంది ఓటర్లు, సూళ్ళూరుపేట నియోజకవర్గంలో 2,42,610 మంది ఓటర్లు ,చంద్రగిరి నియోజక వర్గంలో 3,155,159మంది ఓటర్లు,సత్యవేడు నియోజక వర్గంలో 2,15,385మంది ఓటర్లు ఉన్నారు.

**ఉత్సాహంగా ఓటేసిన ఓటర్లు:**

తిరుపతి జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవరా ్గల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఓటర్లు ఉత్సాహంతో వచ్చి ఓటు వేయడం కనిపించింది. ఉదయం పోలింగ్ ప్రారంభమైన గంటసమ యంలో 2శాతంఓటింగ్ నమోదైంది.ఉదయం 9గంటలసమయానికి తిరుపతి అసెంబ్లీలో 10.15శాతం,శ్రీకాళహస్తి8.2శాతం,వెంకటగిరి10 .శాతం, గూడూరు 4.67 శాతం,సూళ్ళూరుపేట 10.25శాతం,చంద్రగిరి 11.1శాతం ఓటింగ్ నమోదైంది. మధ్యాహ్నం 1గంటసమయానికి తిరుపతిలో 30.34శాతం, శ్రీకాళహస్తి 46.85, వెంటకగిరి41.14శాతం,గూడూరు35.66,సూళ ్ళూరుపేట 41.12, చంద్రగిరి 44.83,సత్యవేడు 33.75 శాతం ఓటింగ్ నమోదైంది.

కాగా సాయంత్రం 5గంటలవరకు తిరుపతి పార్లమెంట్‌కు 65.91శాతం ఓట్లు నమోద య్యాయి. ఇకతిరుపతిఅసెంబ్లీకి 52.37శాతం, వెంకటగిరి 69.2శాతం, శ్రీకాళహస్తి 72.34 శాతం, గూడూరు 63.56శాతం, చంద్రగిరి 70.9శాతం, సత్యవేడు అసెంబ్లీకి 65.34శాతం ఓటింగ్ నమోదైంది. తిరుపతి జిల్లాలో 65.88 శాతంకాగా పోలింగ్ ప్రక్రియ ముగిసే సమాయా నికి 69శాతం ఓట్లు పోలైనట్లు తెలుస్తోంది.

**వైఎస్సార్సీ దొంగ ఓటర్లతో గందరగోళం:**

తిరుపతి జిల్లాలో పూర్తిస్థాయిలో ప్రశాంతంగా జరిగిన ఎన్నికల పోలింగ్ తిరుపతి నగరంలోని జీవకోన, దొడ్డాపురంవీధి, కెటిరోడ్డులోని ఓరియంటల్ కళాశాల పోలింగ్ కేంద్రం, సుంద రయ్యనగర్, దొడ్డాపురం వీధి,పల్లెవీధిలోని పోలింగ్ కేంద్రాల్లో దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన వారిని టిడిపి, జనసేన,బిజెపి కూటమి నాయకులు పట్టుకుని పోలీసులకు అప్పగిం చారు. బిఎస్ఎఫ్ బలగాలు వారికి తగిన రీతిలో గుణపాఠం చెప్పారు. తిరుపతి కరణాల వీధిలో వైకాపాకు ఓటు వేయాలని కోరుతూ ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీని తొలగించాలని ఎన్డీఎ కూటమి ఎన్నికల అధికారులకు ఫిర్యాదుచేయగా,దానిని తొలగించారు. కాగా తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని ఆర్‌సిపురం మండలం బ్రాహ్మణకాలువ పోలింగ్ కేంద్రంలో దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన కొందరు వైసిపి వారిని పట్టుకున్నారు. టిడిపి కార్యకర్తలు పట్టుకున్నారనే నెపంతో అక్కడ ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. చివరకు సిఆర్‌పిఎఫ్ బలగాలు కలుగజేసుకుని ఇరువర్గాలను తరిమేయడానికి గాల్లోకి కాల్పులుజరిపారు.దీంతోపూర్తిగా పోలీసులు మోహరించారు. తిరుపతినగరంలో కూడావైసిపినాయకులు దొంగఓట్లకు ప్రయత్నించ డంతో కూటమి నేతలు అడ్డుకున్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న సిఎం దంపతులు

### ఇడుపులపాయలో ఓటువేసిన షర్మిల, కసనూరులో బిటెక్ రవి


కసనూరులో ఓటువేసిన బిటెక్‌రవి

**పులివెందుల, మే 13, ప్రభాతవార్త :** పులివెందుల నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వ త్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి వైఎస్ భారతిరెడ్డిలు బాకరాపురంలోని 138వ పోలింగ్ కేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకు న్నారు. ఎపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళరెడ్డి ఇడుపులపాయలోని 268వ పోలింగ్ కేంద్రంలో, టిడిపిఅభ్యర్థి బిటెక్ రవి సింహాద్రి పురం మండలంలోని కసనూరులో వారి వారి అమూల్యమైన ఓటుహక్కును వినియోగించుకు న్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వస్థలం పులివెందులలో ఓటువేశారు. ఆ సమయంలో క్యూలో నిల్చున్న ఓటర్లను ఆయన అభివాదం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ఓటర్లంతా తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు. మరోవైపు ఆయన సతీమణి వైఎస్ భారతి అక్కడ ఉన్న చిన్నారులు, అభిమానులతో ఫోటోలు దిగి సందడి చేశారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా బయలుదేరి గన్నవరం వెళ్లారు. అలాగే వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, వైఎస్ కుటుంబ సభ్యులు, పలువురు ప్రము ఖులు వారి ఓటుహక్కును వినియోగించుకు న్నారు. వైఎస్‌షర్మిళ, బిటెక్ రవిలు నియోజక వర్గ వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఎన్నికల సరళిని పరిశీలించారు.

## గుడివాడలో 75.40 % పోలింగ్!



గుడివాడలో ఓటు వేస్తున్న కొడాలి నాని

**గుడివాడ, మే 13 ప్రభాతవార్త:** గుడివాడల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7గంటల నుండి ఓటర్లు పోలింగ్ స్టేషన్‌ల వద్ద బారులు తీరారు. ఎన్నికల సంఘం నిబంధనలు ప్రకారం 6గంటలలోపు పోలింగ్ కేంద్రం క్యూలైన్లలో ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పిస్తామని ఎన్నికల అధికారులు వెల్లడించారు. కూటమి అభ్యర్థి వెలిగండ్ల రాము గుడివాడ టౌన్ హైస్కూల్ 63వ నెంబర్ పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కను వినియోగించుకున్నారు. పలు పోలింగ్ బూత్ లలో ఓటింగ్ సడలిని పరిశీలించారు. అలాగే వైఎస్సార్సీపీ అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) గుడివాడ రాజేంద్రనగర్ 64వ నెంబర్ పోలింగ్ బూత్‌లో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకు న్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల పోలింగ్‌లో ఎక్కువశాతం మహిళలు పాల్గొన్నారు.

## నెల్లూరులో ఓటు వేసిన విజయసాయిరెడ్డి

**నెల్లూరు రూరల్, మే 13, ప్రభాతవార్త:** రూరల్ నియోజకవర్గం కొండయపాలెం, 191 పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి నెల్లూరు వైఎస్సార్సీ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే అతనితో పాటుగా ఆయన సతీమణి సునంద రెడ్డి, కుమార్తె నేహారెడ్డి, తల్లి సుజాతమ్మ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు వేసిన విపిఆర్ దంపతులు

**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త- వైద్యం :** నగరంలో ఉన్న ఎస్ఆర్‌కె స్కూల్ పోటింగ్ బూత్‌లో రాజ్యసభ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన మితి మీరి పోయిందని, ఈ తరుణంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన సమయం అసన్నమైందన్నారు. రాష్ట్రంలో రామరాజ్యం కావాలంటే అది టిడిపికే సాధ్యమవుతుంద న్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా తమ ఓటు వేసి రామరాజ్యానికి స్వాగతంపలకాలని కోరారు.

## పల్లంలో టిడిపి, వైఎస్సార్సీ వర్గాల కొట్లాట, గాయాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 13, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా చెదురుముదురు సంఘటనలు చోటుచేసుకున్నాయి. ముమ్మిడివరం నియోజక వర్గం పల్లంలో టిడిపి, వైసిపి వర్గాల కొట్లాటకు దారితీసింది. ప్రత్యర్థి పార్టీకి మద్దతుగా నిలిచా రంటూ రాళ్లతో దాడికి పాల్పడ్డారు. పలువురు గాయపడ్డారు. విషయం తెలిసి పోలీసు బలగాలు హుటాహుటీన చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. నియోజకవర్గంలో అత్యంత సమ స్యాత్మక గ్రామాల్లో ఒకటైన పల్లంలో టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఈ కొట్లాట జరిగింది. మత్స్యకార వర్గాలకు చెందిన ఇరువర్గాలు రాళ్లతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో మరో వర్గానికి చెందిన వ్యక్తులకు తీవ్ర గాయాల య్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో రక్షణ బలగాలు హుటాహుటీన చేరుకున్నాయి.

## ఉమ్మడి పశ్చిమలో భారీగా పోలింగ్

### • తీర్పు సుస్పష్టం • అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్ • నరసాపురంలో ఎస్సైదాష్టీకం


ఓటు వేసిన శాసన మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఓటింగ్ సరళి ఉదయం నుండి పెరుగుతూ వెళ్ళింది. చెదురుమదురు సంఘటనలు మినహా ఎక్కడ ఉధృక్తత పరిస్థితులు లేవు.పోలింగ్ దూరం పాటించే నిబంధనల మేర అక్కడ ఎస్సై పోలిస్ మార్క్ జులుం చూపించడంతో కుటుంబ సభ్యులు ఎస్సైపై కేసుపెట్టారు. ఉండిలో రఘురామకృష్ణరాజు,శాసనమండలి ఛైర్మన్ మోషేన్‌రాజు భీమవరంలో,రాష్ట్రప్రభుత్వ ఛీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు నరసా పురంలో, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనా రాయణ తాడేపల్లిగుడెంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

దివ్యాంగులు,వృద్ధులు ఎండను లెక్కచెయికుండా ఓటును వేశారు. చింతలపూడిలో 69శాతం, దెందులూరులో 75శాతం,ఏలూరులో 65శాతం, కైకలూరులో 74శాతం,నూజివీడులో 77శాతం, పోలవరంలో 73శాతం, ఉంగుటూరులో 74 శాతం ఓట్లు పోలైనట్లు ప్రాథమిక సమాచా రంలో వెల్లడించారు.పశ్చిమ గోదావరి జిల్లాల్లో అత్యధికంగా భీమవరంలో 1,71,507 ఓట్లు పోలయ్యాయి అంటే 88శాతం ఓట్లు పోల య్యాయి. ఉండిలో 78శాతం,తణుకులో 49శాతం, నరసాపురంలో 62శాతం ఓట్లు పోలుకాగా పాలకొల్లు,తాడేపల్లిగుడెంలో ప్రాథ మిక సమాచారం మేర 60శాతం లోపు ఓట్లు పోలైనట్లు పేర్కొన్నారు అయితే ఈ రెండు నియోజకవర్గాల్లో కూడా ఫైనల్ పర్సెంటేజ్ మారే అవకాశం లేకపోలేదు. పశ్చిమ జిల్లాల్లో 14,72,923 ఓట్లుకు గాను 10,05,370 ఓట్లు పోలైన్నట్లు జిల్లా మొత్తం 68.26గా చూపించారు.

కొన్ని నియోజకవర్గాల్లో వడగాల్పు ఎక్కువుగా వుండటం,రైతులు ధాన్యం పనుల్లో నిమగ్నమై నట్లు భావిస్తున్నారు. ఈ 7 నియోజకవర్గాల్లోను మహిళా ఓటర్లే అధిక శాతం పోలింగ్‌లో పాల్గొన్నారు.తాడేపల్లిగుడెం నియోజకవర్గంలో పురుషుల ఓట్లశాతం కేవలం 56.23గా నమో దయ్యింది.ఓట్ల శాతం సరళను బట్టి అభ్యర్థులు ఎవరికి వారు గెలుపు అంచనాలు కడుతున్నారు. ప్రాథమిక సమాచారం మేరకు పొరులు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారం చేపట్టపోతున్నది ఎవరికి గెలుపు అవకాశాలున్నాయి అనే అంశాలపై చర్చ సాగుతున్నాయి.

## అన్నమయ్య జిల్లాల్లో పోలింగ్ ప్రశాంతం

### పులివెందులలో ఓటు వేసిన సిఎం జగన్, కలికిరిలో కిరణ్ కుమార్, ఇడుపులపాయలో షర్మిల

**కడప, మే 13 ప్రభాతవార్త బ్యూరో :** స్వల్ప సంఘటనలు మినహా, కడప, అన్నమయ్య జిల్లాల్లో సోమవారం జరిగిన ఎంపీ, ఎమ్మెల్యే సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసా గింది. ఉదయం నుంచే ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కడప, రాజంపేట పార్లమెంటు పులివెందుల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేల్, కడప, కమలాపురం, రైల్వేకోడూరు, రాజంపేట రాయచోటి, పీలేరు, మదనపల్లె, తంభళ్లపల్లె నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు సజావుగా నిర్వహించారు. పులివెందులలోని భాకరాపురం పోలింగ్‌కేంద్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, ఆయన సతీమణి భారతితో కలిసి ఓటు హక్కులు వినియోగించుకున్నారు, పిసిసి చీఫ్ షర్మిల ఆమె భర్త అనిల్‌తో కలిసి ఇడుపుల పాయలో ఓటు వేశారు, మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, కలికిరి మండలం నగిరిపల్లెలో తన ఓటు హక్కు వినియోగించుకోగా ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా కడపలో ఓటు వేశారు. మైదుకూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధి లోని చాపాడు మండలం చిన్నగులువలూరులో తెదేపా ఏజెంటుపై వైఎస్సార్సీ వర్గీయులు దాడిచేశారు. దాడిలో ఏజెంటు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సిద్దార్థకౌశల్ అక్కడికి చేరుకుని పరిస్థితిని చెక్కదిద్దారు ఈదాడిఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.

రాయచోటి నియోజకవర్గం పరిధిలోని లక్కిరెడ్డి పల్లె మండలం చవటపల్లె పోలింగ్ బూతులో వైఎస్సార్సీ, టిడిపి వర్గీయులమద్య ఘర్షణ జరిగింది. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు. ఈఘటనలో పలు వాహనాలు ధ్వంసమ య్యాయి. టిడిపిఅభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వెంటనే పోలీసు అధికారులు అక్క డికి చేరుకుని ఇరువర్గాల వారికి నచ్చచెప్పి అక్కడి నుంచి పంపించి వేశారు. దీంతో మళ్లీ ఘర్షణలు జరగకుండా పోలింగ్ ముగిసేవరకు పోలీసులు భద్రత పెంచారు. సాయంత్రం 5గంటలకే కడపలో 70 శాతం పోలింగ్ నమోదు కాగా,అన్నమయ్య జిల్లాలో 65 శాతం పైగా నమోదు అయింది. ఎన్నికల్లో పులివెందుల నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పులివెందుల అసెంబ్లీకి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజంపేట పార్లమెంటుకు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి, కడప పార్లమెంటుకు షర్మిల, కడప అసెంబ్లీ బరిలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాలు పోటీ చేసిన వారిలో ముఖ్యులుగా ఉన్నారు. కడప పార్లమెంటు ఎన్నిక ఆసక్తి కరంగా మారింది. ఇక్కడ ముక్కోనపు పోటీ జరిగింది. వైసీపీ తరపున అవినాష్‌రెడ్డి, తెదేపా తరఫున భూపేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షర్మిల బరిలో నిలిచారు. దీంతో ఇక్కడ ఎన్నికలు ఆసక్తికరంగా మారింది.


సోమవారం ఉదయగిరిలో కురిసిన భారీ వర్షానికి కూలిపోయిన షామియానాలు

## ఉదయగిరిలో వర్షంలోనూ ఓటువేసిన జనం

**ఉదయగిరి, మే 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరిలోని పలు ప్రాంతాలలో కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లాయి. ఉదయగిరి పట్టణంలో భారీ వర్షం తాకిడికి ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ చేసే హై స్కూల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన షామియానాలు కుప్పకూలిపోయాయి. భారీ వర్షంతో ఓటింగ్ ప్రక్రియ వర్షం ఆగిన తర్వాత మళ్లీ మొదలైంది. వర్ష ప్రభావం వలన సమయాన్ని ఎన్నికల అధికారులు 7.30 గంటల వరకు పొడిగించారు. అనంతరం ప్రజలు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి భారీగా తరలిరావడం జరిగింది. ఈ క్రమంలో అధికారులు పోలీస్ సిబ్బంది ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేసి ఎన్నికల ప్రక్రియను కొనసాగించారు.

రాత్రి తొమ్మిది దాటిన తర్వాత కూడా ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు భారీ క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటును వినియో గించుకున్నారు. ఉదయగిరిలో కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లడమే కాకుండా ఎన్నికల సిబ్బందికి కాస్త ఇబ్బందిగా మారింది. స్ట్రాంగ్ రూమును పర్యవేక్షిస్తున్న ఎన్నికల అధికారులు మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలకు ఇవిఎంల రిసీవింగ్ ప్రాంతానికి మార్చారు. వర్షం కారణంగా విద్యుత్ సౌకర్యానికి అంతరాయం ఏర్పడడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసిన అధికారులు ఎన్నికలు జరుగుతున్న ప్రాంతంలో జనరేటర్లతో విద్యుత్తును పునరుద్దరించారు. భారీ క్యూలైన్‌లో ఉన్న ఓటర్లుకు తినడానికి బిస్కెట్లు, త్రాగునీరు అందించారు. పరిస్థితికి అనుకూలంగా ఏఆర్ఓ నెహ్రూ బాబు సిబ్బందితో సమన్వయం చేసి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ఏర్పాట్లను చేశారు.

ముఖ్యంగా ఉదయగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. గిరిబాబు, ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ అనూష తదితరులు తన సిబ్బందితో ఉదయగిరి మండల స్థాయిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రజలకు స్వచ్ఛందంగా ఓటు వేసుకునే హక్కును కల్పించారు.

వార్త

ఒక మంచి పనిచేసి ఊరుకో. దాని బాగోగుల గురించి, చర్చించుకోవలసింది ఇతరులు. నీవు కాదు.

-పైథాగరస్

# ఇదేనా ప్రజాస్వామ్యం?

ఎలాంటి అవకతవకలకు, అవినీతికి, అన్యాయాలకు పాల్పడకుండా సంఘంలో మంచివారుగా జీవించాలని త్రికరణశుద్ధిగా కొందరు భావించేవారు ఉన్నా పరిస్థితుల ప్రభావం వారిపై కూడా అలాంటి ముద్ర పడుతున్నది. ఇక మరికొందరు ఎప్పుడెప్పుడు పరులను ఎలా మోసం చేద్దామా? అనే ఆలోచనలతో ఉన్నా వారికి ఆ అవకాశాలు రాక మంచివారిగా మిగిలిపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల తీరు పరిశీలిస్తే కొందరు నేతలు వ్యవహరించిన తీరు ముఖ్యంగా పోలింగ్ రోజు కోట్లాది రూపాయలు పంపిణీ చేసిన తీరు చూస్తే ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నది. దౌర్జన్యాలకు కూడా వెనుకాడలేదు. ఒకపక్క ఎన్నికల అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా,పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినా, ఎప్పటికప్పుడు సిసికెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నా ఈ దురాగాతాలు ఆగలేదనే చెప్పాలి. ఓటుకు వెలకట్టి వేలాదిరూపాయలు చెల్లించేదుస్సంస్కృతి ఈసారి కూడా ఈ ఎన్నికల్లో బయటపడింది. కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నా బెరుకు, జంకు లేకుండా పంపిణీ కార్యక్రమాలు యధేచ్ఛగా కొన్ని ప్రాంతాల్లో కొనసాగించారు. ఎన్నికల నిబంధనలను అధికారంలో ఉన్నవారు సైతం పట్టించుకోవడం లేదనే వార్తలు వెలువడుతున్నాయి. మద్యం ఏరులా పారించారు. వాహనాలు ఇష్టానుసారంగా తిప్పారు. ఎన్నికల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన కీలక పదవుల్లో ఉన్న కొందరు అధికారులు కొన్ని పార్టీలకు కార్యకర్తల్లాగా వ్యవహరించడం ఆవేదన కలిగిస్తున్నది. ఒకపక్క ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటున్నా పదవుల నుంచి తప్పించి ఇతర జిల్లాలకు బదలీ చేయడమో లేక సస్పెండ్ చేయడం లాంటి తీవ్ర చర్యలకు ఒడిగడుతున్నా వెనుకడుగు వేయడంలేదు. ఇక ప్రజలు కూడా ఓటు వేస్తే తమకు ఏపాటి లాభమనే ఆలోచనవైపు మొగ్గుచూపేవారు పెరిగిపోతున్నారు. అనేక ప్రాంతాల్లో పలానా పార్టీవారు ఓటుకు ఇంత డబ్బు ఇచ్చారు? మీరెంత ఇస్తారని ప్రత్యర్థి పార్టీని డిమాండ్ చేస్తూ తీసుకుంటున్నారు. ఇక రవాణా ఖర్చుల కోసం ఇతర వ్యయాల కోసం కూడా డిమాండ్ చేసి తీసుకునే వారు మరికొందరు.ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఖర్చు చేయాల్సిన దానికన్నా ఇరవై, ముప్పైరెట్లు ఖర్చు పెట్టాల్సి వస్తుందని అభ్యర్థులే వాపోతున్నారు. యాభైవేల రూపాయల కట్ట ఇప్పినంత సేపు కూడా ఉండడం లేదని క్షణాల్లో పంపిణీ అయిపోతున్నదని అభ్యర్థి వ్యాఖ్యానిస్తున్నారు. ఒకరిని చూసి ఒకరు పోటీ పడి ఖర్చు పెట్టాల్సి వస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వందకోట్ల రూపాయలు వ్యయం దాటిన విషయం కూడా చెప్తున్నారు. ఇలా డబ్బులు పంపిణీ చేసిన వారు కొన్ని నియోజకవర్గాల్లో డబ్బులు తీసుకున్నవారితో దేవునిపై ప్రమాణం చేయిస్తున్నారు. మరికొందరు ఏకంగా దేవాలయాలకే తీసుకువెళ్లి అక్కడ దీపం వెలిగించి దీపంపై ఒట్టుపెట్టిస్తున్నారు. మరి కొందరు పసుపు బియ్యంతో ప్రమాణాలు చేయిస్తున్నారు. మొత్తం మీద ఎన్నికలఖర్చు విపరీతంగా పెరిగిపోయింది. ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు ఇది ఏమాత్రం మంచిదికాదు. కోట్లాదిరూపాయలు ఖర్చుపెట్టినవారికి తమ పెట్టుబడి తిరిగి రాబట్టుకోవాలని ఉండడంసహజం. ఇలా రాజకీయ అవినీతి పెరగడానికి పరోక్షంగా ప్రజలు కూడా కారకులని విమర్శించే వారూ ఉన్నారు. 'పసరంబు దొంగద్దైనా పసరికాపరి తప్పు, ప్రభువు దుష్టుడైనాప్రజల తప్పు' అన్నట్టుగానే ఇలా కోట్లాది రూపాయలు వ్యయంచేసి నేరచరితులు, అవినీతి పరులు అందలం ఎక్కడంలో ప్రజల పాత్ర కీలకమని భావించేవారు ఉన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్నికలంటే హింసకు లైసెన్సుగా మారిపోయింది. రాజకీయానికి, రౌడీయిజానికి ఆయా ప్రాంతాల్లో విడదీయరాని బంధం ఏర్పడుతున్నది. దీంతో కొన్ని ప్రాంతాల్లో నిజాయితీగా ఓటు వేయాలనుకుంటూ డబ్బు తీసుకోవడానికి నిరాకరిస్తే ప్రత్యర్థి పార్టీకి చెందినవారిగా భావిస్తూదాడులకు తెగబడుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక ప్రభుత్వం ప్రజలకు ఓటు విలువ గూర్చి అవగాహన కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు కూడా క్షేత్రస్థాయిలో గ్రామీణులకు అంతగా చేరడంలేదనే చెప్పొచ్చు. ఎన్నికలు వస్తే ఓట్ల పండుగగా భావించి తమకు డబ్బులు ఇస్తారు అనేభావన ఇప్పటికీ ఎంతోమంది అమాయక గ్రామీణుల్లో నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో డబ్బు కోసం ధర్నాలు కూడా చేస్తున్నారు. ఇక మధ్య తరగతి, ఆపై తరగతులకు చెందిన ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవడం లేదు. మనం ఒక్కరం ఓటు వేయకపోతే జరిగేదేముంది? అన్నట్లుగా ఓటింగ్‌కు రావడం లేదు. అందుకే గత పదిహేడుసార్లు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఇప్పటివరకు డెబ్బై శాతం పోలింగ్‌కు చేరుకోలేదు. ముప్పైశాతం మంది ఓటర్లు పోలింగ్‌కు దూరంగానే ఉంటున్నారు. విద్యాధికులు, యువత పోలింగ్ రోజును సెలవు దినంగా భావించి విహారయాత్రలకు వెళ్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. వారికి అధికారాన్ని ఇచ్చేది ఓటుహక్కు.దాన్ని యుక్తాయుక్త విచక్షణతో తప్పనిసరిగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత గురించి, ఓటు విలువను గూర్చి ప్రజల్లో చైతన్యం మరింతగా తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎన్నికల కమిషన్ కూడా కొత్తచట్టాలు, నిబంధనలు రూపొందించకపోయినా ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అటు ప్రజల్లో చైతన్యం, ఇటు ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడితే ఎంతటివారైనా శిక్షల నుంచి తప్పించుకోలేరనే సంకేతాలు పంపగలిగితే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది.

# ప్రజల సమస్యలా, రాజకీయాలా! ఏవి ముఖ్యం?

**ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే నిర్మించుకునేది ప్రజాస్వామ్యం అంటారు. ఇక్కడ మనదేశంతోపాటు ఇతర చోట్ల ప్రజల స్థానంలో కార్పొరేట్లు అనేది వాస్తవంలో సర్వత్ర స్థిరపడింది. ఇందుకు ఇటీవల విస్తృతంగా వెలుగు చూసిన ఆర్థిక అసమానతలతోపాటు అనేకానేక గణాంక వివరాలు దీనిని ప్రస్ఫుటం గావిస్తున్నాయి. దశాబ్దం కిందటి స్టాక్ మార్కెట్ ఇండెక్స్ 25వేలనుండి ఇటీవల 75వేలకు అయింది. అదే దామాషాలో వాటి విలువ అప్పటి వంద లక్షలకోట్ల నుండి ఇప్పుడు 400లక్షల కోట్లకు చేరింది. దేశ జీడిపిని మించిపోయింది. ఇలాంటి సంక్షుభిత పరిస్థితులలో ఆయా రాజకీయపక్షాలు తమతమ రాజకీయ స్వార్థాలకన్నా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి.**

బి. లలితానంద ప్రసాద్

ప్రజాస్వామ్యంలో రాజ్యాధికారానికి ఎన్నికలు తప్పనిసరి. ఎన్నికలు రాజకీయాలు అవిభాజ్యం. వీటి పరమార్థం ప్రజల సమస్యల పరిష్కారం. తద్వారా వారి జీవన ప్రమాణాల మెరుగుదల. ప్రజలందరి అందునా మరీ ముఖ్యంగా అట్టడుగు వారి జీవన స్థితిగతుల్ని మరింత ఉత్తమంగా ఉన్నతంగా ఉండేందుకు ప్రయత్నించడం.ఆయా రాజకీయ పక్షాల వారి నేతల సమస్త ఆలోచనలు, విధానాలు, ఆచరణలు ఈ లక్ష్యం దిశగాఉండాలి. ఎప్పటిలాగానే గత సంవత్సరం కొన్ని రాష్ట్రాలలో ఎన్నికల ముందు తర్వాత ఇప్పుడు ఈ సాధారణ ఎన్నికలలో సర్వత్ర జరుగుతున్నది ఇందుకు పూర్తిగా భిన్నం. ప్రజలు వారి సమస్యలు పూర్తిగా పక్కకు వెళ్లాయి. సమస్తం కేవలం రాజకీయాల కేంద్రంగా అనుక్షణం పరిభ్రమిస్తున్నాయి.దీనికి ఏదో ఒకటి, అరా వామపక్షాలు లాంటివి తప్ప ఏరాజకీయ పక్షం మినహాయింపు కాదనేది కటికవాస్తవం. ఆఖరికి ప్రజాప్రయోజనాలు పరిరక్షించాల్సిన మీడియా సైతం దీనికి అతీతం కాకపోవడం ఎంతైనా విచారకరం. అవి ఎవరి చేతుల్లో ఉన్నాయో వారికి అనుగుణంగానే అన్నివిధాలా ప్రవర్తిస్తాయి అనడానికి ఇవి నిదర్శనం. నిజానికి నేడు మనదేశంలో సమస్యలకు కొదవలేదు. అవి పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, ధరల పెరుగుదల, సరైన పోషకాహారం, విద్య, వైద్యం లాంటి అత్యవసరాలు కొరత, సర్వత్రా నెలకొన్న అవినీతి, అలసత్వం, ద్విగుణీకృతం అవుతున్న ప్రాంతీయ సమానతలు, మౌలిక సదుపాయాల కొరత, నానాటికీ పెరుగుతున్న రుణభారం, పౌర జీవనంలో శృతిమించిన వివక్షతలు, సామాజిక జీవనంలో అవాంఛిత మత ప్రమేయం, ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలైన స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం హరించడం, అమాయకులపై నిర్హేతుక దాష్టికం, ప్రభుత్వ అంగాల దుర్వినియోగం, సహజీవనం సమ భావనలకు తూట్లు పొడవడం, ఆశ్రిత కుబేరులని కాపాడిపెంచడం, నిష్కారణంగా అమాయకులపై దమనకాండ, నిరంకుశ ఏక వ్యక్తిస్వామ్యం, సమస్త విలువల నైతికత ప్రమాణాలకు తిలోదకాలు ఇవ్వడం లాంటివి అనేక ప్రజల బతుకులను అతలాకుతలం చేస్తున్నాయి నిత్యం. వారి దైనందిన జీవనాన్ని పలు రూపాల్లో దుర్భరం గావిస్తున్నాయి. వెరసి ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికతత్వం, సమాఖ్యవ్యవస్థలకు ప్రమాదం వాటిల్లుతుందని ఆలోచనాపరులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి వాటి పట్ల రాజకీయపక్షాల వైఖరి ఏమిటి? అసలు వీటి పట్ల వారికి ఏమైనా అవగాహన ఉందా? ఉంటే ఏమిటి? వీటిని గాని వీటిలో కొన్నింటినైనా వీరు ఏవిధంగా పరిష్కరించాలి అనుకుంటున్నారు? ప్రస్తుతం ఉన్న వాటికి ఎలాంటి మెరుగైన ప్రత్యామ్నాయాలు చూపించదలుచుకున్నారు? వీటిని తగు రీతిలో పరిశీలించి, విశ్లేషించి నివారణకు అవసరమైన తరుణోపాయాల విధానాలు ఏమిటి? వాటిని అమలుపరచడానికి తగిన కార్యాచరణ, అవసరమైన నిధులు సమకూర్చుకోవడం లాంటి వాటికి ఏ రాజకీయపక్షం అయినా ఏమాత్రమైనా సమగ్రంగా నిర్మాణాత్మక ప్రయత్నాలు చేస్తుందా? కానప్పుడు చేయనప్పుడు వీరి రాజకీయాలకు వీటి అస్తిత్వానికి అర్థం ఏమిటి? ఇలాంటి సవాలక్ష నిలదీసే ప్రశ్నలకు వీరి బదులు ఏమిటి? ప్రజాసమస్యలు పట్టని ఈ రాజకీయాలకు పరమార్థం ఏమిటి? రాజకీయాలు కేవలం అధికార కైవసం, అక్రమంగానైనా నిలబెట్టుకోవడం కోసమేనా?వీటి పర్యవసానంగా అంతర్జాతీయంగా వివిధ రకాల సూచికలలో మనదేశం అట్టడుగున ఉండడం సర్వసాధారణం అయింది. అది మానవ అభివృద్ధి సూచిక అయినా, బాలలు, మహిళలకు సంబంధించిన ఆరోగ్యం, పౌష్టికాహార అందుబాటు,బాలల వయసు, ఎత్తు, బరువుల దామాషాలకు సంబంధించింది ఏదైనా, మీడియా స్వేచ్ఛ అయినా, ఆర్థిక అంతరాలకు సంబంధించినా అదే అత్యంత కింది స్థాయి. పర్యవసానంగా తలసరి ఆదాయం, వినియోగం,



ఉత్పత్తిలో కూడా ఇదే అధ్వాన్నపరిస్థితి. ఇదిఅది అనికాదు. అన్నింటా ఒకే తీరు. పొరుగు చిన్న దేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక కన్నా దిగువన ఉండడం శోచనీయం. తలసరి ఆదాయం పరంగా 2022-23లో 189 దేశాల సరసన మన దేశం 147వ స్థానంలో నిలిచింది. అయితే ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం దేశ సంపదలు 40శాతం అపర కుబేరులు అయిన ఒకశాతం జనాభా దగ్గర పోగుపడింది. కొందరి సంపద అందరిది ఎలా అవుతుంది? సరైన పోషకాహారం లభించక దేశీయంగా యేటా 17లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. వీటిని సవాలుగా తీసుకొని దిద్దుకొని మెరుగుపరుచుకునే ప్రయత్నాలు మాని అందరికీ వర్తింపచేయు వాటి ప్రమాణాలను ఆక్షేపించడం కొంతకాలం నుంచి ఆనవాయితీగా మారింది. తద్వారా దేశ ప్రతిష్టను పూర్తిగా మంట కలుపుతున్నారు. వీటికి సంబంధించి ఏ రాజకీయ పక్షాలు వారికి వంత పాడే మేధావులు అంతగా పట్టించుకోరు. వారి దృష్టిలో బహుశా ఇవి ప్రజలకు సమాజానికి సంబంధించినవి కావేమో!మనిషి జీవనం ఆహారంతో ముడిపడి ఉంటుంది. ఆహారం ఉపాధికి అనుసంధానం. రెండోది ఉంటే గాని మొదటిది ఉండదు. మొదటిది దానిపైఆరోగ్యం ఆయు ప్రమాణాలు ఆధారపడి ఉంటాయి. వీటికి అనుగుణంగా ఆయా సమాజాల సక్రమ మనుగడ, జీవన ప్రమాణాలు నిర్దేశితం అవుతాయి. ఈ రీత్యా దేశమంతట ప్రస్తుతం ప్రబలి ఉన్న నిరుద్యోగం, ప్రస్తుత భావితరాలను నిర్వీర్యంగావిస్తుంది. దీనికి పరిష్కారాలు ఎవరు పట్టించుకోరు. ఉన్న శ్రామిక శక్తి వినియోగంలో కూడా అసంఘటిత రంగం అత్యంత ఎక్కువగా ఉండటం గమనార్హం. అంటే దానిలో వారంతా ఉపాధి కల్పించువారి దయాదాక్షిణ్యాలపై పూర్తిగా ఆధారపడి ఉంటారు.వారి పనికి ఉపాధికి ఎలాంటి రక్షణ భద్రత ఆశించిన మేర ఉండవు. దేశవ్యాప్తంగా నిరుద్యోగులలో 83శాతం యువతే అంటూ ఇటీవల అంతర్జాతీయ కార్మిక సంస్థ వెల్లడించింది.ఇక సంఘటిత రంగంలో కూడా అవసరమైన విద్య, నైపుణ్యాల కొరత కారణంగా అవకాశాలు అనర్హుల మధ్యఅంతరాన్ని అంతకంతకు పెంచుతున్నాయి. దేశం మొత్తంమీద కేవలం ఏడుశాతం కళాశాలలో నూరుశాతం ప్రాంగణ నియమాలకు నోచుకుంటున్నాయి. ప్రాంగణ నియామకాలు తగ్గడానికి నైపుణ్యాల కొరత ముఖ్యకారణమని 66శాతం నియామక సంస్థలు చెబుతున్నాయి. వీటి ప్రభావం తయారీ రంగంపై పడుతుంది. ఆ సంస్థల తాజా విశ్లేషణ తక్షణ దిద్దుబాటు అవశ్యకత తెలుపుతుంది. దేశంలోని ప్రతి నలుగురు ఎంబిఏలలో ఒకరు, ఐదుగురు ఇంజినీర్లలో ఒకరు, ప్రతి మంది పట్టభద్రులలో ఒక్కరే ఉద్యోగ అర్హత కలిగి ఉన్నారంటే వాటి నాణ్యతకు ప్రతీకలివి. యేటా ఉద్యోగాల వేటలో కొత్తగా చేరే కోటి 30 లక్షల మందిలో అత్యధికులు నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారు. 25యేళ్లలోపు పట్టభద్రులు 42శాతం పైగా నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఒక అధ్యయనంలో తేలింది. డిగ్రీలు, స్నాతకోత్సవ పట్టాలతో ఉద్యోగ అర్హతలేని కొత్త తరం సృష్టిలో తప్పు ఎవరిది? పది కోట్ల ఉద్యోగాలు ఉన్న అందిపుచ్చుకోవడానికి నైపుణ్య యువత లేదని అఖిలభారత సాంకేతిక విద్యామండలి స్వీయ విద్యుక్త ధర్మాన్ని గాలికి వదిలేసింది. రాజకీయాలకు ఇచ్చే ప్రాధాన్యత సమస్యల పరిష్కారానికి ఇవ్వని ప్రభుత్వాల దశాబ్దాల వైఫల్యాలకు తరతరాలు మూల్యం చెల్లిస్తున్నాయి. ఇటీవల యూపిలో ఐదవ తరగతి అర్హత గల పోలీసు ఉద్యోగాలకు 3700 మంది పిహెచ్‌డిలు అప్లై చేశారంటే పరిస్థితి ఎంత భయానకంగా ఉందో తెలుస్తుంది. నిరద్యోగానికి సంబంధించి మరో దయనీయ పార్శ్వ ఉంది.మనదేశంలో ఎంతగానో అభివృద్ధి చెందినదని ప్రచారంలో ఉన్న గుజరాత్‌తో సహా హర్యానా, పంజాబ్‌లతోసహా ఇతర రాష్ట్రాల నుండి ప్రాణాలకు తెగించి మరీ వేలాదిమంది ఇతర దేశాలకు ఉపాధి నిమిత్తం వలసపోతున్నారు. పలు రూపాల్లో దళారుల వంచనకు గురవుతున్నారు. వెళ్లిన చోట హింసల పాలవుతున్నారు.వీరిలో ఇటీవల యుద్ధ కేంద్రాలైన ఉక్రెయిన్, ఇజ్రాయిల్‌లకు వెళ్లడం గమనార్హం. ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే నిర్మించుకునేది ప్రజాస్వామ్యం అంటారు. ఇక్కడ మనదేశంతోపాటు ఇతర చోట్ల ప్రజల స్థానంలో కార్పొరేట్లు అనేది వాస్తవంలో సర్వత్ర స్థిరపడింది. ఇందుకు ఇటీవల విస్తృతంగా వెలుగు చూసిన ఆర్థిక అసమానతలతోపాటు అనేకానేక గణాంక వివరాలు దీనిని ప్రస్ఫుటం గావిస్తున్నాయి. దశాబ్దం కిందటి స్టాక్ మార్కెట్ ఇండెక్స్ 25వేలనుండి ఇటీవల 75వేలకు అయింది. అదే దామాషాలో వాటి విలువ అప్పటి వంద లక్షలకోట్ల నుండి ఇప్పుడు 400లక్షల కోట్లకు చేరింది. దేశ జీడిపిని మించిపోయింది. ఇలాంటి సంక్షుభిత పరిస్థితులలో ఆయా రాజకీయపక్షాలు తమతమ రాజకీయ స్వార్థాలకన్నా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ●

శత్రువుల నుంచి కాపాడుకోవాలంటే వాళ్లని మిత్రులుగా మార్చుకోవడమే ఉత్తమమైన మార్గం.



స్వామి వివేకానంద

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.



శ్రీరమణ మహర్షి

# మానవ జీవితంలో టెక్నాలజీ పాత్ర

ఐ.పి.రావు

పెరుగుట విరుగుట కొరకే అని పెద్దలు చెబుతారు. ఆ మాట నిజమే అని ప్రస్తుత టెలికమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ వ్యవస్థలో వాస్తవంగా కనపడుతుంది. టెలిఫోన్, టెలివిజన్, సెల్, కంప్యూటర్ వంటి వివిధ సాంకేతిక గాడ్జెట్లు అందుబాటులోకి రావడంతో భూమి మీద మానవుని మనుగడ పురోగతి నాగరికత చేతికి అందనంత ఎత్తులో ఎదిగింది.ఎంతో ఆర్థిక అభివృద్ధితోపాటు సామాజిక అభివృద్ధి జరిగింది.అయితే, సాంకేతిక పరిజ్ఞానం, టెక్నాలజీ రోజురోజుకు పెరిగి రోబొట్లు రావడంతో మానవుని జీవిత గమనంలో మానవుడు అవసరం లేని ఉత్పత్తి ఊపు అందుకుంది. దీంతో ఉద్యోగ అవకాశాలు మందగమనం పట్టడం ప్రారంభం కాగా నేడు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఎ.ఐ)తో మొత్తం మానవ సమాజంలో మానవ రహిత వస్తు, సేవారంగం ఉత్పత్తులు పెరుగుతూ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయి, భవిష్యత్తులో మానవుని భవిష్యత్తును, జీవితాలను పెను ప్రమాదంలో పడేసే పరిస్థితి మన కళ్లముందు కనపడుతున్నాయి. దీనికి ప్రత్యక్ష సాక్షిగా ఈ 2024 జనవరి నుంచి మే మొదటివారంలో వివిధ కంపెనీలు 1,15,000వేల ఉద్యోగాలను టెర్మినేట్ చేసింది. ఇక భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూడాలి మరి! ఇటు వంటి సమయంలో ప్రపంచవ్యాప్తంగా వరల్డ్ టెలికమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సొసైటీ డే జరుపుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మొదటి అంతర్జాతీయ టెలిగ్రాఫ్ కన్వెన్షన్ 1865 మే 17వ తేదీన పారిస్‌లో జరిగి ఐ.టి.ఇ (ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్) సంస్థ స్థాపన తేదీని 1969 నుండి ప్రపంచ టెలికాం దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ప్రపంచ మానవాళికి అనేక విధాలుగా సమాచారం అందించి అభివృద్ధిలో ప్రముఖపాత్ర పోషిస్తుంది. ఐ.టి.ఇలో 193 దేశాలు సభ్యత్వం కలిగి,900 బిజినెస్ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నాయి. అందులో భాగంగానే ఈ 2024 సంవత్సరాన్ని 'ది పవర్ ఆఫ్ డిజిటల్ ఇన్నోవేషన్ ఫర్ సస్టెయినబుల్ డెవ లప్మెంట్ అండ్ ప్రోస్పరటీ ఫర్ ఆల్' అనే థీమ్‌తో జరుపుతున్నారు. మొదట్లో టెలిగ్రాఫ్ నెట్‌వర్క్, రేడియో సమాచారాలకే పరిమితమైన ఈ వ్యవస్థ ప్రస్తుతం శాటిలైట్ వ్యవస్థ. బ్రాండ్‌బాండ్, వైర్లెస్, ఇంటర్నెట్, ఏరోనాటి కల్, మెట్రోలాజికల్, టి.వి బ్రాండ్ కాస్టింగ్ తదితర అంశాల్లో ప్రముఖపాత్ర వహిస్తుంది. ఇటీవల కరోనా కాలంలో డిజిటల్ సమాచారమే ప్రపంచానికి, వివిధ దేశాల్లో రాష్ట్రాల మధ్య ప్రముఖపాత్ర పోషించింది. డిజిటల్ రూపంలోనే మానవుని అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఆర్థిక సంబంధమైన కార్యక్రమాలు ఆన్‌లైన్ ట్రాన్స్ఫర్‌లు, పర్చేజ్లు, ఆర్డర్లు, ప్రతీ దైనందిన కార్యక్రమాలు ఈరోజు డిజిటల్ రూపం సంతరించుకుని మానవుని అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ప్రపంచంలోని అన్నిదేశాల అభివృద్ధికి,అన్ని రంగాల అభివృద్ధికి తోడ్పడుతూ కొత్తకొత్త పరిశోధనలతో కొత్తపుంతలు తొక్కుతోంది. ఫైనాన్స్, పారిశ్రామిక, మౌలిక రంగాలు, విద్యుత్, విద్య, పర్యావరణ, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఇలా అనేక రంగాల్లో అభివృద్ధితోపాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. ●

# ప్రజావాక్కు



## ఆర్థిక సంక్షోభం దిశగా రాష్ట్రం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం అమలు చేస్తున్న జూన్ నెలలో కొత్తగా ఏర్పాటు కానున్న ప్రభుత్వం అమలు చేయబోయే ఉచిత సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడే అవకాశం ఉంది. అధికారమే పరమావధిగా రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు ఒకరిని మించి మరొకరు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పక్కకు పెట్టి ఆచరణసాధ్యంకాని అనేక హామీలను మేనిఫెస్టోలో ప్రకటించారు. రాష్ట్రవిభజన జరిగిన పదేళ్లు కావోస్తున్నా ఇప్పటివరకు అనేక అంశాల్లో వెనుకబడే ఉన్నాం.పూర్తిస్థాయిలో విద్య,వైద్యసదుపాయాలు, సాగు నీటిప్రాజెక్టులు, భారీపరిశ్రమలు అందుబాటులోకి రాలేదు.రహదారుల నిర్వహణ అధ్వాన్నంగాఉంది.నగదు బదలీద్వారా వివిధసంక్షేమ పథకాలకు రూపకల్పన చేయాలి.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

## సరిహద్దు గొడవలు

భారత్ మయన్మార్ మధ్య ప్రారంభించిన కాలాడాన్ మల్టీ మోడ్ ప్రాజెక్టుగా ఉంది. ఇది చికెన్ నేక్‌గా పిలిచే ఈశాన్య భారతాన్ని మిగితా భూభాగంతో సన్నని ప్రాంతం చికెన్ నేక్‌గా పిలువబడుతుంది. ఇది భారతదేశాన్ని లేక భారత దేశ వ్యాపారాన్ని తూర్పు ఉత్తర ఆసియాతో కల్పుతుంది. ఇలా మయన్మార్‌తో దాదాపు 1600 కిలో మీటర్ల సరిహద్దు పంచుకుంటున్న భారత్‌లోని కోల్‌కత్తాలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోర్ట్‌తో మయన్మార్‌లోని స్వీటెక్ పోర్టుతో కలుపబోతుంది. మధ్యన పలేట్కాపోర్టు జోయిన్ పూరి నుండి మొదలైన కోల్‌కత్తా పోర్ట్ స్వీటెక్ పోర్టుల వరకున్న ఈ బృహత్తర ప్రాజెక్టు వ్యాపారపరంగా చాలా ముఖ్యమైనది.

-భారత అవినాష్, జనగామ

## పత్రికలు విలువైనవి

దైనందిన జీవితాలలో పత్రికలు చాలా విలువైనవి. అవి నీతి, లంచాలు,స్కాంలు వగైరా ప్రచురించి,అవినీతి నీచులను మంచితనం ముసుగులో చెడ్డవారిని భయటకు తీసేవిపత్రికలు మాత్రమే.కానీ ఇప్పుడు పరిస్థితుల ప్రభావం వల్ల డబ్బున్న వారికి దాసోహం అంటున్నాయి. తప్పు చేసిన వాళ్లు ఎవరైనాసరే బయటకు లాగి,వారిని ప్రజల మధ్య నిలబెట్టాలి. అప్పుడు ఆ పత్రికకి విలువ.

-వి.వివేక్, విశాఖపట్నం

## బోర్డులు ఏర్పాటు చేయాలి

పట్టణీకరణ నగరీకరణ ముందు అప్పట్లో మన పెద్దలు అన్ని రకాల సామానులు వస్తువులు విక్రయించే దుకాణాలు ప్రాంతాలు ప్రదేశాలు, గుడి, మసీదు, బడి దవఖానాలకు పోయే దారులు, ఇతర పేరొందిన ప్రాంతాల దగ్గర ఉంటాయని బండ గుర్తుగా చెప్పేవారు. అందువలన ప్రజలకు దుకాణాలు ఎక్కడ ఉన్నవో తెలుసుకొనుటకు చాలా సౌకర్యవంతంగా ఉండేది. కానీ ప్రపంచీకరణ మొదలైన తర్వాత ప్రతి పల్లె, గ్రామం, పట్టణం నగరాలు మహానగరాలలో విస్తృతస్థాయిలో అత్యంత ఆధునిక సాంకేతికతతో కూడిన వ్యాపార వాణిజ్య సముదాయాలు విరివిగా వెలసిల్లినవి, వెలసిల్లుతూనే ఉన్నాయి. అత్యధిక విక్రయించే సామాన్లు వస్తువులు దుకాణాల పేర్లతో కూడిన బోర్డులు ఉంటున్నాయి. కానీ ప్రదేశం, ప్రాంతం సూచించే విధంగా బోర్డులు లేకపోవడం వలన అయోమయ పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తున్నది.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

## విశ్వసనీయత కోల్పోయిన రేడియో

రేడియోలో ఏదైనా ప్రోగ్రామ్ మొదలయ్యే ముందు మోడీ గొంతు వినిపిస్తుంది. ప్రోగ్రామ్ మధ్యలో మోడీ పథకాల గురించిన ప్రకటన ఓ ఐదునిమిషాల పాటు వస్తుంది. మోడీ దేశంలో ఏ చిన్న గల్లీలో తిరిగినా దాని గురించిన ప్రత్యేక కార్యక్రమం ప్రసారమవుతుంది.రేడియో అంటే మోడీ అంటే రేడియో అన్నట్టుగాఉంది.మోడీ ఒక్కడే సంక్షేమపథకాలు అమలు చేస్తున్నట్లు ప్రజల కోసం కష్టపడుతున్నట్టు ప్రచారం చేస్తున్నారు. 24 గంటలు మోడీ భజనే చేస్తోంది రేడియో. దేశంలో మోడీ కాకుండా ఇంకా ఎంతో మంది నాయకులున్నారు వారేం పాపం చేశారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వాలి


నిరుద్యోగ సమస్యకి కొత్త పరిష్కారం లభించాలంటే వేరే రంగాలపై దృష్టిపెట్టాలి. స్వయం ఉపాధి, వ్యవసాయం, విదేశీయానం లాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఉద్యోగం లేకపోతే అన్నీఆగిపోతాయి.ఆదాయం చాలాఅవసరం.వివాహం, సంతానం వగైరా ఉద్యోగం ఉంటేనే వీలుపడుతుంది. స్వయం ఉపాధి విద్యతో సంబంధం లేకుండా ప్రతీ వ్యక్తి తనకు నచ్చిన, వచ్చిన రంగాలలో ప్రభుత్వం ఉచితంగా ఆరు నెలల ట్రైనింగ్ ఇవ్వాలి. ఇలా ట్రైనింగ్ ఇచ్చిన వారికి ఉద్యోగాలలో అవకాశం కల్పించాలి.

-శశిధర్, విశాఖపట్నం

# చేనేతకు చేయూత అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

సనాతన సాంప్రదాయాలకు, ప్రాచీన సంస్కృతికి అనాదిగా ఆలవాలమైన భారతదేశంతో చేనేత విడదీయలేని బంధం అనుబంధం, సంబంధం కలిగి ఉంది. భారతీయ సాంస్కృతిక కళలో ముఖ్యమైనది, వారసత్వానికి ప్రతీక అయిన చేనేత ప్రపంచంలో అతికొద్ది దేశాలకు మాత్రమే కళ దేశానికి గర్వకారణం. స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సముపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్న రోజులలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో, స్వదేశీ ఉద్యమం వచ్చింది. మొదటిసారిగా 1905లో బెంగాల్ రాష్ట్ర రాజధాని కోలకత్తాలోని టౌన్‌హాల్లో సభ్యులంతా కలిసి ఆగస్టు ఏడున భారీ సమావేశం నిర్వహించి విదేశీ వస్త్రాలను బహిష్కరించడంతోపాటు దేశీయోత్పత్తుల పునరుద్ధరణకు పిలుపునిచ్చారు. భారతీయ చేనేతకు వేలసంవత్సరాల చరిత్ర ఉంది. ప్రపంచంలో అతికొద్ది దేశాలకు మాత్రమే ఈ ఘనతఉంది. పురాతన కాలం నుంచి భారతీయ చేనేత వస్త్రాలు ప్రపంచమంతా ఎగుమతులు చేయబడేవి. భారత దేశంలో అతి భారత ప్రాచీన పరిశ్రమ ఇది. ఒకప్పుడు దేశానికి పేరు తెచ్చిన, డబ్బు తెచ్చిన వందల ఏళ్ల క్రితం నుంచి విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించిన ఘనత ఈ పరిశ్రమకు ఉంది. శాతవాహనుల కాలంలో ఇక్కడి వస్త్రాలు యూరప్‌కు ఎగుమతి అయిన ఆధారాలున్నాయి. రెండువేల సంవత్సరాల క్రితం హంస డిజైన్‌లో ఉన్న భారతీయ వస్త్రాలు ఈజిప్టులో కైరో నగరంలో మొదలయ్యాయి. కాలక్రమేణ బ్రిటిష్ పాలనలో, తర్వాత పారిశ్రామీకరణలో భాగంగా ఈ రంగంబాగా దెబ్బతిన్నది. అగ్గిపెట్టెలో పట్టే మస్లిన్ చీరలను నేసిన ఘన చరిత్ర ఉన్న దేశం మనది. తరతరాలుగా చేనేత కుటుంబాలలో వారసత్వ కళగా ఇది కొనసాగుతోంది. కొన్ని కుటుంబ సభ్యులంతా కలిసి మగ్గాల మీద బట్ట నేస్తుండడం ఇప్పటికీ కనిపిస్తుంది. ప్రముఖ చేనేత కేంద్రాలలోని గ్రామాలలో, ఉపాధి విషయంలో వ్యవసాయం తరువాత చేనేతదిరెండవ స్థానం. కుటీర పరిశ్రమ కింద కోట్లాది మందికిపైగా ఈ పరిశ్రమ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 70 లక్షల మందికి పైగా ఈ పరిశ్రమ ఉపాధి కల్పిస్తున్నది. వీరు మగ్గాల మీద వేసిన వస్త్రాలు దేశం మొత్తం వస్త్రాల ఉత్పత్తిలో 20 శాతానికిపైగా ఉంటాయి. ప్రపంచ చేనేత వస్త్రాలతో 90 శాతంపైగా భారతదేశంలో నేయబడతాయి. భారతదేశంలో దాదాపు 150 చేనేత కేంద్రాలున్నాయని అంచనా. నూలు, కాటన్, సిల్క్, పట్టు, ఇతర సహజంగా ఉపలబ్ధమయ్యే నార, పీచులతో అద్భుతమైన వస్త్రాలు తయారు చేస్తారు చేనేత కళాకారులు.



2008 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేత దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతున్నది. 2008 ఆగస్టు 7న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన చేనేత దినోత్సవ వేడుకలకు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హాజరైనారు. 2012, ఏప్రిల్ 6న రవీంద్ర భారతిలో వెంకన్న సారథ్యంలో చేనేత దినోత్సవ చరిత్ర, అవశ్యకతను వివరిస్తూ, స్వదేశీయం, సంగీత నృత్యరూపకం ప్రదర్శించారు. 2012 ఆగస్టు 7న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట నుండి రాజ్‌ఘాట్ వరకు చేనేత వాక్ చేసి జాతీయ స్థాయిలో ఈ దినోత్సవంపై ఆసక్తిని కలిగించారు. 2014లో అదే రాజ్‌ఘాట్‌లో చేనేత దినోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా వచ్చిన అప్పటి కేంద్ర జౌళీ శాఖమంత్రి ప్రధానితో చర్చించి చేనేత దినోత్సవాన్ని అధికారికంగా చేస్తామని మాటిచ్చారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల కేంద్ర ప్రభుత్వ అంగీకారంతో 2015, జులై 29న భారత ప్రభుత్వం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా అధికారిక గెజిట్ విడుదల చేసింది. చేనేత పరిశ్రమ నేడు కుంటుపడింది. అనేక లోటుపాట్ల కారణంగా గిట్టుబాటు ధర లభించడం లేదు. ముడిసరుకు అందుబాటులో లేకపోవడం దారం, నూలు, చెట్లపూల రంగులు కొనుగోలు చేయడానికి ఎంతో దూరాలు వెళ్లాల్సి రావడం ముడిసరుకు ధరలు పెరుగుదల, కాటన్,నూలు, సిల్క్, జనప ధరలు పెరగడం, ఎరువులు, పురుగు మందులు, రసాయనాల ధరలు పెరగడం వల్ల కాటన్ ధరలు విపరీతంగా పెరిగాయి. చేనేత రంగంలో మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు లేకపోవడం, ఎన్నో ప్రాంతాలలో పరిశ్రమ కనీస అవసరాలైన నీరు, స్థలం, విద్యుత్ కూడా అందుబాటులో లేని స్థితి. రంగులు, డిజైన్లు క్షణక్షణం మారుతుంటాయి. కొత్త డిజైన్ల కొరత పరిశ్రమను దెబ్బతీస్తోంది. ఇది చేనేత కళాకారులు చేయలేక కాదు, డబ్బు పెట్టేవాళ్లు రిస్క్ లేకుండా వ్యాపారం చేయాలనుకోవడం కారణం. మార్కెట్ల సదుపాయాలు లేకపోవడం వల్ల చేనేత పరిశ్రమకు పేటెంట్ హక్కులు లేకపోవడంవల్ల రక్షణ లేదు. అన్ని సంప్రదాయ డిజైన్లు అనుకరించి నకళ్లు చేస్తున్నారు. చేనేత సహకార సంస్థలు రాజకీయ జోక్యంవల్ల అవినీతి వల్ల నష్టాల పాలు అయ్యాయి.కేంద్ర,రాష్ట్ర బడ్జెట్‌లలో సరైన నిధుల కేటాయింపులు లేకపోవడం, డిజైన్లు నకలు,కాపీ చేసి, పవర్లూమ్లులు అవే చేనేత అనిచెప్పుకుని చెలామణి అవుతున్నాయి. తెలంగాణలో చేనేతలో 40వేల కుటుంబాలకు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయి. పోచంపల్లి, ఆలేరు, కనుకుల, శాయంపేట, కమలాపూర్, ఆర్మూర్, వెల్దూర్, వేములవాడలో బ్లాక్ లెవల్ క్లస్టర్లు ఏర్పాటయ్యాయి. బతుకమ్మ కోసం మహిళలకు ప్రభుత్వం చీరెలు అందించే పనికి సిరిసిల్ల నేత కార్మికులకు బాధ్యత అప్పగించి ప్రోత్సహిస్తున్నది. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు అభివృద్ధికి రూ. 15 కోట్లు కేటాయించారు. ప్రభుత్వాలు చేనేత రంగానికి తగు ప్రోత్సాహం అందించడంతోపాటు ప్రతిభారతీయుడు తాను కొనే దుప్పట్లు, తువాళ్లు, కర్టెన్లు మొదలైన నిత్యం వాడే వస్తువుల్లో కనీసం 15-20 శాతం చేనేత తయారీలు చేనేత వాడగలిగితే మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం మనగలుగుతుంది. చేనేత మీద ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలు మనుగడ సాగించగలుగుతాయి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

## మార్పునుకు సంకేతమే నియోజకవర్గంలో భారీ ఓటింగ్ : కూటమి అభ్యర్ధి ప్రత్తిపాటి పుల్లారావు

- చిలకలూరిపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా పోటెత్తిన ఓటింగ్‌తో అనేక స్ధానాలలో వైసిపి డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయంగా కనిపిస్తుందని మాజీమంత్రి, కూటమి అభ్యర్ధి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఇంత భారీఎత్తున ఓటింగ్ నమోదు అవడం మార్పునకు సంకేతంగానే భావిస్తున్నామన్నారు. ప్రజలు ఎంత బలంగా మార్పును కోరుకుంటున్నారో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన క్యూలైన్లను చూస్తేనే అర్ధమైందన్నారు. ఈ ప్రజా వ్యతిరేక పవనాలలో జగన్‌రెడ్డి, వైసిపి కోట్టుకుపోవడం తప్పనిసరి అని కనిపిస్తుందన్నారు. సోమవారం చిలకలూరిపేట పట్టణంలోని భారతరత్న ఇందిరాగాంధి మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన 151వ పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఓటింగ్‌కు తండోపతండాలుగా తరలివచ్చిన ఓటర్లను చూస్తే చాలా ఆనందం కలిగిందన్నారు. ప్రకృతి సహకరించి ఎండ తీవ్రత తక్కువగా ఉండటంతో ఓటింగ్ శాతం మరింత పెరిగేందుకు కలిసి వచ్చిందన్నారు. ఏ విధంగా అయితే వాతావరణం మారిందో అదేవిధంగా ప్రజల్లో జగన్‌రెడ్డి వ్యతిరేక పవనాలు కూడా బలంగా వీస్తున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. ఈ పాలనను ఒక్క రోజుకూడా భరించలేమని సంకేతం ఇచ్చేందుకే ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చారన్నారు. భారీ ఎత్తున క్యూలైన్లలో నిలబడటం గతంలో తాను ఎప్పుడూ చూడలేదని అన్నారు. తాను ఎన్నికలలో 6వసారి పోటీ చేస్తున్నానని, ఉదయం 6 గంటలకే క్యూలైన్లలో ఇంత పెద్దఎత్తున ఓటర్లు పాల్గొనటం తొలిసారిగా చూస్తున్నానని ప్రత్తిపాటి వివరించారు. కాబట్టి ఇది ప్రభుత్వ వ్యతిరేక ఓటింగ్ అనేది స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఓటర్లలో కనిపించిన ఉత్సాహం చూస్తుంటేనే అనేక స్ధానాలలో ఆ పార్టీ నేతలు డిపాజిట్లు కోల్పోయే అవకాశం ఉందన్నారు. అందుకనే ఆ పార్టీ నేతలు ఎక్కడిక్కడ దౌర్జన్యాలకు, దాడులకు పాల్పడ్డారని ప్రత్తిపాటి మండిపడ్డారు. పల్నాడు ప్రాంతంలో మాచర్ల, సత్తెనపల్లి, చిలకలూరిపేట నియోజకవర్గంలో సాతులూరు, చందవరం, గొరిజవోలు,బుక్కాపురం, గంగన్నపాలెం, కావూరు పట్టణ పరిధిలో పురుషోత్తమపట్నం, వినుకొండ, నరసరావుపేటలలో కొన్నిచోట్ల పెద్దఎత్తున దాడులకు వైసిపి నాయకులు పాల్పడ్డారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నాయకులపై ప్రజలే తిరగబడి దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. వైసిపి దౌర్జన్యాలకు, ఆగడాలకు భయపడే వారు ఎవరూ లేరన్నారు. ప్రజల అభిప్రాయాన్ని స్వేచ్చాయుత వాతావరణంలో వ్యక్తం చేసే అవకాశం ఉండాలన్నారు. స్వేచ్చను హరిస్తాం, దౌర్జన్యాలు చేస్తాం, దొడ్డిదారిన గెలుస్తాం, బెదిరిస్తాం, అవినీతి డబ్బులు పంచుతామంటే చూస్తూ ఉరుకోరని అన్నారు. ఏది ఏమైనా ఏకపక్ష ఎన్నికలు జరుగుతున్నాయని జూన్4వ తేదిన ఫలితాలలో అదే వెలువడబోతుందని వివరించారు. వైసిపి ఇంటికి పోవడం, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ప్రత్తిపాటి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆధిక్యం పొందిన టాప్ 10 నియోజకవర్గాలలో చిలకలూరిపేట నియోజకవర్గం తప్పకుండా ఉంటుందని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారన్నారు. మార్పుకోసం తరలివచ్చిన ప్రజలందరికి ప్రత్తిపాటి ధన్యవాదాలు తెలియచేశారు.

## వైసిపి వర్గీయుల దాడిలో ఇద్దరు టిడిపి కార్యకర్తలకు తీవ్రగాయాలు

**చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త**



మండలంలోని కావూరు గ్రామంలో ఎన్నికల సమయం ముగిసే సమయంలో ఓటు హక్కును వినియోగించుకునే విషయంపై టిడిపి, వైసిపి నాయకులు, కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వివాదాలు జరిగాయి. ఈ వివాదాల కారణంగా రెచ్చిపోయిన వైసిపి కార్యకర్తలు టిడిపి కార్యకర్తలపై కర్రలతో దాడిచేయగా ఇద్దరు టిడిపి కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిలో కోడె ఉమామహేశ్వరరావు, మద్దాలి వెంకట ప్రసాద్‌లు ఉన్నారు. కాగా కోడె ఉమామహేశ్వరరావు తీవ్ర రక్తస్రావం అవడంతో చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మద్దాలి వెంకటప్రసాద్‌కు గ్రామంలో ఉన్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది గాయాలకు కట్లు కట్టారు. కాగా దాడిచేసిన వారిపై టిడిపి నాయకులు రూరల్ పోలీసులకు పిర్యాదు చేశారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## సమస్మాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

- ఎన్నిక నిర్వహణకు 3వేల మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు
- ఎన్నికల ప్రక్రియ పరిశీలన కోసం కమాండ్ కంట్రోల్ ఏర్పాటు

**బాపట్ల,మే13,ప్రభాతవార్త:**



సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా, సమస్యాత్మాక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.పట్టణ పరిదిలోని ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల,మున్సిపల్ ఉన్నత పాఠశాల ,వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టువార్టుపురం ఎస్‌ఏ ఎలిమెంటరీ పాఠశాల ,వృక్షనగర్‌లోని ఎంపి ఎలిమెంటరీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలల్లో సోమవారం ఆయన పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగెందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1510 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగెందుకు 3వేల మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. వీరిలో 9కెంపెనీల సాయుధ బలగాలు,250 మంది తమిళనాడు పోలీసులు ఉన్నారన్నారు. ఎక్కడైనా శాంతి భద్రల సమస్యలు తలెత్తితే వెంటనే అప్రదేశానికి,పోలింగ్ కేంద్రానికి మొబైల్ పార్టీలు,స్పెషల్ స్ట్రకింగ్ పోర్స్,క్విక్ రియాక్షన్ టీమ్‌లు చేరుకుని శాంతి భద్రతల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియను విశితంగా పరిశీలించడానికి క్యాంపు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో విదులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బంది యొక్క లైవ్ లోకేషన్‌ను సమర్ద్ యాప్ ద్వారా ట్రాప్ చేయడం జరుగుతుందన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే సమర్ద్ యాప్‌లో నోటిఫికేషన్ వస్తుందని వెంటనే పోలీస్ బలగాలు చేరుకుని తగిన చర్యలు తీసుకుని శాంతి భద్రతలు పరిష్కరిస్తారన్నారు. ఎన్నికల విధులలో గాని ఎన్నికల ప్రక్రియలో గాని ఎవరైనా అట్టంకం కల్గించడానికి ప్రయత్నించినా ,ఘర్షణలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ,పట్టణ సిఐ శ్రీనివాసులు,సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## యధేచ్చగా ఓటర్లకు డబ్బు పంపిణీ..చోద్యం చూసిన అధికారులు,పోలీసులు

**గుంటూరు కల్చరల్,మే 13,ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఓట్లకోసం అన్ని రాజకీయ పార్టీలు పడరాని పాట్లు పడ్డాయని ఓటర్లకు డబ్బు,మధ్యాన్ని విస్తృతస్థాయిలో పంపిణీ చేశామని ప్రచారం ముగిసిన శని,ఆదివారాల్లో డబ్బు పంపిణీ ఇష్టారాజ్యంగా సాగిందని అధికారులు,పోలీసులు పట్టనట్లుగా తమకు సంబంధం లేన్నట్లుగా వ్యవహారించారని అవగాహన సంస్థ విమర్శిసు్తంది.ఎక్కువ మంది ఓటర్లకు ప్రధానపార్టీలు ఇరువురు డబ్బునివ్వడంతో ఒక్కో కుటుంబానికి రూ.10వేల వరకు డబ్బుచేరిందని,డబ్బు డిమాండ్ చేయడం తీసుకోవటం హక్కుగా ఓటర్లు ముందుకు రావడం పార్టీల నాయకుల అక్రమార్జనలే కారణమని అవగాహన సంస్థ ఆరోపిస్తుంది.


## ఓటుహక్కు వినియోగించుకున్న జిఎంసీ కమీషనర్

**గుంటూరు నగరపాలక సంస్థ, మే 13,ప్రభాతవార్త :**




స్థానిక కలెక్టరేట్ ఎదుట జరిగిన ఇరిగేషన్ కార్యాలయంలోని 171 పోలింగ్ కేంద్రంలో సోమవారం ఓటుహక్కు వినియోగించుకున్న నగర కమీషనర్,తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి,ఏపి సిఎఫ్ఎస్ఎస్ సీఈఓ బి.సునీల్ కుమార్ రెడ్డి.

# అమరావతి వార్త



### స్వల్ప ఘర్షణ మినహా ప్రశాతంగా

## ముగిసిన సార్వత్రిక ఎన్నికలు

**బాపట్ల,మే13,ప్రభాతవార్త:**

బాపట్ల జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి,రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సాధారణ ఎన్నికలలో భాగంగా బాపట్ల జిల్లాలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్,ఎస్పీ వకుల్ జిందాల్ లు ఎన్నికలు సజావుగా జరగడానికి తీసుకున్న నిర్ణయాలు,ప్రణాళికల కారణంగా అక్కడక్కడ స్వల్ప వివాధాలు,ఘర్షణలు మినహా ప్రశాంతంగా ముగిసాయి,బాపట్ల జిల్లాలో ని ఆరు నియోజకవర్గాలు,సంతనూతలపాడు నియోజకవర్గంతో కలిపి సాయింత్రం 5గంటల వరకు మొత్తం 72,57 శాతం ఓట్లు పోలయ్యాయి,వేమూరు(ఎస్సీ)75,16,రేపల్లె 71,38,బాపట్ల71,5,పర్చూరు 73,38, అద్దంకి76.06,చీరాల64.53,సంతనూతలపాడు 75.17 శాతం ఓట్లు పోలయ్యాయి.,.

## దాడులు.. ప్రతిదాడులు

- దద్దరిల్లిన ఉమ్మడి గుంటూరు జిల్లా
- పల్నాడులో పెట్రేగిన హింస
- పలుచోట్ల ఈవీఎంలు ధ్వంసం
- ఎన్నికల నిర్వహణలో కొట్టొచ్చినట్లు కనిపించిన పోలీసు వైఫల్యం

**మాచర్ల, మే 13 ప్రభాతవార్త**

దాడులు.. ప్రతిదాడులతో ఉమ్మడి గుంటూరు జిల్లా దద్దరిల్లింది. ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీ నేతలు, కార్యకర్తలు కర్రలు, రాడ్లతో హల్‌చల్ చేశారు. ఒకరిపై ఒకరు రాళ్ల రువ్వుకున్నారు. తాజా మాజీ ప్రజాప్రతినిధులను అని కూడా చూడలేదు.. అసెంబ్లీ అభ్యర్థులనీ లెక్క చేయలేదు. వాహనాలను ధ్వంసం చేశారు. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం రెంటాలలో హింస పెట్రేగిపోయింది. పోలింగ్‌కు అరగంట ముందు గ్రామంలోని టీడీపీ నేతలను వైసీపీ నేతలు చావబాదారు. పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వెళ్లిన కూటమి అభ్యర్థి బ్రహ్మారెడ్డిపై మహిళలు కారం చల్లారు. ఆయన వాహనాన్ని ధ్వంసం చేయడమే కాకుండా నిప్పంటించి దగ్ధం చేశారు. ఇదే మండలంలోని పాలువాయిగేటులో తాజా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. పోలింగ్ పరిశీలనకు వెళ్లిన ఆయన వాహనంపై రాళ్లు రువ్వారు. రామకృష్ణారెడ్డి తనయుడికి, కారు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. మహిళలు దుర్భాషలాడుతూ విరుచుకుపడ్డారు. తుమృకోట, జెట్టిపాలెం, పాలువాయిగేటుతోపాటు కారంపూడి మండలంలోని ఒప్పిచర్లలో ఈవీఎంలను ధ్వంసం చేశారు. ఆయా చోట్ల ప్రత్యామ్నాయ ఈవీఎంలు ఏర్పాటు చేసి పోలింగ్ కొనసాగించారు. గురజాల నియోజకవర్గంలోని తంగెడలో వైసీపీ కార్యకర్తలు పెట్రోలు బాంబులతో విరుచుకుపడ్డారు. టీడీపీ నేతల గృహాలపై దాడులు చేశారు. కాగా తెనాలిలో వైసీపీ అభ్యర్థి తాజా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఓటరుపై చేయగా



ఆ ఓటరు తిరిగి ఎమ్మెల్యే చెంప చెళ్లు మనిపించడంతో ఆయన అనుయాయులు ప్రతిదాడి చేశారు. నరసరావుపేట కూటమి అభ్యర్థి చదలవాడ అరవింద్‌బాబు కారు ధ్వంసం చేశారు. దీనికి ప్రతీగా టీడీపీ కార్యకర్తలు వైసీపీ అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇల్లు ముట్టడించారు. పోలీసులు రబ్బర్ బుల్లెట్ల కాల్పులతో చెదరగొట్టారు. అలాగే కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు దొండపాడులో పోలింగ్ సరళిని పరిశీలిస్తుండగా ఆయన కారును వైసీపీ మూకలు ధ్వంసం చేశాయి. ముప్పాళ్ల మండలం చాగంటి వారిపాలెంలో కన్నా లక్ష్మీనారాయణ కారు



అద్దాలను వైసీపీ మూకలు పగులకొట్టాయి. ముప్పాళ్ల మండలం నార్నేపాడులో అంబటి రాంబాబు అల్లుడు ఉపేష్ చౌదరి కారును ధ్వంసం చేశారు. నకరికల్లు మండలం చీమలమర్రిలో వైసీపీ శ్రేణులు ఈవీఎంలను ధ్వంసం చేశాయి. మాదల, తొండపిలో రాళ్ల దాడి జరగగా, తొండపిలో 30 మందికి, మాదలలో 10 మందికి గాయాలయ్యాయి. దొడ్లేరులో పరస్పర దాడులు జరగగా 20 మందికి గాయాలయ్యాయి. నకరికల్లు మండలం గుండ్లపల్లెలో ఈవీఎంలను టీడీపీ శ్రేణులు పగులకొట్టగా వైసీపీ నేతలు రీపోలింగ్‌కు డిమాండ్ చేస్తున్నారు.

## నరసరావుపేటలో క్షణం...క్షణం టెన్షన్...టెన్షన్











- పోలింగ్ రక్తశిక్తం
- ఎమ్మెల్యే గోపిరెడ్డి ఇల్లు, వైద్యశాల ధ్వంసం
- ఎమ్మెల్యే మామ, డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
- టిడిపి అభ్యర్థులు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ అరవిందబాబు కార్లపై దాడులు
- రబ్బర్ బుల్లెట్లతో పోలీసుల కాల్పులు

**నరసరావుపేట, మే 13 ప్రభాతవార్త :**

"పల్నాడు జిల్లా ఎన్నికల అల్లర్ల సంస్కృతిని కొనసాగిస్తూ సోమవారం జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రక్తశిక్తమైంది. టిడిపి, వైకాపాల పరస్పర దాడులతో నియోజక వర్గంలో క్షణం...క్షణం టెన్షన్..టెన్షన్‌గా మారింది. అభ్యర్థులుగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఇల్లు, వైద్యశాల టిడిపి దాడిలో ధ్వంసం కాగా పలువురికి గాయాలయ్యాయి. టిడిపి ఎం.పి.అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కార్లపై దాడులు జరిగాయి."

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట నియోజకవర్గంలో సోమవారం జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికలు రక్తశిక్తంగా మారాయి. ఎన్నికల సమయంలో స్థానికంగా చోటు చేసుకునే ఘర్షణలు, భౌతికదాడులు యధావిధిగా ఎన్నికల్లో కొనసాగాయి. నియోజకవర్గంలో రిగ్గింగ్‌లు చోటు చేసుకోకపోయినప్పటికీ పలు గ్రామాలలోని పోలింగ్‌స్టేషన్ల వద్ద, పట్టణంలోని వివిధ వార్డుల్లో ఉన్న పోలింగ్‌బూత్‌ల వద్ద దాడులు చోటు చేసుకున్నాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ దాదాపు 2 గంటలకు పైగా ప్రశాంతంగా నడిచింది. 10 గంటల తర్వాత ప్రారంభమైన అల్లర్లు గ్రామాలకు, పట్టణానికి విస్తరించాయి. మండలంలోని పమిడిపాడు గ్రామంలో టిడిపి, జనసేన పార్టీలు రిగ్గింగ్‌కు పాల్పడుతున్నాయని వైకాపా కార్యకర్త షేక్.బాబు అభ్యంతరం చెప్పడంతో ఆయనపై దాడి జరిగింది. బలమైన కర్రలు, ఆయుధాలతో దాడి చేయడంతో బాబు తలకు తీవ్ర గాయమైంది. ఆయనను హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదే విధంగా పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో ఉన్న పోలింగ్‌బూత్ వద్ద మధ్యాహ్నం దాటిన తర్వాత గొడవ జరిగింది. అన్నవరం గ్రామంలోనూ ఇరువర్గాల మధ్య ఘర్షణ సంఘటనలు చోటు చేసుకున్నాయి. మండలంలోని యలమంద గ్రామంలో ప్రతిపక్ష టిడిపికి చెందిన వారు వాహనాలను ధ్వంసం చేశారు. మున్సిపల్ హైస్కూల్ వద్ద ప్రారంభమైన గొడవ చిలికిచిలికి గాలివానగా మారింది. టిడిపికి చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వైద్యశాలపై కర్రలతో, రాళ్ళతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో నాలుగైదు వాహనాలు ధ్వంసమయ్యాయి. హాస్పటల్లో రోగులు బిక్కుబిక్కుమంటూ గడిపారు. అదే విధంగా ఎమ్మెల్యే మామ కంజుల రామకోటిరెడ్డి తలకు గాయమైంది. ఎమ్మెల్యే కారు డ్రైవర్ హరి తలకు, ముఖంపై గాయాలయ్యాయి. వారితో పాటు ఎమ్మెల్యే వైద్యశాలలోనూ, పార్టీలోనూ పని చేసే పలువురు గాయపడ్డారు. అదే విధంగా టిడిపి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వాహనంపై వైకాపా కార్యకర్తలు దాడికి దిగారు. కారు అద్దాలు ధ్వంసం చేశారు. దీంతో పాటు మండలంలోని దొండపాడు గ్రామంలో పోలింగ్‌స్టేషన్ నుండి బయటకు వెళ్ళాలంటూ ఎం.పి.అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు వాహనాలపై వైకాపాకు చెందిన పార్టీ కార్యకర్తలు ఘర్షణకు దిగారు. ఎం.పి. వాహనాలను వైకాపా కార్యకర్తలు ధ్వంసం చేశారు. మధ్యాహ్నం నుండి పరస్పరదాడులు తీవ్రరూపం దాల్చాయి. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఇంటిపై దాడి సందర్భంగా వారిని నియంత్రించే క్రమంలో పోలీసులు లాఠీఛార్జి చేయడంతో పాటు రబ్బరు బుల్లెట్‌లతో కాల్పులకు దిగారు. వైకాపా, టిడిపిల కార్యకర్తల మోహరింపుతో ఏ క్షణంలో ఏం జరుగుతుందో అర్థంకాని అయోమయ పరిస్థితి, తీవ్ర ఉత్కంఠత నరసరావుపేటలో చోటు చేసుకుంది. పరిస్థితిని అదుపు ఉంచేందుకు పోలీసులు అదనపు బలగాలను మోహరించి 144 సెక్షన్‌ను అమలు చేశారు. ఇరుపార్టీల అభ్యర్థులను గృహ నిర్బంధం చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు.

**దాడులను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి...**

ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీ ఓటమి భయంతో దాడులకు తెగపడిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఓడిపోతామనే ఆందోళనలో నియోజకవర్గంలోని గ్రామాలు, వార్డులలో రిగ్గింగ్‌లకు పాల్పడేందుకు ప్రయత్నించారని తెలిపారు. వారిని వైకాపా శ్రేణులు ధీటుగా ఎదుర్కొనడంతో మధ్యాహ్నం తర్వాత భౌతికదాడులకు పాల్పడ్డారని తెలిపారు. తన ఇంటిపై, వైద్యశాలపై టిడిపి వారు కర్రలు, రాళ్ళతో పోలీసుల సమక్షంలో దాడికి పాల్పడ్డారని తెలిపారు. తమ వాహనాలు ధ్వంసం చేయడంతో పాటు తన మామ రామకోటిరెడ్డి, డ్రైవర్ హరి, పలువురు పార్టీ కార్యకర్తలను హత్య చేసేందుకు వారు ప్రయత్నించారని ఆరోపించారు. ఇటువంటి నీచ సంస్కృతిని కొనసాగిస్తున్న టిడిపికి ప్రజలు ఖచ్చితంగా బుద్ధి చెప్తారని, ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులకు స్థానం లేదని, దాడులకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

**అధికారపార్టీ దాడులతో పరోక్షంగా ఓటమిని ఒప్పుకుంది : డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు**

అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ దాడులతో పరోక్షంగా ఓటమిని ఒప్పుకుందని టిడిపి నియోజకవర్గ కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. అధికారపార్టీ నాయకులు, కార్యకర్తలు పక్కా ప్రణాళికతో దాడులకు పాల్పడ్డారని తెలిపారు. ప్రజలు తెలుగుదేశంపార్టీకి ఓట్లు వేశారనే అక్కస్సుతో పలు పోలింగ్ బూతుల వద్ద ఘర్షణలకు వారు దిగారన్నారు. ముఖ్యంగా ఎం.పి.అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు వాహనాలతో పాటు తన వాహనాలపైనా వైకాపా కార్యకర్తలు దాడికి పాల్పడి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ప్రజలను భయాందోళనలకు గురి చేసి ఎన్నికల్లో లబ్దిపొందే కుట్రలను ధీటుగా ఎదుర్కొన్నామని, వారి ఓటమి ఖరారైందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు.

## పల్నాడు జిల్లాలో రికార్డుస్థాయిలో పోలింగ్

- 75 శాతానికి మించి పోలింగ్ జరగడం పట్ల జిల్లా అధికారులు హర్షం

**నరసరావుపేట, మే 13 ప్రభాతవార్త**

పల్నాడు జిల్లాలో రికార్డుస్థాయిలో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. 9 గంటలకు మంచి పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ముగింపు సమయం 6 గంటల్లోపు ఓటర్లు క్యూలైన్లలో నిలిచి ఉండటంతో పోలింగ్ ప్రక్రియను అధికారులు కొనసాగించారు. జిల్లాలోని కొన్ని పోలింగ్ కేంద్రాలలో అక్కడక్కడ ఈవిఎంలు మొరాయించడంతో పోలింగ్ ప్రక్రియ మందకొడిగా సాగింది. అన్ని నియోజకవర్గాలలో 75 శాతానికి మించి పోలింగ్ అవ్వడం పట్ల జిల్లా అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎల్.శివశంకర్ 121వ పోలింగ్ కేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకే ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ మధ్యాహ్నానికి 50 శాతానికి మించి పోలింగ్ జరిగింది. కలెక్టర్ ఎల్.శివశంకర్‌తో పాటు జిల్లా ఎస్పీ బింధుమాధవ్, పోలీస్ అదనపు బలగాలు పోలింగ్ ప్రకియ కొనసాగేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా తదితరులు కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూములో పర్యవేక్షణ జరిపారు. వృద్ధులు, వికలాంగులు తమ ఇబ్బందులను సైతం పక్కనపెట్టి ఓటింగ్‌లో పాల్గొనడం పట్ల జిల్లా అధికారులు హర్షం వ్యక్తం చేశారు. విజయవంతంగా పోలింగ్ ప్రకియను నిర్వహించారు. అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.



## కుటుంబ సమేతంగా ఓటు హాక్కును వినియోగించుకున్న కోనా

**బాపట్లరూరల్,మే13,ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఓటు హాక్కును వినియోగించు కోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్ధి కోనా రఘుపతి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని చిల్లరగొల్లపాలెం పోలింగ్ కేంద్రంలో సోమవారం ఆయన కుటుంబ సమేతంగా ఓటు హాక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం,వారి అభివృద్దే ధ్యేయంగా వైఎస్ జగన్ అనేక సంక్షేమ పధకాలను అమలు చేశారన్నారు. అ సంక్షేమ పధకాలే వైసిపి విజయానికి నాంది పలుకుతాయన్నారు.ఈ ఎన్నికల్లో బాపట్ల నియోజవకర్గం వైసిపి విజయ కేతనం ఎగురవేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కొల్లిపరలో భారీ పోలింగ్

- స్వల్ప ఘటనలు మినహా ప్రశాంతంగా జరిగిన పోలింగ్
- ఎండను లెక్క చేయక ఓర్పుగా నిలిచి తీర్పు చెప్పిన ఓటర్లు

**కొల్లిపర, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**



గుంటూరు లోక్‌సభ,తెనాలి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని కొల్లిపర మండలంలో ఓటర్లు సోమవారం తమ ఎన్నికల తీర్పు ఇచ్చారు.ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యాన్ని నిక్షిప్తం చేసారు.మండే ఎండను సైతం లెక్కచేయకుండా ఓపిగ్గా బారులు తీరి ఓటు హక్కు వినియోగించుకున్నారు.కొల్లిపర మండలంలోని 20 గ్రామాల్లోని 51 పోలింగ్ కేంద్రాలలో సుమారు 83 శాతం ఓటింగ్ నమోదైంది.మధ్యాహ్నం ఒంటి గంటకు 50 శాతం పోలింగ్ జరిగింది.3 గంటల నుండి మళ్లీ పోలింగ్ పుంజుకుంది. పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసారు.మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించటంతో పోలింగ్ కొద్ది ఆలస్యంగా ప్రారంభమయ్యింది.మండలంలో ప్రభుత్వ అనుకూల ఓట్లు ప్రభావం చూపనుందని పోలింగ్ సరళి వెల్లడిస్తోంది.ఈ పర్యాయం ఓటు వేసేందుకు ప్రజలు ఎక్కువుగా ఉత్సాహం చూపారు.ప్రధాన పార్టీలైన టీడీపీ,జనసేన,బీజేపీల ఉమ్మడి అభ్యర్థులు,వైఎస్సార్ సీపీ అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా బరిలో నిలిచింది.ప్రధానంగా కూటమి అభ్యర్థులు,వైసీపీ అభ్యర్థుల మధ్యే ప్రధానంగా పోటీ జరిగింది.ఈ పార్టీలకు చెందిన వారు మహిళలు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొటం విశేషం.ముఖ్యంగా కూటమి,వైసీపీ పార్టీల వారు ఎవరికి వారు ఓటర్లు తీర్పు తమకేనని లెక్కలు వేసుకుంటున్నారు.మండలంలో ఓటరు నాడిని ఆరాతీస్తే ప్రభుత్వ అనుకూల ఓటింగ్ నిశబ్ధంగా పనిచేసిందనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పధకాల లబ్ధిదారులు పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొనటం ఇందుకు కారణమని తెలుస్తోంది.ముఖ్యంగా మహిళా పొదుపు సంఘాలకు రుణాల కల్పన,వృద్ధాప్య,వితంతు,ఒ ంటరి మహిళలకు పింఛన్‌లు పెంపు ప్రభావం కనిపిస్తుందని వైసీపీ శ్రేణుల్లో ఆనందాన్ని నింపింది.కూటమికి చెందిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్,తెనాలి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటింగ్ సరళిని పరిశీలించారు.ఇదిలా ఉంటే వైసిపి నాయకులు వైఎస్ జగన్ రూపొందించిన నవరత్నాలు పధకంతో ప్రజలు వైసిపికే పట్టం కడతారని అభిప్రాయంలో ఉన్నారు.ఇదిలా ఉంటే తమ పార్టీ గెలుస్తుందంటే..తమ పార్టీ గెలుస్తుందని కొల్లిపర మండలంలో బెట్టింగ్‌లు జోరందుకున్నాయి.రెండు మూడు రోజుల్లో కొంత అంచనాలకు వచ్చి మరింత బెట్టింగ్‌లు పెరిగే అవకాశం కనిపిస్తోందని పలువురు చెబుతున్నారు.కొద్ది రోజులు ఆగితే మరి గెలుపు ఎవరిది అనేది తెలుస్తుంది..వేచి చూద్దాం..

## మంచికోసం,మార్పు కోసం జరిగే ఎన్నికల్లో టిడిపి విజయం తధ్యం

**బాపట్ల,మే13,ప్రభాతవార్త:**



మంచి కోసం మార్పు కోసం జరిగే శాంఖారావంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం తధ్యమని బిజెపి,జనసేన,టిడిపి కూటమి ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలో సరస్వతి బాలికల ఉన్నత పాఠశాలలోని 75వ పోలింగ్ బూత్‌లో సోమవారం ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్లను అభివృద్ధి చేసే



క్రమంలో భాగంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి తెలుగుదేశం పార్టీ తరుపున తాను పోటీ చేస్తున్నాన్నారు. ఎన్నికల సరళీ చూస్తుంటే ప్రజల అభిప్రాయం మేరకు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారన్నారు. అనంతరం ఆయన సతీమణి హరికుమారి,కుమారుడు రాకేష్ వర్మలతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అక్కడి నుంచి పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఓటర్లను అప్యాయంగా పలకరించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఊపిరితిత్తుల వ్యాధులు,చికిత్సలపై అవగాహన

**గుంటూరు కల్చరల్,మే 13,ప్రభాతవార్త**






అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్యసభలో ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ వై.ఎస్.హిమజ ప్రధానవక్తగా పాల్గొని మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో ఒకటైన ఊపిరితిత్తుల గురించి వివరిస్తూ...ఊపిరితిత్తులు శరీరంలోని వివిధ అవయవాలకు ఆక్సిజన్ అందిస్తాయని,ఊపిరితిత్తుల పనితీరు సరిగా లేకుంటే మానవునికి ఎంత ప్రమాదమో ఇటీవల కరోనా సమయంలో అందరం అనుభవ పూర్వకంగా తెలుసుకున్నామని తెలిపారు.ఈ ఊపిరితిత్తులకు గుండెకు అవినాభావ సంబంధం ఉన్నందున రెండింటిలో ఓ ఒక్కటి అనారోగ్యానికి గురైనప్పటికి రెండో అవయవం త్వరగా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు.కావున రోజూ ప్రాణాయామం,మంచిగా ఆక్సిజ్ ఇచ్చే మొక్కలను పెంచుతూ సమస్యలు దరిచేరకుండా చేసుకోవాలన్నారు.అనంతరం అవగాహన సంస్థ సభ్యులు డాక్టర్ వై.ఎస్.హిమజ ను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి,విశ్రాంత ఉపాధ్యాయులు వర కమలాదేవి,రచయిత్రి పద్మావతి,తదితరులు పాల్గొన్నారు.

## చెదురుమదురు సంఘటనలతో పోలింగ్ ప్రశాంతం

**దుర్గి, మే 13, ప్రభాతవార్త :**



చెదురుమదురు సంఘటనలతో దుర్గి మడలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారుల తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్నిచోట్ల ఈవియంలు మొరాయించి పోలింగ్‌కు అంతరాయం కలిగింది. ముటుకూరు ఎస్సీకాలనీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో గ్రామ వాలంటీరును ఏజెంట్‌గా నియమించటాన్ని టిడిపి వర్గీయులు ఆక్షేపించటంతో ఇరువర్గాల మద్య ఘర్షణ జరిగి పరస్పర దాడులు చేసుకున్నారు. ఈ సంఘటనలో ఇరువర్గాలకు స్వల్ప గాయాలయ్యాయి. పోలేపల్లిలో టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఏర్పడిన వివాదం రాళ్ళకు దాడులకు దారితీసి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. అడిగొప్పల ఎస్సీకాలనీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద టిడిపి, వైసిపి వర్గాలు రాళ్ళతో దాడులకు దిగారు. సమాచారం అందుకున్న ఎస్సై కోటయ్య ముటుకూరులో ఇరువర్గాలను చెదరగొట్టి ఘర్షణలను నివారించారు. అదేవిధంగా అడిగొప్పలలో కూడా ఘర్షణను నివారించారు. వాతావరణం కొంతమేర చల్లగా ఉండటంతో పోలింగ్‌శాతం కూడా పెరిగింది. సమస్యాత్మక గ్రామాలైన జంగమహేశ్వరపాడు,



ఆత్మకూరు గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరగటంతో ఆ గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఘర్షణలు జరిగిన గ్రామాల్లో తిరిగి ఘర్షణలు జరుగుతాయోమోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఓటరుపై చేయిచేసుకున్న ఎమ్మెల్యే దూకుడు

--ప్రతిగా ఘటించిన ఓటరు

----- మూకుమ్మడిగా ఓటరుపై ఎమ్మెల్యే అనుయాయుల దాడి

**తెనాలి, మే 13 (ప్రభాతవార్త)**



సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోమవారం స్థానిక ఐతానగర్ లోని పోలింగ్ బూత్‌లో ఉదయం 7గంటల నుండి క్యూలైన్లో నుంచున్న ఓటర్లు 10గంటలు దాటినా తమకు ఓటు వేసే అవకాశం రాకపోవడంతో ఎండలో అసహనంతో ఉన్న నేపధ్యంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ తమ కుటుంబ సభ్యులతో కలసి ఓటు వేసేందుకు వెళుతున్న క్రమంలో క్యూ లైన్‌లో ఉన్న ఓటర గొట్టుముక్కల సుధాకర్ ఓటు వేయడానికి అందరూ క్యూ లైన్లో వెళ్ళాలి మీరు కూడా క్యూలైన్లోకి రమ్మనడం పట్ల ఎమ్మెల్యే అనుచరులు ఒక్కింత అసహనానికి లోనయ్యారు.ఇదే విషయాన్ని ఓటు వేసి తిరిగి వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో ఎమ్మెల్యే అభ్యర్థి శివకుమార్ ఓటరు వద్దకు దూకుడుగా వెళ్ళి చెంపపై కొట్టడంతో ప్రతిగా ఓటరు సుధాకర్ కూడా ఎమ్మెల్యే అభ్యర్థిని కొట్టడం పట్ల ఆయన వెంట అనుయాయులు ఒక్కసారిగా ఓటరు సుధాకర్‌పై దాడి చేశారు.ఆ సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఓటు వేసే దృశ్యాన్ని చిత్రీకరించడానికి వచ్చిన వీడియో గ్రాఫర్లు జరిగిన దాడి, ప్రతిదాడి అంశాలను వారి కెమెరాల్లో బందించడం, వెంటనే ఈ అంశం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనానికి దారి తీసింది. ఓటరుపై నాయకులు దాడి చేసే సంస్కృతి తెనాలి ప్రాంతంలో ఇంత వరకు ఎప్పుడూ చోటు చేసుకోలేదని, అదే విధంగా సహనం కోల్పోయిన ఓటరు ఎమ్మెల్యే అభ్యర్థిని తిరిగి కొట్టడం ప్రచార మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఇదే సమయంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి గాయాలపాలైన ఓటరును అక్కడి నుంచి తప్పించి టూటౌన్ పోలీస్ స్టేషన్ భద్రత కోసం తీసుకు వెళ్ళారు. అధికార వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆవేశంతో ఊగిపోతూ ఓటరు చర్యను ప్రతి ఘటించేందుకు పలుసార్లు ప్రయత్నం చేయడం కూడా జరిగింది. ఎట్టకేలకు బాధితుడు గొట్టుముక్కల సుధాకర్ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో తనపై జరిగిన దాడి, ఆ ప్రాంతంలో అప్పుడు చోటు చేసుకున్న అంశాలను వివరించారు. ఈ సంఘటనపై రాష్ట్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిని పోలింగ్ పూర్తి అయ్యే వరకు పోలింగ్ బూత్‌లకు వెళ్ళకుండా నిషేధ ఆగ్నలు జారీ చేసింది. సదరు ఎమ్మెల్యే అభ్యర్థి పోలింగ్ సమయం పూర్తయ్యే వరకు ఇంటికే పరిమితం అయ్యే పరిస్దితి ఏర్పడింది.

ఓటరుపై జరిగిన దాడి అమానుషం మాజీ మంత్రి ఆలపాటి :- రాజ్యాంగాన్ని పరిరక్షించ వలసిన బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులు ఓటరుపై దాడి చేసే సంస్కృతి అమానుషమని, గతంలో ఇటువంటి పరిస్థితులు ప్రశాంతతకు ప్రాధాన్యతను ఇచ్చే తెనాలి ప్రాంతంలో ఎప్పుడూ చోటు చేసుకోలేదని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఓటరుపై దాడిని తీవ్రంగా ఖండించారు. గొట్టుముక్కల సుధాకర్ బెంగుళూరులో సాఫ్టవేరు ఉద్యోగం చేస్తున్నాడని, తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన క్రమంలో ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అమానుషమన్నారు. దాడికి గురైన వ్యక్తిని వెంటనే హాస్పటల్‌కు తీసుకువెళ్ళకుండా పోలీస్ స్టేషన్‌లో ఉంచడం ఏమిటని ఆలపాటి ప్రశ్నించారు. ఈ విషయంలో బాధ్యులైన వారి విషయంలో చట్టం తనపని తాను చేసుకుపోతుందన్నారు. ఎన్నికల కమీషన్ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిందని ఆలపాటి అన్నారు.

సామాన్య ఓటరుపై దాడి బాధాకరం కూటమి అభ్యర్థి మనోహర్ :- గత ఐదేళ్ళుగా అహంకారంతో పాలన సాగిస్తున్న వారి విధానానికి సామాన్య ఓటరుపై దాడి చేసి ఓ ఉదాహరణ అని ఇది చాలా అమానుష చర్య అన్నారు. మూర్ఖపు ఆలోచనలతో ప్రజలను భయబ్రాంతులకు గురి చేయడమేనన్నారు. ఓటు వినియోగించుకోవడం అనేది ఒక పండుగ వంటిదని, ఇటువంటి ప్రదేశాల్లో ఎంతో హుందాగా ప్రవర్తించాలింది పోయి సహనం కోల్పోయి తలదించుకునే విధంగా వ్యవహరించిన ప్రత్యర్ధి తీరు ప్రజలు గమనించాన్నారు. సామాన్య ఓటరు కొట్టి ఆ ఘటనన నుంచి తప్పించుకోవడానికి కులాలు, మతాల మధ్య రెచ్చగొట్టే బావన వ్యక్తం చేయడం బాధాకరమన్నారు. ఓటరుపై దాడి పోలింగ్ సరళిని ఆపడానికి చేసిన ఘనటగా ఉందన్నారు. గత ఐదేళ్ళుగా ఈ పాలకులు ప్రవర్తించిన తీరుకు విసుగు చెందిన ఓటర్లు తమోంటో చూపిస్తున్నారని, ఓటు హక్కు వినియోగించుకోవడంలో క్యూలైన్లో బారులు తీరుతున్న ఓటింగ్ సరళిని బట్టి కూటమికి విజయానికి సోపానమని నూటికి నూరు శాతం ప్రభుత్వం మారడం తథ్యమని మనోహర్ అన్నారు. కాగా బాధితుడు గొట్టుముక్కల సుధాకర్ మెరుగైన వైద్య సేవల నిమిత్తం గుంటూరు జనరల్ హాస్పటల్‌కు తరలించగా మనోహర్ హాస్పటల్‌కు వెళ్ళి సుధాకర్‌ను పరామర్శించారు.

## తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ నేతల మధ్య ఘర్షణ

పలువురికి గాయాలు - పోలింగ్ బూత్‌లోని ఈవీఎం ధ్వంసం

**కారంపూడి, మే 13, ప్రభాతవార్త**



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ నేతల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. సోమవారం ప్రారంభమైన పోలింగ్ మందకొడిగా సాగింది. కారంపూడి, పెద్దకొదమగుండ్ల, ఒప్పిచర్ల గ్రామాలలో జరిగిన ఘర్షనలలో పలువురికి గాయాలయ్యాయి. ఎన్నికల కమిషన్ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని గొడవలకు తావు లేకుండా ఉండేందుకు కేంద్ర పోలీసు బలగాలను రంగంలోనికి దింపింది. పెద్దకొదమగుండ్ల గ్రామంలో టీడీపీ, వైస్సార్‌సీపీ శ్రేణులు రాళ్లు, కర్రలు





విసురుకున్నారు. ఒప్పిచర్ల గ్రామం హైస్కూల్‌లోని 251 పోలింగ్ బూత్‌ను వైసీపీ శ్రేణులు ధ్వంసం చేశారు. ఈవీఎంలను పగులగొట్టారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ నేతల మధ్య జరిగిన దాడిలో వైసీపీ నేత ఇరికిదిండ్ల లాజరుకు గాయాలయ్యాయి. పేటసన్నెగండ్ల గ్రామంలో 296 బూత్‌లో వీవీ పాట్‌లో స్లిప్ వైట్‌స్లిప్ రావడంతో ఏజెంట్లు అభ్యంతరం తెలిపారు. ఈడీఎంలను కాసేపు నిలిపివేశారు. పదేపదే ఇదే తంతుగా కొనసాగింది. చిన్నపాటి ఘర్షణలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఘర్షణలు జరిగిన ప్రాంతాల్లో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరుపార్టీల నేతలను చెదరగొట్టారు.

## కొద్దిపాటి ఘర్షణలతో ప్రశాంతంగా పోలింగ్

**కారంపూడి, మే 13 ప్రభాతవార్త**



చిన్నపాటి ఘర్షణలు, దాడులతో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. సోమవారం మండలంలో ఓటర్లు తమ ఓటుహక్కును స్వచ్ఛంగా వినియోగించుకున్నారు. తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ శ్రేణులు దాడులు, ఘర్షణలు చోటుచేసుకున్నా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. 101 మాచర్ల నియోజకవర్గంలో సుమారు 62.86 శాతం ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నట్లు తెలుస్తుంది. మండలంలో 46,454 మంది ఓటర్లు ఉండగా 85 శాతం ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఒప్పిచర్ల, కారంపూడి, పెద్దకొదమగుండ్ల గ్రామాల్లో తెలుగుదేశం, వైసీపీ నేతలు బాహాబాహీకి దిగారు. పోలీసుల జోక్యంతో సర్దుమణిగింది. సార్వత్రిక ఎన్నికలో యువత ఎక్కువగా ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## కొల్లూరులో స్వల్ప ఉద్రిక్తత

కొల్లూరు, మే 13 (ప్రభాతవార్త) : మండల కేంద్రమైన కొల్లూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 149వ బూతు దగ్గరికి సోమవారం వేమూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు వచ్చి పరిశీలిస్తున్న సమయంలో బాలుర పాఠశాల ఎదురుగా పెట్రోల్ బంక్ ఉండడంతో అక్కడ టిడిపి నాయకులు పార్టీ కార్యకర్తలు ఎక్కువగా గుమి కూడి ఉన్నారు. అశోక్‌బాబు వారి దగ్గరికి వెళ్ళి మీరు ఎందుకు ఇక్కడ ఉన్నారని అడగడంతో గొడవ మొదలైంది. అది ముదిరి పార్టీ కార్యకర్తల మధ్య తోపులాటకు దారి తీసింది. గొడవ మరి ఎక్కువ అవ్వడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు పార్టీ కార్యకర్తలను చెదరగొట్టడం జరిగింది. తరువాత పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుంది.



# రెంటచింతల మండలంలో రెచ్చిపోయిన ఇరువర్గాలు

- వైసీపీ, టీడీపీ అభ్యర్థుల వాహనాలు ధ్వంసం

**మాచర్ల, మే 13 ప్రభాతవార్త**



రెంటచింతల మండలంలో ప్రధాన రాజకీయ పార్టీలైన వైసీపీ, టీడీపీ నేతలు రెచ్చిపోయారు. ఒకరిపై ఒకరు రాళ్లదాడి చేసుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థుల వాహనాలను సైతం ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఆయా పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలకు గాయాలయ్యాయి. రెంటాలలో పోలింగ్‌కు అరగంట ముందుగానే టీడీపీ నేతలు చేర్రెడ్డి మంజుల, చేర్రెడ్డి గోపాలరెడ్డిలపై వైసీపీ నేతలు దాడి చేసి గాయపరిచారు. విషయం తెలుసుకున్న కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆ గ్రామానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ఈయన కారుతోపాటు టీడీపీ నేత యెనుముల కేశవరెడ్డి వాహనాలను వైసీపీ శ్రేణులు ధ్వంసం చేశాయి. బ్రహ్మారెడ్డికి చెందిన కారుకు నిప్పు పెట్టి పూర్తిగా దగ్ధం చేశారు. బ్రహ్మారెడ్డిపై మహిళలు కారం చల్లగా ఆయన ఒంగి తప్పించుకున్నారు. ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి గ్రామానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. కాగా తుమృకోటలో 150 మంది టీడీపీ కార్యకర్తలు కర్రలు, గొడ్డళ్లతో హల్‌చల్ చేశారు. దుర్భాషలాడుతూ, కేకలు వేస్తూ, టీడీపీ నినాదాలు చేస్తూ వీరంగం సృష్టించారు. పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ స్పందించలేదు. అలాగే వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాలువాయిగేటులో పోలింగ్ పరిశీలనకు వెళ్లారు. మహిళలు ఆయనను దుర్భాషలాడారు. టీడీపీ నేతలు ఆయన కారును ధ్వంసం చేసి రాళ్లదాడి చేశారు. ఈ దాడిలో రామకృష్ణారెడ్డి తనయుడు, డ్రైవర్‌కు గాయాలయ్యాయి. పోలింగ్ రోజున శాంతి భద్రతలు పర్యవేక్షించాల్సిన అధికారులు, పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు. ఓ వైపు దాడులు జరుగుతున్నప్పటికీ మిన్నకుండిపోయారు. పోలింగ్ నిర్వహణలో పోలీసులు, అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారనే చెప్పొచ్చు. కాగా తుమృకోట, పాలువాయిగేటు, జెట్టిపాలెం గ్రామాల్లో ఈవీఎంలను ధ్వంసం చేశారు. ఆయా చోట్ల ప్రత్యామ్నాయ ఈవీఎంలను ఏర్పాటు చేసి పోలింగ్ నిర్వహించారు.

### టీడీపీ కార్యకర్తల్లా పనిచేసిన పోలీసులు

సోమవారం జరిగిన పోలింగ్‌లో పోలీసులు టీడీపీ కార్యకర్తల్లా పనిచేశారని వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. జిల్లాస్థాయిలో టీడీపీకి అనుకూలమైన ఎస్పీని ఏర్పాటు చేసుకొని టీడీపీ కార్యకర్తలు ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. వారికి అనుకూలమైన పోలింగ్ బూత్‌లో ఒక్క కానిస్టేబుల్‌ను మాత్రమే ఏర్పాటు చేసుకున్నారు. మాకు అనుకూలమైన చోట డీఎస్పీ స్థాయి పోలీసు అధికారి, అధిక సంఖ్యలో పోలీసులను నియమించారన్నారు. తుమృకోటలో టీడీపీ నేతలు రెచ్చిపోయి ఈవీఎంలను ధ్వంసం చేశారన్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు, ఎన్నికల అధికారులు పట్టనట్టు వ్యవహరించారని పీఆర్కే ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త**



పట్టణంలోని మదర్‌థెరిస్సా కాలనీలో ఉన్న 139వ పోలింగ్ బూత్‌లో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ తన కుటుంబసభ్యులందరితో కలసి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పోలింగ్ కేంద్రం వెలుపలకు వచ్చి తాను ఓటు వేసిన సిరా గుర్తును చూపించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రత్తిపాటి కుటుంబసభ్యులు, రాజేష్‌నాయుడు, బిజెపి జయరామిరెడ్డి

**చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త**









పట్టణంలో పండరీపురం ఇందిరాగాంధి మున్సిపల్ హైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో సోమవారం ప్రత్తిపాటి కుటుంబసభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి, ప్రత్తిపాటి కుమార్తె డాక్టర్ స్వాతి, ప్రత్తిపాటి కుమారుడు శరత్‌బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లెల రాజేష్‌నాయుడు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకొని అనంతరం పోలింగ్ బూత్ వెలుపల ఓటు వేసిన గుర్తును చూపించారు.

## వైకాపాకు ప్రజలు మరోకసారి అవకాశం కల్పిస్తారు: అశోక్‌బాబు

**అమృతలూరు, మే 13, ప్రభాతవార్త**



ప్రజలు మరొక సారి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించబోతున్నారని వేమూరు నియోజకవర్గం వైయస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మండలపరిధిలోని కూచిపూడి గ్రామంలో అశోక్‌బాబు, ఆయన సతీమణి లక్ష్మి సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. క్యూలో నిలబడి తమ ఓటును వినియోగించుకున్నారు. అనంతరం అశోక్‌బాబు మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి ఆశ్వీరదించిన వేమూరు నియోజకవర్గ ప్రజలకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పధకాలు అందించడం జరిగిందని, అందుకే వైయస్ఆర్‌సిపికి ప్రజలు మరలా అవకాశం కల్పిస్తారని తెలిపారు.

## వేమూరు నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**అమృతలూరు(వేమూరు) మే 13, ప్రభాతవార్త:**



వేమూరు నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వేమరు నియోజకవర్గంలో.... శాతం ఓట్లు పోలయ్యాయి, నియోజకవర్గ పరిధిలోని వేమూరు, అమృతలూరు మండలాల్లో ఓటర్లు అధిక శాతం తమ ఓట్లు హక్కును వినియోగించుకున్నారు. వేమూరు, అమృతలూరు మండలాల్లో ఓటర్లు తమ ఓటును వినియోగించుకోవడానికి ఉదయం 7గంటల నుండి బారులు తీరారు. ఉదయం 11గంటల వరకు క్యూలైన్‌లు రద్దీగా ఉన్నాయి. తరువాత రద్దీ తగ్గింది, మధ్యాహ్న సమయంలో వర్షం వలన క్యూలైన్‌ల రద్దీ కొంత తగ్గింది, మరలా సాయంత్రం 3గంటల నుండి క్యూలైన్‌ల రద్దీ పెరిగింది. వేమూరు నియోజకవర్గంలోని 5 మండలాల్లో ఉదయం 9గంటలకు 11.36శాతం, 11గంటలకు 26.94శాతం, 1గంటలకు 44.23, సాయంత్రం 3గంటలకు 59.69, సాయంత్రం 5గంటలకు 75.16శాతం, 6గంటలకు 77.62శాతం ఓట్లు పోలయ్యాయి. ఓటు కోసం వచ్చిన ఇద్దరు వృద్ధులు కళ్ల తిరిగి పడిపోయారు: పెదపూడి గ్రామంలో ఓటు వేయడానికి వెళుతున్న ఓ వృద్దురాలు పోలింగ్ బూత్‌కు దగ్గరలో ఆర్అండ్‌బి రహదారిపై కళ్లు తిరిగి రోడ్డు మీద కుప్పకూలిపోయారు. ఆమెకు స్థానికులు వైద్యసిబ్బంది ద్వారా వెంటనే ప్రాధమిక చికిత్సను అందించారు. అమృతలూరులో ఉత్తర దళితవాడకు చెందిన ఓ వృద్ధుడు ఓటు వేయడానికి వచ్చి సొమ్మసిల్లి పడిపోవడంతో స్థానిక పిహెచ్‌సి సిబ్బంది వెంటనే ప్రాధమిక చికిత్స అందించి ఇంటికి పంపారు.

## అస్తవ్యస్త ఓటర్ల జాబితాలతో ఓటర్ల అగచాట్లు

**గుంటూరు కల్చరల్,మే 13,ప్రభాతవార్త**

అస్తవ్యస్త ఓటర్ల జాబితాలతో నగరంలోని ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఒకే ఇంట్లో ఉంటున్న వృద్ధ దంపతులు దూరప్రాంతాల్లో ఉన్న వేర్వేరు బూత్‌లకు వెళ్ళి ఓటేయ్యవలసి వచ్చిందని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.స్థానిక ఎస్‌విఎన్ కాలనీ ఎక్స్‌టెన్షన్‌లో ఉన్న వైష్ణవీనగర్ 5వ లైన్‌లో ఉంటున్న 90ఏళ్ళ వీరారెడ్డి అనే ఓటరుకు చిన్మయస్కూల్లోని 6వ నెంబర్ బూత్‌లో ఓట్‌నెం.687 ఉండగా ఆయన భార్య 84ఏళ్ళ మల్లీశ్వరీ అనే ఓటరుకు జేకెసి కళాశాల్లోని పోలింగ్ కేంద్రంలో బూత్ నెం.2 లో 779గా నమోదైందని అవగాహన సంస్థ పరిశీలనలో వెల్లడైంది.చాలామంది అత్యుత్సాహంతో రెండు చోట్ల ఓటువేసిగర్వంగా చెప్పుకునే పరిస్థితి గుంటూరుఓటర్లదని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.

## 15నుంచి భావదేవుని బ్రహ్మోత్సవాలు

**పొన్నూరు, మే 13,(ప్రభాతవార్త):**



ఈ నెల 15వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నవాహ్నికముగా శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ మండెపూడి పానకాలరావు తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను సోమవారం తన కార్యాలయంలో వివరించారు. 15వ తేదీ రాత్రి విష్వక్సేనపూజ, పుణ్యాహము, మృత్యుంగ్రహణము, ధ్వజారోహణముతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ప్రతి రోజు ఉదయం తిరుమంజనోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలలో పాల్గొనదలచినవారు రూ.1116లు చెల్లించి రశీదు పొందాలన్నారు. ప్రతి రోజు రాత్రి స్వామివారు ఉభయదేవేరిలతో వివిధ వాహనాలపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిస్తారు. 16వ తేదీ శేష వాహనము, 17వ తేదీ హంసవానము, 18న హనుమద్వాహనము, 19న సింహ వాహనము, 20వ తేదీన రాజాధిరాజవాహనము, 21న పొన్నవృక్షవాహనము, 22న గజవాహనము, రాత్రి 12గంటలకు స్వామివారి కళ్యాణోత్సవం జరుగుతాయన్నారు. 23న ఉదయం గరుడవాహనం, 12గంటలకు బ్రాహ్మణ సమారాధన కార్యక్రమం జరుగుతాయన్నారు. 23న రథోత్సవం, 24న వసంతోత్సవం, ధ్వజారోహణము, హయవాహన సేవలు జరుగుతాయన్నారు. 25న తెప్పోత్సవము, 27వ తేదీ వరకు స్వామివారి ఏకాంత సేవలు జరుగుతాయన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే వాహన సేవల్లో పాల్గొనే దాతలు ముందుగా రూ.1116లు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు అభ్యర్థులు

**పొన్నూరు, మే 13,(ప్రభాతవార్త):**





సాధారణ ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్‌లో పలువురు అభ్యర్థులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య పట్టణంలోని ఎరుకలవాడ మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల బూత్ నెం:215లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. కిలారి సతీమణి లక్ష్మి సరస్వతి కూడా అదే పోలింగ్ స్టేషన్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంబటి



మురళీకృష్ణ తన స్వగ్రామమైన మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలోని 154వ పోలింగ్ స్టేషన్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, తన సతీమణి జ్యోతిర్మయి, కుమార్తెలతో కలిసి తన స్వగ్రామమైన చింతలపూడి 251పోలింగ్ స్టేషన్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## టిడిపి అభ్యర్థి అనగాని వైసిపి కార్యకర్తలపై దాడి

**రేపల్లె, మే 13, ప్రభాతవార్త :**



రెండుసార్లు శాసనసభ్యులుగా రేపల్లె నియోజకవర్గంలో ఎన్నికైన అనగాని సత్యప్రసాద్ వైసిపి కార్యకర్తలపై దాడులకు పాల్పడటం సిగ్గుచేటని పట్టణ వైసిపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు. సోమవారం సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో కావూరు, బేతపూడి, పేటేరు, రేపల్లె కొన్ని బూతుల వద్ద చిన్న చిన్న ఘర్షణలు జరిగినప్పటికీ శాసనసభ్యులు, టిడిపి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ తన సోదరుడు అనగాని శివ ప్రసాద్ టిడిపి కార్యకర్తలతో కలిసి పట్టణంలో మద్రాసు టి స్టాల్‌వద్ద మధ్యాహ్న సమయంలో కారులో వచ్చి తొలుత చిత్రాల ఓబేదు అనే వ్యక్తిని కారు దిగిన వెంటనే కొట్టి వెళ్ళిపోయారు. అరగంట తర్వాత మరలా అనగాని సత్యప్రసాద్ తన సోదరుడు అనగాని శివ ప్రసాద్ టిడిపి కార్యకర్తలతో మరలా వచ్చి ఓపెన్ థియేటర్ ఎదురుగా ఉన్న రహదారిలో రాజుపాల్ అనే వైసిపి కార్యకర్తను వారివురు కొట్టడంతో అనగాని అనుచర గణం రాజుపాల్‌ను కిందపడేసి కాళ్ళతో విపరీతంగా కొట్టారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో యలమనేని కిశోర్ అనే వ్యక్తిని పట్టణానికి చెందిన టిడిపి నాయకులు షేక్‌ముజీబ్ కాలుతో తన్నాడు. ముగ్గురు బాధితులు రేపల్లె డిఎస్పీ మురళీకృష్ణకు ఫిర్యాదు చేశారు. బాధితులను చికిత్స కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.వైద్యశాలకు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు తన అనుచరులతో వైద్యశాలకు వచ్చి డాక్టర్లతో మాట్లాడి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మురళీకృష్ణ కేసు నమోదు చేయగా సి.ఐ నజీర్‌బేగ్ కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేశారు.

## చైతన్యవంతులై ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు

**తెనాలి, మే 13 (ప్రభాతవార్త) :**



సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కార్యచరణ తెనాలి నియోజకవర్గంలో 273పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ఉదయం 7గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ క్రమంలో పట్టణంలోని పరిసర గ్రామాల్లోను ఉదయం 7గంటలకే ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మధ్యాహ్నం 1గంట వరకు గ్రీష్మ తాపంతో ఓటర్లు ఇబ్బంది పడినా ఆ తరువాత కురిసిన వర్షం కారణంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. అయితే ఈ క్రమంలో ఓటర్లు మరింత చైతన్య వంతులై పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద సంఖ్యలో బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం గమనార్హం. ప్రతి పోలింగ్ బూత్‌లోను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీసు సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్న



నేపథ్యంలో గతం కంటే భిన్నంగా పోలింగ్ శాతం పెరిగిందనే చెప్పాలి. సాయంత్రం 6గంటల లోపుగా చాలా చోట్ల పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు పెద్ద ఎత్తున బారులు తీరి ఉండటంతో వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడాకి రాత్రి 8గంటల వరకు పోలింగ్ సరళి కొనసాగింది. పెరిగిన పోలింగ్ సరళిని బట్టి వారు వన్‌సైడ్ అని కొందరు, కూటమికే అవకాశాలు మెండుగా ఉంటాయని కొందరు, ఆయా కూడళ్ళలో చర్చించుకోవడం గమనార్హం.





# చెదురుమదురు సంఘటనల మినహా పోలింగ్ ప్రశాంతం

- మొరాయించిన ఈవిఎంలు
- భారీగా నమోదైన పోలింగ్ శాతం
- ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్
- పోలింగ్ సరళిని పర్యవేక్షించిన రిటర్నింగ్ అధికారి












**పొన్నూరు, మే 13,ప్రభాతవార్త**

పొన్నూరు నియోజకవర్గంలో సాధారణ ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్ కొన్ని చెదురు మదురు సంఘటనల మినహా ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7గంటలకు ప్రారంభం కావాల్సిన పోలింగ్ కొన్ని అనివార్య కారణాల వల్ల కొన్ని పోలింగ్ బూత్‌ల్లో కొంత ఆలస్యంగా ప్రారంభమైంది. నియోజకవర్గంలోని 264పోలింగ్ స్టేషన్‌లలో పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేసి, అందుకు సంబంధించిన సిబ్బందిని ముందు రోజే ఆయా పోలింగ్ స్టేషన్‌లకు చేర్చడం జరిగింది. అయితే పోలింగ్ సిబ్బంది అవగాహనా రాహిత్యం,నిర్లక్ష్యం కారణంగా అక్కడక్కడ ఈవిఎంలు మొరాయించడం....వాటిని సరి చేసేందుకు వారికి అవగాహన లేకపోవడంతో కొన్ని ఇబ్బందులు తప్పలేదనే చెప్పాలి. పిఓలకు, ఎపిఓలకు రెండు పర్యాయాలు శిక్షణా తరగతులు నిర్వహించినప్పటికీ మాస్టర్ ట్రైనీలు చెప్పే సూచనలను, సలహాలను సక్రమంగా పాటించకపోవడం.....వారికి ఇచ్చిన హ్యాండ్‌బుక్స్‌ను సక్రమంగా చదవకపోవడంతోపాటు.....సిబ్బంది అంతా మాకు తెలుసు అనే ఓవర్ కాన్ఫడెన్స్‌తో కొంత ఇబ్బంది పడాల్సి వచ్చింది. రిటర్నింగ్ అధికారి అనంత లక్ష్మీ కుమారి తన కార్యాలయంలో నుంచి ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు ఇస్తూ ఎక్కడైనా ఈవిఎంలలో సాంకేతిక లోపాలు తలెత్తితే తక్షణమే బెల్ ఇంజనీర్లను సంఘటనా స్థలాలకు పంపి సమస్య పరిష్కరించారు. కొన్ని పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో అదనపు సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు పంపి పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమయ్యాక 182,183,23, 139,9, తదితర బూత్‌లలో సాంకేతిక లోపంతో కొంతసేపు పోలింగ్‌కు అంతరాయం కలిగింది. ఉదయం మందకొడిగా సాగినప్పటికీ మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత పోలింగ్ శాతం పెరిగింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు కూడా పోలింగ్ శాతం 37.03శాతంగా మాత్రమే నమోదైంది. ఒంటి గంట తర్వాత పగటి ఉష్ణోగ్రతలు తగ్గడం, ఆకాశం మేఘావృతం కావడంతో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ స్టేషన్లకు క్యూ కట్టారు. నియోజకవర్గంలో అక్కడక్కడ టిడిపి, వైకాపా నాయకులు,కార్యకర్తల మధ్య చిన్నపాటి వాగ్వివాదాలు జరిగాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఆయా సంఘటనా స్థలాలకు వెళ్ళి సమస్యలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయానికి అందిన సమాచారం మేరకు నియోజకవర్గంలో 76.30శాతంగా నమోదైంది. ఇప్పటి వరకు 2,27,135మంది ఓటర్లకు గాను 1,73,306మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలుస్తుంది. ఇంకా ఓటర్లు క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. కొన్ని పోలింగ్ కేంద్రాలలో అసెంబ్లీ, పార్లమెంట్‌లకు సంబంధించిన సమాచారం లేకపోవడంతో ఏ ఓటు ఎక్కడ వేయాలో తెలియక ఓటర్లు తికమక పడ్డారు. ఈసారి ఎన్నికలు పగడ్బందీగా జరగలేదని, పోలీసులు ఎక్కడా ఎవరిని నిలువరించిన దాఖలాలు లేవని చెప్తున్నారు. గతంలో వున్నటువంటి ఆంక్షలు ఏమీ ఈసారి లేకపోవడంతో పోలింగ్ కేంద్రాలకు ఎవరు వస్తున్నారో...? ఎవరు పోతున్నారో...కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందని పలువురు ఓటర్లు చెప్పుకొంటున్నారు. పోలింగ్ శాతం పెరగడంతో ఇరు పార్టీల నాయకులు తమకే మేలు చేస్తుందని చెప్పుకొంటున్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతోనే పెద్ద ఎత్తున పోలింగ్ శాతం పెరిగిందని టిడిపి వారు అంటుంటే....కాదు...కాదు...ప్రభుత్వం చేసిన మంచి పనుల వల్లే ప్రభుత్వానికి మద్దతుగా పోలింగ్ శాతం పెరిగిందని వైకాపా నాయకులు చెప్తున్నారు. ఏది ఏమైనా ఎవరి భవితవ్యం తేలాలన్నా వచ్చే నెల 4వ తేదీ దాక ఆగక తప్పదు.

# చిలకలూరిపేట నియోజకవర్గంలో సుమారు 87శాతం భారీ పోలింగ్









- ఉదయం 6గంటలకు పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరిన ప్రజలు
- మద్దిరాల, పట్టణంలోని శారదా హైస్కూల్, పలు గ్రామాలలో సాయంత్రం 6గంటల తరువాత కూడా ఓటు వేయడానికి క్యూలో ఉన్న ఓటర్లు

**చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త:**

నియోజకవర్గ పరిధిలోని పట్టణం, 3 మండలాలలో సోమవారం జరిగిన ఎన్నికలలో భారీ ఎత్తున పోలింగ్ జరిగింది. పట్టణంతో పాటు మండలాలలో ఓటు వేయడానికి ఉదయం 6గంటలకే ప్రజలు బారులు తీరారు. కాగా పట్టణంలోని 180,181 పోలింగ్ బూత్‌లలో ఉదయం 7గంటలనుంచే 7.45 వరకు ఈవియంలు మోరాయించడంతో పోలింగ్ నిలిచిపోయింది. అనంతరం సాంకేతిక నిపుణులు వాటిని సరిచేయడంతో అవి పనిచేయడంతో తిరిగి పోలింగ్‌ను కొనసాగించారు. కానీ అప్పటికే షుమారు 300మంది క్యూలైన్లో ఉండటం, ఈవియంలు మోరాయించడంతో వారంతా తీవ్ర అసహనానికి, అసౌకర్యానికి గురయ్యారు. అదేవిధంగా 27వ వార్డు రాగన్నపాలెంతోపాటు మరికొన్ని చోట్ల ఈవియంలు షుమారు అరగంటనుండి ముప్పావుగంట వరకు పనిచేయకపోవడంతో క్యూలైన్లో ఉన్న ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నియోజకవర్గం మొత్తం మీద పోలింగ్ ముగిసే సమయానికి షుమారు 87శాతం ఓట్లు పోలయ్యాయి. కొన్ని గ్రామాలలోని పోలింగ్ బూత్‌లలో కేవలం ఒక కానిస్టేబుల్ మాత్రమే నియమించారు. నాదెండ్ల మండలం బుక్కాపురం గ్రామంలో మండల ఎస్ఐ బలరామిరెడ్డి అధికార పార్టీ వైపు ఏకపక్షంగా వ్యవహరించడం, అక్కడ టిడిపి కార్యకర్తను తీవ్రంగా కొట్టడంతో అక్కడ తీవ్రస్థాయిలో ఉద్రిక్తత ఏర్పడింది. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లెల రాజేష్‌నాయుడు అక్కడకు వెళ్లి ఎస్ఐ ప్రవర్తన పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. టిడిపి కార్యకర్తల పట్ల అండగా ఉండి పోలింగ్‌ను సజావుగా నడిచేదానికి కృషిచేశారు. అక్కడ ఘర్షణ జరిగిందన్న విషయం తెలుసుకొని ఆ మండలానికి కేటాయించిన డిఎస్‌పి, ఇతర అధికారులు బుక్కాపురం వచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఏకపక్షంగా వ్యవహరించిన ఎస్ఐ బలరామిరెడ్డిపై ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేస్తున్నట్లు రాజేష్‌నాయుడు తెలిపారు. అదేవిధంగా మద్దిరాల గ్రామంలో కూడా గతంలో విశాలమైన పాఠశాలలో పోలింగ్ బూత్ ఉండేది. కాగా ఈసారి ఆ పోలింగ్ బూత్‌ను గ్రామంలో ఉన్న చిన్న ఉర్దు పాఠశాలలోకి మార్చడం జరిగింది.ఈ కారణంగా అక్కడ సోమవారం జరిగిన ఎన్నికలలో ఓటుహక్కును వినియోగించుకోవడానికి గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. సాయంత్రం 6 గంటలకు కూడా క్యూలైన్లో 250మంది ఓటు వేయడానికి ఉన్నారు. కానీ బూత్‌లో ఉన్న ఎన్నికల అధికారులు పోలింగ్ బూత్ లోపల ఉన్నవారికే అవకాశం కల్పిస్తామని చెప్పడంతో దీనిపై కూడా తీవ్రస్థాయిలో ఆ గ్రామంలో ఘర్షణజరిగే అవకాశం ఉండటంతో ఈ విషయాన్ని ఆర్ఓదృష్టికి కూటమి అభ్యర్ది ప్రత్తిపాటి తీసుకొనివెళ్లారు. ఆసమస్యను పరిశీలించడానికి ప్రత్యేక అధికారిని ఆ గ్రామానికి ఆర్ఓ పంపించారు.

## నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు...

**నందిగామ మే 13 ప్రభాతవార్త**



నందిగామ నియోజకవర్గం 83 (ఎస్సీ) నియోజకవర్గంలో ఉదయం నుంచి ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో ఉన్న 222 పోలింగ్ బూత్‌లలో పెద్ద ఎత్తున ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఉదయం వాతావరణం చల్లబడి మేఘావృత్తంగా ఉండటంతో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలివచ్చారు. రెండు మూడు చోట్లా ఈఎంలు మురాయించినప్పటికీ ఎన్నికల అధికారులు తక్షణమే స్పందదించి సరి చేయడంతో ఇలాంటి ఇబ్బందులు లేకుండ పోలింగ్ నడిచింది. పోలింగ్ బూతులలో గంటల కొలది ఓపిగ్గా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నందిగామ శాసనసభ్యులు మరియు వైఎస్ఆర్సీపి అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు నియోజకర్గ పరిధిలోని చందర్లపాడు లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఉమ్మడి కూటమి తెలుగుదేశం అభ్యర్థి మాజీ



శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తన కుటుంబ సభ్యులతో కలిసి నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ నందిగామ కంచికచర్ల లోని పోలింగ్ బూతులలో పర్యటించి ఓటింగ్ సనళిని పరిశీలించారు. అలాగే ఎన్నికల అధికారులు పోలింగ్ బూతులు వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పోలింగ్ బూత్‌ల వద్దకు ఓటర్లను కానీ ఏజెంట్ గాని సెల్ఫోన్లను తీసుకుని రానివ్వలేదు. పట్నంలోని ఎం జి హెచ్ స్కూల్ వద్ద స్వల్ప ఉద్రిక్తత ఏర్పడినప్పటికి నందిగామ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఎలాంటి వివాదాలు జరగకుండా చేయగలిగారు. అలాగే పట్టణ పరిధిలోని 20 వార్డుల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. అలాగే నందిగామ నియోజకవర్గంలో సాయంత్రం ఐదు గంటల వరకు 70.18 శాతం ప్రకటించారు. సాయంత్రం 6:00 వరకు పోలింగ్ కొనసాగుతోంది. అయితే ఉదయం చల్లబడిన వాతావరణం మధ్యాహ్నం నుంచి భానుడు తన ప్రతాపం చూపడంతో పోలింగ్ మందుకుడిగా కొనసాగింది. అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుండి తిరిగి మళ్లీ పోలింగ్ బూత్ ల వద్ద భారీ క్యూ లైన్లు కనిపిస్తున్నాయి. పోలింగ్ బూత్‌ల ఆవరణలోని ఓటర్లు సాయంత్రం 6 గంటలకు వరకు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంది. కానీ ఆరు గంటల తర్వాత కూడా లోపల ఉన్న ఓటర్లతో పోలింగ్ సిబ్బంది ఓట్లు వేయించ సాగారు.

## రేపల్లె నియోజకవర్గంలో 74.14శాతం పోలింగ్

**రేపల్లె, మే 13, ప్రభాతవార్త :**



రేపల్లె నియోజకవర్గంలో సాయంత్రం 6 గంటలకు 74.14శాతం పోలైన్నట్లు ఆర్వో హేలా షారోన్ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో 2,27,232 ఓట్లు ఉండగా వీటిలో 1,68,469 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పురుషులకన్న స్త్రీలే అధికశాతం ఓట్లు వేశారన్నారు. స్త్రీలు 87,431 మంది ఓటుహక్కు వినియోగించుకోగా, పురుషులు 81,035 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ట్రాన్‌జెండర్ ముగ్గురు ఓటుహక్కు వినియోగించుకున్నారు. కొన్ని పోలింగ్ బూతుల వద్ద 6 గంటల తర్వాత కూడా ఓటర్లు క్యూలైనులో ఉండటం వలన పోలింగ్ కొనసాగుతుందని ఆమె తెలియచేశారు. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలియచేశారు.

## నరసరావుపేట నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

**నరసరావుపేట, మే 13 ప్రభాతవార్త**






నరసరావుపేట నియోజకవర్గంలో పలువురు ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటు ప్రాధాన్యతను తెలియజేస్తూ కుటుంబసభ్యులతో పాటు పోలింగ్ బూత్‌లకు చేరుకొని ఓటును వేశారు. ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలో ఉన్న అధికార వైకాపాకు చెందిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆయన సతీమణితో పాటు కుటుంబసభ్యులు తమ ఓటును 82వ పోలింగ్ బూత్‌లో వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా తమ విజయంపై ఎలాంటి సందేహం లేదని తెలియజేశారు. అదే విధంగా తెలుగుదేశంపార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, వారి









కుటుంబసభ్యులు ఓటుహక్కును స్థానికంగా వినియోగించుకున్నారు. వైకాపా ఎం.పి.అభ్యర్థి డాక్టర్ అనీల్‌కుమార్ యాదవ్, టిడిపి ఎం.పి. అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా ప్రముఖ వైద్యులు ఓటుహక్కును వినియోగించుకొని ఓటర్లకు సందేశం ఇచ్చారు. మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి స్థానిక ఎన్‌జిఓహోంలోని పోలింగ్ బూత్‌లో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయ ప్రముఖులతో పాటు పలువురు వైద్యులు, వాణిజ్యవేత్తలు ఓటుహక్కు వినియోగంలో ముందున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పర్యవేక్షణ అధికారి నరేంద్రసింగ్ బాలి

వీరులపాడు మే 13 ప్రభాతవార్త: మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించాన ఎన్నికల పర్యవేక్షణ అధికారి నరేంద్ర సింగ్ బాలి.ఎన్నికలు సజావుగా జరిగినందుకు, ఎన్నికలను నిర్వహించిన సిబ్బందిని నరేంద్ర సింగ్ బాలి అభినందించారు. పోలిస్ సిబ్బందిని రెవెన్యూ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఓటింగ్ సరళిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

14-5pg8exHMNWJQE.qxd:14-5pg8exHMNWJQE.qxd 01/01/01 8:12 AM Page 1





సోమవారం హైదరాబాద్‌లో ఓటేసి సిరాగుర్తును చూపిస్తున్న చిరంజీవి దంపతులు, మోహన్‌బాబు, రామ్‌చరణ్, అల్లుఅర్జున్, ఎన్టీఆర్, రాజమౌళి దంపతులు

# ఓటు వేసిన సినీ ప్రముఖులు

## ఓటు హక్కు కాదు, బాధ్యత అని వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** తెలంగాణలో జరుగుతున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్‌లో పలువురు సినీ ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం జరిగిన పోలింగ్‌లో సినీ నటులు, దర్శకులు, నిర్మాతలు, ఇతర విభాగాలకు చెందిన వారు తమ కుటుంబాలతో కలిసి వచ్చి ఓటు వేశారు. ఇందులో భాగంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఆయనతో పాటు, సతీమణి సురేఖ, కుమార్తె సష్మిత కూడా ఓటు వేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకొచ్చి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఓటు మన హక్కే కాదన్న చిరంజీవి అది మన అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు వచ్చి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఫిల్మ్‌నగర్‌లోని పోలింగ్ కేంద్రంలో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ఓటు వేశారు. దేశ ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియను విజయవంతం చేయాని సూచించారు. సికింద్రాబాద్‌లోని పద్మారావునగర్ వాకర్స్ టౌన్ హాల్‌లో దర్శకుడు కమ్ముల శేఖర్ కుటుంబ సమేతంగా వచ్చి ఓటు వేశారు. ప్రతీ పౌరుడు బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. నానక్‌రామ్‌గూడలో హీరో నరేష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జూబ్లీహిల్స్ ఓబులరెడ్డి పాఠశాలలో నటుడు జూనియర్ ఎన్టీ రామారావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో సినీ దర్శకులు రాఘవేంద్రరావవు, సినీ నటుడు మంచు మనోజ్ ఓటు వేశారు. అలాగే మంచు మోహన్‌బాబు, మంచు విష్ణువర్ధన్, నటుడు నాగచైతన్య, దర్శకులు ఎస్ఎస్ రాజమౌళి దంపతులు, దర్శకుడు తేజా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎపి, ఒడిశాలోనూ ఘర్షణలు, ఉద్రిక్తత

## బెంగాల్‌లో బిజెపి అభ్యర్థి కాన్వాయ్‌పై రాళ్లదాడి

పలుచోట్ల మొరాయించిన ఇవిఎంలు

పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి రానీయని అల్లరిమూకలు

సాయంత్రం ఐదు గంటల సమయానికి 62.31% పోలింగ్



శ్రీనగర్‌లో సోమవారం ఓటేసేందుకు బారులు తీరిన ప్రజలు

# నాలుగో విడత హింసాత్మకం

**న్యూఢిల్లీ, మే 13:** సార్వత్రిక ఎన్నికల్లో నాలుగో విడత జరిగిన 96 నియోజకవర్గాల్లో సాయంత్రం ఐదు గంటల సమయానికి 62.31శాతం పోలింగ్‌నమోదయింది. పదిరాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 96 నియోజకవర్గాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశాలోని కొన్ని నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్‌లో అక్కడక్కడా ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇవిఎంలను ఎత్తుకెళ్లడం, కొన్ని చోట్ల ఇవిఎంలు మొరాయించడం, రాజకీయ పార్టీల కార్యకర్తలు గ్రామాల్లో పరస్పరం దాడులకు దిగడం వంటి సంఘటనలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలోనే ఎక్కువ హింసాత్మక ఘటనలు జరిగాయి. ఎన్నికల సంఘం వివరాలప్రకారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతానికి 62.31శాతం పోలింగ్‌జరిగిందని తేలింది. జమ్ముకాశ్మీర్‌లో అతితక్కువ ఓటింగ్ నమోదయింది. 35.75శాతం మాత్రమే ఉన్నాయి. పశ్చిమబెంగాల్‌లో అత్యధికంగా అంటే 75.66శాతం పోలింగ్ జరిగింది. ఇతర రాష్ట్రాలపరంగా ఆంధ్రప్రదేశ్‌లో సాయంత్రం ఐదు గంటలప్రాంతానికి 68.04 శాతం, బీహార్‌లో 54.14 శాతం, జార్ఖండ్‌లో 63.14శాతం, మధ్యప్రదేశ్‌లో 68.01శాతం, మహారాష్ట్రలో 52.49శాతం, ఒడిశాలో 62.96శాతం, తెలంగాణలో 61.16శాతం, ఉత్తరప్రదేశ్‌లో 56.35శాతం చొప్పున నమోదయ్యాయి. హైదరాబాద్‌లో బిజెపి అభ్యర్థి మాధవీలత ఓటర్ల స్లిప్పులను తనిఖీచేయడం, వారిని బురఖాలు తీయాలని ఒత్తిడిచేయడంతో రిటర్నింగ్ అధికారి ఆమెపై కేసునమోదుచేయాలని ఆదేశించారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే టిడిపి వైఎస్సార్పీఈ పరసంర దాడులకు దిగాయి. పల్నాడు, కడప, అన్నమయ్య, చిత్తూరు, కోనసీమ వంటి జిల్లాల్లో ఈ సంఘటనలు జరిగాయి. వేమూరు,దర్శి, ఇచ్ఛాపురం, కుప్పం, మాచెర్ల, మార్కాపురం, పాలకొండ, పెదకూరపాడు నియోజకవర్గాల్లో భారీ స్థాయిలో అల్లర్లు జరిగాయి. తెనాలి ఎమ్మెల్యే శివకుమార్ ఓటరుపై చేయిచేసుకోవడంతో కేసునమోదుచేసి పోలింగ్‌ముగిసేంతవరకూ గృహనిర్బంధంలో ఉంచాలని ఆదేశాల జారీ అయ్యాయి. రైల్వే కోడూరులో దళవాయిపల్లిగ్రామంలో ఇవిఎంను ధ్వంసంచేసారు. ఇదేవిధంగా ఆంధ్రలో పలుచోట్ల హింసాత్మక సంఘటనలకు దారితీసాయి. ఉత్తరప్రదేశ్‌లలో కొన్ని చోట్ల పోలింగ్‌ను బహిషనకరించారు. షాజహాన్‌పూర్‌లోని కొన్ని గ్రామాల్లో రోడ్లసౌకర్యంలేదని, అభివృద్ధిలేదని నిరసన తెలుపుతూ పోలింగ్‌బహిష్కరించారు. పశ్చిమబెంగాల్‌లోని ఎనిమిది నియోజకవర్గాల్లో అల్లర్లు జరిగాయి. టిఎంసి బిజెపి అభ్యర్థుల మద్దతుదారులు పలుచోట్ల ఘర్షణలకు దిగారు. బీర్‌భుమ్, బర్ధమాన్ దుర్గాపూర్ లోక్‌సభస్థానాలపరిధిలో భారీ ఎత్తున అల్లర్లు జరిగాయి. బిజెపి అభ్యర్థి దిలీప్‌ఘోష్ కాన్వాయ్‌పై రాళ్లదాడిజరిగింది. ఎన్నికల సంఘం ఇక్కడ 1088 ఫిర్యాదులు వచ్చాయని, ఇవిఎంల పనిచేయకపోవడం ఏజెంట్లను బూత్‌ల్లోకి రానీయకపోవడం వంటి ఫిర్యాదులువచ్చినట్లు ఎన్నికలసంఘంప్రకటించింది. బర్ధమాన్ దుర్గాపూర్ అభ్యర్థి దిలీప్‌ఘోష్ కాన్వాయ్‌పై రెండుచోట్ల రాళ్లదాడిజరిగింది. బీర్‌భుమ్ పరిధిలోకి వచ్చే నానూర్‌లో బిజెపి కార్యకర్తలు టిఎంసి కేడర్‌తో ఘర్షణకు దిగారు. పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి రానీయడంలేదని వాదులాట జరిగింది. కృష్ణనగర్ నియోజకవర్గంలోని చాప్రా ప్రాంతంలో బిజెపి కార్యకర్తలు టిఎంసి మద్దతుదారులను దాడిచేసి కొట్టినట్లు ఫిర్యాదులు వచ్చాయి. బిజెపి అభ్యర్థి అమృతారాయ్ ఇద్దరు గాయాలయిన వ్యక్తులను చాప్రా పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి ఫిర్యాదుచేసారు. టిఎంసి, బిజెపి, కాంగ్రెస్ సిపిఐఎం కూటమి వేరువేరుగా ఫిర్యాదులు చేసాయి. ఓటర్లను భయపెట్టి భౌతిక దాడులకు దిగి ఏజెంట్లను రానీయకుండాచేసారని పలుచోట్ల ఫిర్యాదులుచేసుకున్నారు.

ఒడిశాలో కూడా అనేక చోట్ల ఇవిఎంలు మొరాయించాయి. 65 బ్యాలట్ యూనిట్లు 83 కంట్రోల్ యూనిట్లు, 110 వివిపాట్‌లను మార్చినట్లు ఎనినకల అధికారులు తెలిపారు. ఒడిశాలో విధినిర్వహణలో అలక్ష్యం ప్రదర్శించినందుకుగాను ఇద్దరు పోలింగ్ సిబ్బందిని ఎన్నికల సంఘం సస్పెండ్‌చేసింది. జార్ఖండ్‌లో సెక్యూరిటీ దళాలు మావోయిస్టుల కట్టడిని భగ్నంచేసాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌లకు రాకుండా అడ్డుకుంటున్నారన్న వార్తలతోఅప్రమత్తం అయ్యారు. సోనాపి, మోరాంగ్‌పొంగా ప్రాంతాల్లో వెస్ట్ సింఘ్‌భుమ్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో మావోయిస్టుల అలికిడి సమాచారంరావడంతో రక్షణ దళాలు అప్రమత్తం అయ్యాయి. జమ్ముకాశ్మీర్‌లో ఓటింగ్‌ప్రశాతంగంగాముగిసింది. అబ్దుల్లా కుటుంబీకులు మొత్తం శ్రీనగర్ నియోజకవర్గంలో ఓటువేసారు. నాలుగో విడతలో తెలంగాణలో 17, ఆంధ్రప్రదేశ్‌లో 25, ఉత్తరప్రదేశ్ 13, బీహార్ ఐదు, జార్ఖండ్ నాలుగు, మధ్యప్రదేశ్ ఎనిమిది, మహారాష్ట్రలో 11, ఒడిశాలో నాలుగు, పశ్చిమబెంగాల్‌లో ఎనిమిది, జమ్ముకాశ్మీర్‌లో ఒకస్థానంలో ఎన్నికలు జరిగాయి. నాలుగు విడతలు పూర్తయ్యేసరికి మొత్తం 379 స్థానాల్లో పోలింగ్ పూర్తి అయింది. మిగిలిన స్థానాలకు ఈనెల 29, 25, జూన్ ఒకటి తేదీల్లో పోలింగ్ జరుగుతుంది. మొదటి మూడుదశల్లో పోలింగ్‌శాతం తొలతి విడత 66.14శాతం, రెండో విడత 66.71శాతం, మూడో విడత 65.68శాతం చొప్పుననమోదయింది.



## దేశ భవితకు భరోసానిచ్చేది ఓటు హక్కు

### టిఎస్ఆర్టీసీ ఎండి సజ్జన్నార్



**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగం కుల మత వర్గాలకు అతీతంగా ప్రతీ ఒక్కరికీ సమానంగా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించిందని టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సోమవారం ఆయన హైదరాబాద్ చిరాక్ పబ్లిక్ స్కూల్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవితకు భరోసానిచ్చే ఓటును నిస్వార్థంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకుని సమర్థ నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతీ పౌరుడు ఓటు వేయడాన్ని సామాజిక బాధ్యతగా గుర్తించి ఎన్నికల పోలింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలనీ, ముందు ఓటు వేసిన తరువాతనే ఇతర పనులు చూసుకోవాలని చెప్పారు. కాగా, ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూళ్లకు వెళ్లే వారి కోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందన్నారు. తిరుగు ప్రయాణంలోనూ అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా సజ్జన్నార్ వెల్లడించారు.

## హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవిలతపై కేసు

**మలక్‌పేట, మే 13 ప్రభాతవార్త :** హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవిలతపై కేసు నమోదు అయిన సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సైదాబాద్ డివిజన్ అస్మాన్‌ఘడ్‌లోని హోలీ మదర్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెం. 64 కేంద్రానికి హైదరాబాద్ పార్లమెంట్ నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవిలత విచ్చేసి పోలింగ్ బూత్‌లో ఓటు వేయడానికి వచ్చిన మైనార్టీ మహిళ నిఖాబ్‌ను తీయమని చెప్పడంతో బిఎల్ఓ అభ్యంతరం వ్యక్తం చేస్తూ మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవిలతపై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. క్రైం నెంబర్ 186/2024, అండర్ సెక్షన్ 186, 171(సి), 505(1)(సి) ఐపిసి సెక్షన్ 132 ఆఫ్ ఆర్‌పి యాక్ట్ క్రింద కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

## తమ ఓటు తమకు వేసుకోలేకపోయారు..

### హైదరాబాద్‌లో మాధవీలత, అక్బరుద్దీన్ ఒవైసీ

### మల్కాజ్‌గిరిలో సునీత... చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్

**హైదరాబాద్, మే13,ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల్లో ఎంపి అభ్యర్థులకు విచిత్ర పరిస్థితి నెలకొంది. తమ ఓటు తమకు వేసుకోలేకపోయారు. దీనికి కారణం వేరే నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉండటమే. హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి బిజెపి తరపున అభ్యర్థిగా పోటీ చేసిన మాధవీలత తమ సొంత నియోజకవర్గంలో ఓటుహక్కును వినియోగించుకోలేకపోయారు. మాధవీలత ఇళ్లు ఈస్ట్‌మారేడ్‌పల్లిలోని మహేంద్ర హిల్స్‌లో ఉండటమే కారణం. ఇది మల్కాజ్‌గిరి నియోజవకర్గంలోకి వస్తుంది. ఫలితాంగా ఈమె తన ఓటును తనకు వేసుకోలేకపోయారు.

అలాగే హైదరాబాద్ ఎంపి అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ నివాసం రాజేంద్రనగర్ పరిధిలో ఉంది. ఈప్రాంతం చేవెళ్ల నియోజకవర్గంలోకి వస్తుంది. అక్కడ ఎంఐఎం పార్టీ అభ్యర్థి ఎవరూ బరిలో లేరు. దీంతో తన ఓటు వేరొకరికి వేయాల్సిన పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైంది. ఆమె ఓటు తాండూరు అసెంబ్లీ పరిధిలో ఉంది. ఆప్రాంతం చేవేళ్ల నియోజకవర్గం పరిధిలోకి వస్తున్నందున తన ఓటు తాను వేసుకోకుండా ఇతరులకు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు ఉంది. ఇది మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గంలోకి రావడంతో తన ఓటును వేరే వారికి వేయాల్సిన పరిస్థితి నెలకొంది.



సోమవారం కాగజ్‌నగర్‌లో కాలితో ఓటు వేస్తున్న దివ్యాంగుడు

## కొడంగల్‌లో ఓటు వేసిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

**కొడంగల్,మే 13ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం కొడంగల్ నియోజకవర్గంలోని కొనసాగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.నియోజకరవ్గంలోని మద్దూర్ మండలంలోని పలు పోలింగ్ బూత్‌లలో ఈవీఎంలు మొరాయించగా పోలింగ్‌కు కొద్దిసేపు అంతరాయం ఏర్పడినట్లు సమాచారం. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల దాకా కొనసాగింది.మధ్యాహ్నం 1 గంట వరకు 45శాతం పోలింగ్ కొనసాగగా సాయంత్రం 5 గంటల వరకు 65.54శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అసిస్టేంట్ రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ తెలిపారు.కాగా సీఎం రేవంత్‌రెడ్డి భార్య,కూతురుతో కలిసి హైద్రాబాద్ నుంచి నేరుగా కొడంగల్‌కు చేరుకొని పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర ఉన్నత పాఠశాల 237 పోలింగ్ బూత్‌లో ఓటుహక్కును వినియోగించుకోగా మాజీ ఎమ్మెల్యే పట్నం నపనరేందర్‌రెడ్డి కోస్గీ మండలంలోని మీర్జాపూర్‌లో భార్యతో కలిసి ఓటుహక్కును వినియోగించుకు న్నారు.ఇదిలావుండగా బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి డికె.అరుణమ్మ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.కాగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా పోలింగ్ కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి,సీఐ శ్రీధర్‌రెడ్డి,ఎస్సై భరత్‌రెడ్డిలు ప్రత్యేక పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కొడంగల్ పట్టణానికి చెందిన అశోక్‌కుమార్ కులకర్ణి,శీలాదేవి దంపతుల పెద్ద కుమారుడు కర్నాల్ రవికుమార్ మొదటిసారి కొడంగల్‌లో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.ఆర్మీలో ప్రస్తుతం శ్రీనగర్‌లో కర్నాల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన గతంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకోగా ప్రస్తుతం ఓటు వేసే సమయానికి కొడంగల్‌కు రావడంతో మొదటిసారి ప్రత ్యక్షంగా ఓటుహక్కును వినియోగించుకోవడం సంతోషంగా ఉందన్నారు.



సోమవారం ఓటేసి సిరా గుర్తును చూపుతున్న మంత్రి పొన్నం దంపతులు, మాజీ మంత్రులు కెటిఆర్ దంపతులు, హరీష్‌రావు దంపతులు, ఈటల రాజేందర్ దంపతులు

## దున్నపోతుపై వచ్చి తొలి ఓటువేసిన యువకుడు



**పాట్నా, మే 13:** జీవితంలో తొలి ఓటు వేసిన ఒక యువకుడు ఈ సందర్భం తన జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోఎవాలనివనిఉత్నరీతిలోపోలింగ్‌కేంద్రానికి వెళ్లాడు. దున్నపోతుపై పోలింగ్‌కేంద్రానికిచేరుకుని ఓటు హక్కు వినియోగించుకున్నాడు. బీహార్ రాష్ట్రంలోనిఉజియార్‌పూర్ లోక్‌సభ స్థానంలో ఈఘటన చోటుచేసుకుంది. సమస్తిపూర్‌జిల్లాలోని ఉజియార్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గానికిచెందిన యువకుడికి ఇటీవలే ఓటుహక్కువచ్చింది. దాంతో తన తొలి ఓటు ఎప్పటికీ గుర్తుండిపోవాలని కొత్తగా ఆలోచించాడు. నల్లచొక్కాగ్రేకల్ ప్యాంట్‌ధరించి తనకు ఆకుపచ్చ తలపాగా చుట్టి దున్నపోతుపై పోలింగ కేంద్రానికి వచ్చి ఓటువేసాడు. దున్నపోతు తలకు కూడా ఆకుపచ్చ తలపాగా చుట్టాడు. ఈ విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దానితో నెటిజన్లు పోస్టులు కూడా వెల్లువెత్తించారు.

14-5pg5.qxd:14-5pg5.qxd 01/01/01 7:01 AM Page 1



# కూటమి అధికారంలోకి వస్తే జూన్5న జైలు నుంచి బయటకు..

## ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, మే 13:** సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయమని, కూటమి అధికారంలోకి వస్తుందని, జూన్ ఐదవ తేదీనే తాను తీహార్ జైలునుంచి బయటికి వస్తానని, ఎన్నికల ఫలితాలు వెల్లడి అయినవెంటనే ఎన్డీయే భవిష్యత్తు తేలిపోతుందని ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులు అరెస్టు అయిన కేజ్రీవాల్‌కు తాత్కాలిక బెయిల్ రావడంతో ఢిల్లీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. జూన్ ఒకటవ తేదీ ప్రచారం ముగిసేంతవరకూ బెయిల్ మంజూరు చేసిన కోర్టు ఒకటవ తేదీ తర్వాత లొంగిపోవాల్సి ఉంటుందని వెల్లడించింది. ఒకటవ తేదీ ఏడుదశల ఎన్నికలకు చివరి రోజు అని జూన్4వ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుందని అన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ కౌన్సిలర్ల సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ జైలు కస్టడీలో తనను మానసిక ఒత్తిడికి గురిచేసే ప్రయత్నాలు జరిగాయన్నారు. రెండు సిసిటివి కేమేరాలు తన సెల్‌లో ఏర్పాటు చేసారని, తన ఆహారాన్ని 13 మంది అధికారులు పరిశీలించేవారని, సిసిటివి ఫుటేజిని పిఎంఒకు పంపించేవారని, మోడీజీ తనను పర్యవేక్షించేవారని, మోడీకి తనపై అంత కక్ష ఎందుకో అర్థం కావడంలేదన్నారు. ఆప్ నాయకులను ప్రజలు గౌరవిస్తారని, బిజెపి అంటే ప్రజలకు భయమేనని, మా అభివృద్ధి పనులతో బిజెపికి కూడా భయమేనన్నారు. తాను రెండో తేదీ జైలుకు వెళతానని, ఎన్నికల ఫలితాలను జైలులో నుంచే పరిశీలిస్తానని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే తాను ఐదో తేదీనే బయటకు వచ్చేస్తానని అన్నారు. తన అరెస్టు తర్వాత ఎమ్మెల్యేలు చీలిపోకుండా ఎంతో ఐకమత్యంతో మెలగడంపై వారిని అభినందించారు. చీలిక తెచ్చేందుకు ఎంత ప్రయత్నించినా మా ఎమ్మెల్యేలు మరింత శక్తివంతంగాను ఐక్యంగాను నిలిచారని ఆయన కొనియాడారు.

**సుప్రీంకోర్టులో కేజ్రీవాల్‌కు మరోసారి ఊరట**

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సర్వోన్నత న్యాయస్థానంలో మరోసారి ఊరట లభించింది. మద్యం పాలసీ కేసులో అరెస్టైన ఆయనను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. గత నెలలో కాంతి భాటీ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించడంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. పరిస్థితి తీవ్రంగా ఉంటే ఢిల్లీ లెఫ్టి నెంట్ గవర్నర్ వికె సక్సేనా చర్య తీసుకుంటారని, ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. చట్టపరంగా ఈ పిటిషన్‌కు ఎటువంటి అర్హత లేదని ధర్మాసనం ఉద్ఘాటించింది.

## కేన్సర్ వెంటాడినా స్ట్రెచర్‌పై వచ్చి ఓటువేసిన మహిళ

**పాట్నా, మే 13:** బీహార్‌కు చెందిన సుభద్రాదేవి తన ఓటు హక్కును వినియోగించుకుని పౌరులందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆమె కొన్నాళ్లుగా కేన్సర్‌తో పోరాడుతూ లేవలేని స్థితిలో ఉంది. బీహార్‌లోని దర్భాంగా స్థానిక పాఠశాలలో పోలింగ్ బూత్‌ను ఏర్పాటుచేసారు. చౌగ్మా ప్రాంతానికి చెందిన సుభద్రా దేవి తన ఓటు హక్కు వినియోగించుకోవాలనుకున్నారు. ప్రస్తుతంకేన్సర్‌తో బాధపడుతున్న ఆమె నడవలేని స్థితిలో ఉన్నారు. అయినా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలనే ఆశయంతో కుటుంబ సభ్యుల సహాయంతోస్ట్రెచర్‌పై వచ్చి ఓటు వేసారు. ఆమె కుమారుడు విజయ్‌కుమార్ మిశ్రా మాట్లాడుతూ తన తల్లి చాలా కాలంగా కేన్సర్‌తో బాధపడుతోందని, ఎక్కువ కాలం బతకనని తెలిసినా తన జీవితంలోని చివరి రోజుల్లో కూడా తన కర్తవ్యం మరిచిపోలేదు. ఈ రోజు మా అమ్మ ఓటువేసింది. ఆమె గత కొద్ది రోజులుగా నీరుమాత్రమే తీసుకుంటోంది. తన చివరికోరికగా ఓటు వేయడానికి తీసుకెళ్లమని అడిగిందని, అధికారుల సాయంతో ఆమె ఆశయం నెరవేర్చామని తెలిపారు. ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన అభ్యర్థించారు.

## నిజ్జర్ హత్య కేసులో ఆధారాల్లేవ్: జైశంకర్



**న్యూఢిల్లీ, మే 13:** నిజ్జర్ హత్యకేసుకు సంబంధించి పనికొచ్చే సమాచారం ఏదీ భారత్ చేతికి అందలేదని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తుకు సంబంధించి కెనడా ప్రభుత్వం నాలుగో అరెస్టు చేయడంపై సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో స్పందించారు. నిజ్జర హత్యపై కెనడా నుంచి ఎటువంటి విలువైన సమాచారం అందినా భారత్ కచ్చితంగా దానిపై దర్యాప్తు చేసేదన్నారు. 'అసలు మాకు ఇంత వరకు ఏ సమాచారం అందలేదు. ఆ కేసుకు సంబంధించి గత కొన్ని రోజుల్లో ఏ కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయో నాకు తెలియదు. సాధారణంగా విదేశీయులను అరెస్టు చేస్తే కాన్సులర్ విధానాల్లో భాగంగా ఆ దేశ దౌత్య కార్యాలయానికి సమాచారం అందించాలి. వాస్తవానికి భారత్–కెనడా మధ్య చర్చలు జరిగాయి. మీరు వేర్పాటువాదులు, నేరగాళ్లు, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారని చెప్పాం. వారిలో చాలా మందిని భారత్‌కు అప్పటించాలని కోరాం. మా దౌత్య వేత్తలకు పొంచి ఉన్న ముప్పుపై వారి వదనద పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశాం' అని జైశంకర్ పేర్కొన్నారు. నెహ్రూ వైఖరి కారణంగా చైనాతో తలెత్తిన సరిహద్దు వివాదానికి కాంగ్రెస్ మోడీని నిందిస్తోందని జై శంకర్ పేర్కొన్నారు. 'భారత్ నుంచి 1958–62లో లాక్కొన్న భూమి అని వెల్లడించరు. వారి తప్పు లేదన్నట్లే ఉంటారు. చైనా వైపు నుంచి సవాళ్లున్నాయి. ఆ దేశం ఒప్పందాలను ఉల్లంఘిస్తోంది. సరిహద్దుల్లో భారీగా సైనికులను మోహరించింది. ఓ పక్క కొవిడ్‌ను ఎదుర్కొంటూనే మన దేశం సరిహద్దుల్లో మోహరింపులు జరిపింది. దేశం మన సైన్యానికి మద్దతుగా ఉండాలి. మీ సైనికులను, ప్రజలను తక్కువ చేయడం బాధాకరం' అని వెల్లడించారు. భారత్‌కు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం వచ్చే విషయంపై జై శంకర్ ఆశాభావంగా ఉన్నట్లు వెల్లడించారు. దానిపై చర్చలు ఊపందుకొన్నాయని చెప్పారు. ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలకు ప్రపంచ దేశాలు అనుకూలంగా ఉన్నాయి. భారత అభ్యర్థిత్వానికి మద్దతునిస్తున్నాయని అన్నారు.

## రష్యా రక్షణ మంత్రిని మార్చిన పుతిన్

**మాస్కో, మే 13:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక నిర్ణయం ప్రకటించారు. రక్షణ మంత్రి సెర్గెయి షోయిగును పదవినుంచి తప్పించారు. ఆయనను జాతీయ భద్రతా మండలి కార్యదర్శిగా నియమించారు. షోయిగుస



థానంలో ఆండ్రీ బెలౌసోవ్‌కు రక్షణశాఖ బాధ్యతలు అప్పగించారు. ఐదోసారి అధ్యక్ష పదవిని చేపట్టిన తర్వాత పుతిన్ తీసుకున్న కీలక నిర్ణయం ఇదే మొదటిది. మరోవైపు ఉక్రెయిన్‌తో యుద్ధం ఇంకా కొనసాగుతున్న తరుణంలో ఆయన్ని తొలగించడంప్రాధాన్యత సంతరించుకుంది. పుతిన్‌ప్రమాణ స్వీకారం తర్వాత రష్యా రాజ్యాంగంప్రకారం మంగళవారం కేబినెట్ మొత్తం రాజీనామాచేసింది. ఉక్రెయిన్ ఈశాన్య ప్రాంతంలో రష్యా భూతల దాడులను మరింత తీవ్రంచేసింది. దీనితో వేలాదిమంది పౌరులు ఆప్రాంతాలు ఖాళీచేసి వెళ్లిపోయారు. మరోవైపు ఖర్కీవ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉక్రెయిన్ తమ దళాలను ఉపసంహరించుకుంది. దీనితోగ్రేజోన్‌లోని మరింతభూభాగం రష్యా చేతుల్లోకి వెళ్లింది. ఈ తరుణంలో రక్షణ మంత్రి మార్పు జరగడం గమనార్హం.

# 'పోల్' పదనిసలు



రాయ్‌బరేలి ఎన్నికల సభలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ

## రాయ్‌బరేలితో విడదీయలేని బంధం: రాహుల్

**రాయ్‌బరేలి, మే 13:** గాంధీ కుటుంబం నిరంతరం రాయ్‌బరేలి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం కృషిచేస్తుందని, ప్రధాని మోడీ మాత్రం ఆదాని అంబానిల సంక్షేమానికి పాటుపడతారని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఎద్దేవా చేసారు. నామినేషన్ వేసిన తర్వాత మొట్టమొదటి ఎన్నికల సభలో ఆయన ప్రసంగించారు. రాయ్‌బరేలి ప్రజలతో తన కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని అందుకే తాను స్వయంగా ఇక్కడి నుంచి పోటీచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మోడీ ప్రభుత్వంపై విమర్శలతో ధ్వజమెత్తిన రాహుల్ సుమారు 16 లక్షల కోట్లరూపాయల రుణాలను పారిశ్రామిక వేత్తలకోసం రద్దు చేసారని, ఈ మొత్తం 24 ఏళ్లపాటు ఎంజిఎన్‌రేగా కార్మికులుకు ఇచ్చే ఉపాధి వేతనంతో సమానమని, కేవలం 22నుంచి 25 మంది టాప్ పారిశ్రామికవేత్తల రుణాలను మొత్తంరద్దుచేసి వారి శ్రేయస్సు కోసం మాత్రమే పాటుపడుతున్నారన్నారు. తనబామ్మ ఇందిరాగాంధీ, తన తండ్రి రాజీవ్ గాంధీ, తన తల్లి సోనియా గాంధీలు రాయ్ బరేలి ప్రజల జీవనస్థితిగతులు మెరుగు పరిచేందుకు ఎంతో కృషిచేసారన్నారు. 2004నుంచి తన తల్లి ఈనియోజకవర్గం నుంచి ప్రాంతినిధ్యం వహిస్తున్నారని, అంతకు ముందు మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీలు ప్రాతినిధ్యం వహించారన్నారు. రైతులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను ఫోకస్‌చేయడంలో మీడియా కూడా విఫలం అయిందని కేవలం బడా పారిశ్రామికవేత్తల పెళ్లి వేడుకలను ప్రసారంచేసేందుకే ప్రాధాన్యతనిచ్చాయన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే పేద కుటుంబాల జాబితాను రూపొందించి సాలీనా లక్ష రూపాయలు లేదా 8500 నెలసరి మొత్తం బ్యాంకు ఖాతాలకే బదలీ చేస్తామని, కుటుంబంలో పెద్దగా ఉన్న మహిళ ఖాతాకు జమచేయడం జరుగుతుందన్నారు. సన్న చిన్నకారు రైతుల రుణాలను రద్దుచేస్తామని, కనీస మద్దతుధరకు చట్టబద్ధత తెస్తామన్నారు. అగ్నివీర్ స్కీంను మొత్తం రద్దుచేస్తామని, యువతకు శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగ కల్పన ఉంటుందని, పింఛను సదుపాయంతో సైన్యంలో నియామకాలుంటాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లోయువకులకు ఏడాదిపాటు అప్రెంటిస్‌షిప్ కల్పిస్తామని, వారిమెరిట్ ఆధారంగా శాశ్వత ఉద్యోగాలు అందుతాయన్నారు. ఐదోదశలో రాయ్ బరేలి ఎన్నికలు జరుగుతున్నాయి. మే 20వ తేదీ పోలింగ్ ఉన్న ఈనియోజకవర్గంలో బిజెపి ఉత్తరప్రదేశ్ మంత్రి దినేశ్‌ప్రతాప్ సింగ్‌ను ఈస్థానం నుంచి పోటీకి దించింది.

## దిలీప్‌ఘోష్ కాన్వాయ్‌పై రాళ్లదాడి

**కోల్‌కత్తా, మే 13:** సార్వత్రిక ఎన్నికలపరంగా పశ్చిమబెంగాల్‌లో అనేక చోట్ల ఉద్రిక్త వాతావరణం, ఘర్షణలు జరిగాయి. ఎనిమిది నియోజకవర్గాల్లో పోలింగ్ సందర్భంగా టిఎంసి, బిజెపి కేడర్‌మధ్య అనేక చోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మొత్తంగా 1088 ఫిర్యాదులు ఇవిఎంలు పనిచేయక పోవడంపైనే అందాయి. పోలింగ్ కేంద్రాల్లోకి ఏజెంట్లను అనుమతించకపోవడంపైనా ఫిర్యాదులు అందాయి. అధికార టిఎంసి, బిజెపి కొన్ని చోట్ల తీవ్రస్థాయి ఘర్షణలకు దిగారు. బర్ధమాన్ దుర్గాపూర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఎక్కువ ఘర్షణలు చెలరేగాయి. కాల్నాగేట్‌లో బిజెపి అభ్యర్థి దిలీప్‌ఘోష్ తీవ్ర నిరసన ఎదుర్కొన్నారు. ఫిరానయదులు రావడంతో పోలింగ్ బూత్‌లోకి వెళుతున్న తరుణంలోనే టిఎంసి మద్దతుదారులు ఆయన్ను అడ్డుకుని నిరసన ప్రదర్శనచేసారు. గోబాక్ నినాదాలుచేసారు. బిజెపి నేత కాన్వాయ్‌పై రాళ్లదాడి చేసారు. కొన్ని కార్లు ధ్వంసం అయ్యాయి. పారా మిలిటరీ దళాలు అల్లరమూకను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. వెనువెంటనే ఘోష్ కార్‌పై రాళ్ల వర్షం కురిపించారు. సెక్యూరిటీ సిబ్బందికిపైతీ తీవ్రగాయాలయ్యాయి. తృణ మూల ్కు చెందిన కీర్తి ఆజాద్, దిలీప్‌ఘోష్ కేడర్‌ల మధ్యనే వాగ్వా దాలు అనేకచోట్ల జరిగాయి. అయితే ఇద్దరు అభ్యర్థులు కూడా ఒక పోలింగ్‌బూత్‌వద్ద పరస్పరం ఆలింగనం చేసుకున్నారు. అంతకు ముందు దిలీప్‌ఘోష్ మాట్లాడుతూ టిఎంసి గూండాలు పోలింగ్ ఏజంట్లను బూత్‌లలోకి వెళ్లనీయడంలేదని ఆరోపించారు. గ్రామాల్లోకి వెళుతుండగా మహిళలు తనకు ఎదురువచ్చి మేం ఓటు వేయగలమా అని ప్రశ్నిస్తున్నా రని, ఓటర్లను బెదిరించడం టిఎంసికి అలవాటేనని ఆరోపించారు. ప్రిసైడింగ్ అధికా రులతోపాటు ఏజెంట్లను కూడా టిఎంసి గూండాలు పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లనీయడం లేదన్నారు. ఓటమిని ముందే పసిగట్టిన దిలీప్‌ఘోష్ ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నారని టిఎంసి కూడా ఆరోపించింది. బీర్‌భుమ్; కృష్ణనగర్ నియోజకవర్గాల్లో కూడా ఘర్షణలు జరిగాయి. బిజెపి కార్యకర్తలు టిఎంసి మద్ద తుదారులకు అనేకచోట్ల పరస్పర దాడులు జరిగాయి. బిజెపి అభ్యర్థి అమృతారాయ్ టిఎంసి ఫైర్‌బ్రాండ్ మహువా మోయిత్రాపై కృష్ణనగర్‌లో పోటీచేస్తున్నారు. ఆమె ఇద్దరు గాయపడినకార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లడం కనిపించింది.

తెహట్టా ప్రాం తంలో సిపిఎం కార్యకర్త టిఎంసి మద్దతు దారులతో జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడ్డాడు. కేంద్రబలగాలు ఓటర్లను భయపెడుతున్నాయని బీర్‌భుమ్ పరిసర ప్రాంతాల్లో టిఎంసి కేడర్ నిరసన తెలిపారు.

# దేశంలోని 13 విమానాశ్రయాలను పేల్చేస్తున్నాం..

## సిఐఎస్ఎఫ్‌కు బెదరింపు ఇ-మెయిల్




**న్యూఢిల్లీ, మే 13:** దేశంలోని 13 విమానాశ్రయాలను పేల్చి వేస్తున్నామంటూ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) కార్యాలయానికి ఇ–మెయిల్ వచ్చింది. వెంటనే అప్రమత్తమైన సిఐఎస్ఎఫ్ తనిఖీలు ప్రారంభించింధి. అయితే ఎక్కడా ఎలాంటి అనుమానాస్పద వస్తువు కనిపించకపోవడంతో ఊపిరి పీల్చుకుంది. లక్నోలోని చౌదరీ చరణ్‌సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయం, భోపాల్, పాట్నా, జమ్మూకశ్మీర్, జైపూర్ తదితర విమానాశ్రయాలకు ఈ బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అయితే బాంబు బెదిరింపు ఉత్తదేనని బాంబ్ థ్రెట్ అసెస్‌మెంట్ ప్రకటించింది.

కాగా అంతకుముందు ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు పది ఆసుపత్రులకు కూడా ఇ–మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు హెచ్చరికలు వచ్చాయి. దర్యాప్తు అనంతరం ఆ ఇ–మెయిల్స్ ఉత్తవేని తేల్చారు. ఇ–మెయిల్స్ పంపిన నిందితుల గుర్తింపు కోసం ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 1న ఢిల్లీలోని 100 స్కూళ్లు, నోయిడాలోని రెండు, లక్నో ఒక స్కూలుకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి.

# ముంబయిని చుట్టుముట్టిన తుఫాన్

## ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పలు చోట్ల పోలింగ్‌కు అంతరాయం

**ముంబయి, మే 13:** ముంబయి మహానగరం ఈ సీజన్‌లో మొట్టమొదటి వర్షాలను చవిచూసింది. తీవ్రస్థాయిలో దుమ్ముతుపాను చెలరేగింది. ఆకాశం మొత్తం చీకటిమయంగా మారిపోయింది. వేసవి తాపంతో అట్టుడికిపోయిన ముంబయి నగర వాసులకు ఈవర్షం ఎంతో ఊరటనిచినచంది. అయితే నగరం మొత్తం దుమ్ముతోకూడిన ఈదురుగాలులతో నగరం నిండిపోయింది. ఈ ఆకస్మిక పరిణామంతో నగర ట్రాఫిక్ మొత్తం అస్తవ్యస్తం అయిపోయింది. తుపానుమాదిరిగా ఒక్కసారి విరుచుకుపడటంతో బాటసారులు ఎక్కడికక్కడ షెల్టర్లలో ఆశ్రయం పొందారు. ఘట్కోపర్, బాంద్రా కుర్లా, ధారావి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున



ఈదురుగాలులు, వర్షం కురిసింది. ముంబయి ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ టేకాఫ్ ఆపరేషన్లు కూడా స్తంభించాయి. 30 నిమి షాలపాటు విమానాశ్రయ అధికారులు విమానాల టేకాఫ్ ల్యాండింగ్‌లను సస్పెండ్‌చేసారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం, పెద్ద ఎత్తున ఈదురుగాలులలతో దుమ్ముకూడా లేస్తుందని వాతావరణశాఖ హెచ్చరించింది. గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, పాలఘర్, థాణె ప్రాంతాల్లో రానున్న నాలుగు గంటల్లో భారీ స్థాయిలో వర్షం కురిసే ప్రమాదం ఉందనిహెచ్చరించింది. దీనితో లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అనేక ప్రాంతాల్లో భారీ పవనాలు అనేకప్రాంతాల్లో పోలింగ్‌కు తీవ్ర అంతరాయం కలిగించాయి. ముంబయి పొరుగుననే ఉన్న నవీ ముంబయిలో అనేకచోట్ల వృక్షాలునేలకొరిగాయి. అరోలి సెక్టార్‌ఐదు ప్రాంతంలో చెట్లు కూలి పడ్డాయి. అయితే ఎవ్వరికీ గాయాలు కాలేదు. ట్రాఫిక్‌కు మాత్రం తీవ్ర అంతరాయం కలిగింది. ప్రయాణీకులు తమ వాహనాలను సుదూరంగా పార్కుచేయడంతో వృక్షాలు వాటిపై పడలేదు. భారీ ఎత్తున గాలులు వీచడంతో పోలింగ్‌కు అనేకచోట్ల అంతరాయం ఏర్పడింది.

## త్వరగా పెళ్లి చేసుకోక తప్పేలా లేదు: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, మే 13:** రాహుల్ గాంధీ పెళ్లి ఎప్పుడు చేసుకుంటారనే విషయంపై సరదాగా స్పందించారు. జనం దీనిని ప్రస్తావించగా, ఇక పెళ్లి చేసుకోక తప్పేలా లేదని పేర్కొన్నారు. సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీలో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ క్రమంలోనే సభకు హాజరైన కొందరు జనం, రాహుల్ ఎప్పుడు పెళ్లి చేసుకుంటారంటూ నినాదాలు చేశారు. అప్పటి వరకూ సీరియస్‌గా సాగిన ప్రసంగాన్ని ముగిస్తూ, రాహుల్ దీనిపై స్పందించారు. 'ఇప్పుడిక నేను త్వరలో పెళ్లి చేసుకోక తప్పేలా లేదు) అని నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఆ సమయంలో పక్కనే ఉన్న ప్రియాంకా గాంధీ కూడా నవ్వుతూ కనిపించారు.

## మోడీ ప్రసంగాలపై పిటిషన్‌ను తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, మే 13:** లోక్‌సభ ఎన్నికల్లో 'మతపరమైన విభజన ప్రసంగాలు' చేయడం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఉల్లంఘించారని, ఆయనపై చర్యలకు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారం నాటు తోసిపుచ్చింది. పిటిషన్‌లో ఎలాంటి మెరిట్ లేదని, విచారణకు అర్హమైనది కాదని జస్టిస్ సచిన్ దత్తా తీర్పు నిచ్చారు. పిటిషనర్లు చేసిన ఫిర్యాదును చట్టానికి అనుగుణంగా స్వతంత్రంగా అంచనా వేసి చర్య తీసుకునే అధికారం ఎన్నికల కమిషన్‌కు లేదని కోర్టు స్పష్టం చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడినట్లు ముందుగానే పిటిషనర్ ఒక నిర్ణయానికి రావడం పూర్తిగా అనుచితమని కూడా కోర్టు తెలిపింది. ప్రధాన మంత్రి, ఇతర బిజెపి నేతల విద్వేష ప్రసంగాలపై ఈసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పిటిషనర్లు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని బన్స్వారాలో ఈ నెల 21న ప్రధాన మంత్రి చేసిన ప్రసంగాన్ని వారు ప్రస్తావించారు. షహీన్ అబ్దుల్లా, అమితాబ్ పాండే, దేబ్ ముఖర్జీ అనే ముగ్గురు హైకోర్టులో ఈ పిటిషన్ వేశారు. విద్వేష ప్రసంగాలు చేసిన రాజకీయ నేతలపై ఎఫ్ఐఆర్ నమోదుతో సహా తక్షణ చర్యలు తీసుకునేలా ఈసీఐని ఆదేశించాలని కోర్టును వారు కోరారు.

## బెంగాల్ మహిళల ఆత్మగౌరవంతో ఆటలొద్దు:మమత



**బోంగాంవ్(బెంగాల్), మే 13:** బెంగాల్ మహిళల ఆత్మగౌరవం, మహిళల హుందాతనంతో ఆటలాడుకోవద్దని అవాస్తవాలు, అరాచకాలతో మరింత ఉద్రిక్తతలను రెచ్చగొట్టవద్దని ప్రధాని మోడీపై టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. బోన్‌గాంవ్ ప్రాంతంలో ఎన్నికల రాయలీలో మాట్లాడిన టిఎంసి సుప్రీమో బిజెపి పాలిత రాష్ట్రాల మాదిరిగా బెంగాల్‌లో ఉండదని గుర్తుంచుకోవాలని మోడీకి హితవుపలికారు. మహిళల ఆత్మగౌరవంతో ఆటలాడుకోవవద్దని, మా తల్లులు, సోదరిల హుందతనాన్ని రచ్చకీడ్చవద్దంటూ ధ్వజమెత్తారు. అయితే ఇటీవల వెలుగులోకి వచ్చిన విడియోలో బిజెపి నాయకుడు ఒకరు విపక్ష నేత ఆదేశాలమేరకే మహిళలు నిరసన ప్రదర్శన నిర్వహించారని, మొత్తం కుట్రవెనుక సువేందు అధికారి ఉన్నారని స్వయంగా బిజెపి నాయకుడు చెప్పడంతో వివాదం మరింత తీవ్రస్థాయికి చేరింది. మరో విడియోలో ఒక మహిళల బృందం గతంలో అత్యాచారం ఫిర్యాదులుచేసిన వారు బిజెపి నాయకులు తమపై ఖాళీ కాగితాలపై సంతకాలు తీసుకున్నారని, ఫిర్యాదులు చేస్తామని వాటిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారని ఫిర్యాదులు చేయడం కనిపించింది. మా మహిళల జోలికి రావద్దని మీ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ కాదని, బెంగాల్ మహి ళలు ఆత్మగౌరవంతో జీవిస్తారని పేర్కొన్నారు.

# బ్రెజిల్‌లో ఆగని వర్షాలు..145కు చేరిన మృతులు



**బ్రెజిల్, మే 13:** ఉత్తర అమెరికా దేశం బ్రెజిల్‌లో గత రెండు వారాలుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం విదితమే. దీంతో ఇప్పటి వరకు పలు ఘటనల్లో మృతి చెందిన వారి సంఖ్య 145కు చేరుకుంది. అలాగే మరో 132 మంది అదృశ్యమైనట్లు ఆ దేశ పౌర రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ముఖ్యంగా వర్షాల వల్ల రియో గ్రాండే దో సుల్ రాష్ట్రం తీవ్రంగా ప్రభావి తమైనట్లు పేర్కొంది. వరద భారీగా వస్తుండడంతో నదులన్నీ ప్రమాదకరం గా ప్రవహి స్తున్నాయి. దీంతో 6,19,000 మందిని సుర క్షిత ప్రాంతాలకు తరలించారు. రెస్క్యూ కార్యకలాపాలు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం అత్యవసర వ్యయాన్ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. అ సందర్భంగా బ్రెజిల్ ప్రెసిడెంట్ లులా డా సిల్వా మాట్లాడుతూ త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనేలా చూస్తామని తెలిపారు. తీవ్ర వర్షాల కారణంగా అన్నీ తిరిగి పొందలేదని మాకు తెలుసు. తల్లులు తమ పిల్లలను కోల్పోయారు. పిల్లలు తమ తల్లులను కోల్పోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెస్క్యూ కార్య కలాపాలను వేగవంతం చేశామని స్పష్టం చేశారు. అయితే భారీ వర్షాలు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని అక్కడి వాతావరణ శాఖ హెచ్చరించింది. బ్రెజిల్‌లోని పరిస్థితిపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. బ్రెజిల్‌కు సహాయం అందించడానికి అక్కడి ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు.



## నామినేషన్ దాఖలు చేసిన మీసా భారతి

**పాట్నా, మే 13:** భారతదేశంలో నాలుగో దశ లోక్‌సభ ఎన్నికలు తొమ్మిది రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో మొత్తం 96 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఓటింగ్ జరుగుతోంది. ఇంకా మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో పాటలీపుత్ర లోక్‌సభ నియోజకవర్గం నుంచి రాష్ట్రీయ జనతాదళ్ అభ్యర్థి 'మిసా భారతి' సోమవారం లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేశారు. 'మిసా భారతి' లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ సమయంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్, ఆర్జేడీనేత తేజ్ ప్రతాప్‌యాదవ్ కూడా పాల్గొన్నారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ బీహార్‌కు ప్రధాని మోడీ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసిందేమీలేదని ఆరోపించారు.

## ఆప్ ఎంపి స్వాతి మలివాల్‌పై సిఎం సహాయకుని దాడి



**న్యూఢిల్లీ, మే 13:** మద్యం కుంభకోణం కేసులో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఆప్ మరో వివాదంలో చిక్కుకుంది. ఆప్ రాజ్యసభ ఎంపి ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ స్వాతిమలివాల్ సంచలన ఆరోపణలుచేసారు. ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ సహాయకుడు తనపై దాడిచేసారని ఆరోపించారు. అందుకు సీఎం నివాసమే వేదిక కావడంప్రాధాన్యతను సంతరించుకుంది. ముఖ్య మంత్రి నివాసంనుంచి ఉదయం 9.30 గంటల సమయంలో పోలీసులకు ఫోన్‌కాల్ వచ్చింది. కేజ్రీవాల్ సన్నిహితుడు బిభవ్‌కుమార్ తనపై దాడిచేసారని స్వాతి ఫోన్‌లో చెప్పినట్లు తెలుస్తోంది. సీఎం సూచన మేరకే ఈ దాడి జరిగిందని ఆమె వెల్లడించినట్లు తేలింది. దాంతో పోలీసులు సివిల్ లైన్స్‌లో ఉన్న సీఎం నివాసానికి చేరు కున్నారు. అయితే అక్కడ ఆమె కనిపించలేదు కొద్దిసేపటికి స్టేషన్‌కు వచ్చిన ఆమె తర్వాత ఫిర్యాదు చేస్తానంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారని పోలీసులు తెలిపారు. ఇటీవలి కాలంలో బిభవ్ కుమార్ వార్తల్లోనిలిచారు. ఆయన నియామకంచట్టవిరుద్ధమని పేర్కొంటూ సీఎం వ్యక్తిగత కార్యదర్శి హోదానుంచి ఢిల్లీ విజిలెన్స్ విభాగం కుమార్‌ను తొలగించింది. అలాగే లిక్కర్ కేసులోను ఈడీ ఆయనకు సమన్లు కూడా ఇచ్చింది.

## నన్ను, నాతల్లి పైనా ప్రజ్వల్ అత్యాచారం చేసాడు

### పోలీసులకు బాధితురాలి వాంగ్మూలం



**బెంగళూరు, మే 13:** లోక్‌సభ ఎన్నికలవేళ హసన్ సెక్స్ కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ వ్యవహారంపై సిట్ దర్యాప్తు కూడా ముమ్మరంచేసింది. లైంగిక వేధింపులకు సంబంధించి ఫిర్యాదు చేసిన మహిళ హసన ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణకు సంబంధించి షాకింగ్ అంశాలు వెల్లడించింది తన తల్లిపై నాలుగైదేళ్లక్రితం బెంగళూరులోని నివాసంలో ప్రజ్వల్‌రేవణ్ణ అత్యాచారానికి పాల్పడినట్లు ఆ మహిళ ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలం ఇచ్చింది. అంతేకాకుండా ప్రజ్వల్ విడియోకాల్‌లో బెదిరించి తన దుస్తులు విప్పించాడని తెలిపింది. ఆయన మా అమ్మకు ఫోన్‌కాల్‌చేసి విడియోకాల్‌లో మాట్లాడాలని నన్ను బలవంతంచేసే వాడని, నా దుస్తులు విప్పాలని అడిగేవాడని, నేను నిరాకరిస్తే నాకు మా అమ్మకు హాని తలపెడతానని బెదిరించేవాడని ఆమె పోలీసులకు ఫిర్యాదులో వివరించింది. ప్రజ్వల్, ఆయన తండ్రి హెచ్‌డి రేవణ్ణ కూడా తన తల్లిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె తెలిపింది.

14-5p-6exHMNWJQE.qxd:14-5p-6exHMNWJQE.qxd 01/01/01 7:16 AM Page 1



# సూర్యోదయానికి ముందే పోలింగ్ బూత్‌ల వద్ద జనం



శ్రీకాళహస్తిలో పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరిన జనం

**శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో 2024లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి సోమవారం సూర్యోదయానికి ముందే ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్ద జనం గుమిగూడారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో ముందుకు వచ్చారు. ముఖ్యంగా మైనారిటి ముస్లింలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఇక పోలింగ్ రోజు హైదరాబాదు,బెంగుళూరు నుంచి ప్రత్యేక బస్సుల్లో ఓటర్లు కదలి వచ్చారు. వందల సంఖ్యలో ఓటర్లు వచ్చారు. ఇక ఉదయం నుంచి భానుని ప్రతాపాన్ని లెక్క చేయక పట్టణంలోనూ, పల్లె ప్రాంతాల్లో జనం మధ్యాహ్నం భోజనం చేయకుండా ఓట్లు వేయటానికి నిరీక్షించారు. ఇక సాయంత్రం పట్టణంలోని పలు ప్రాంతాల్లో బూత్ క్యాప్చరింగ్‌కు ప్రయత్నించినప్పటికి ప్రతి పక్షం అడ్డుకున్నారు. అవకాశం కల్పించలేదు.

## ఎండలను లెక్క చేయని ఓటర్లు

**శ్రీకాళహస్తిలో పోలింగ్‌రోజు దుకాణాలు బంద్:** శ్రీకాళహస్తి పట్టణంలో పోలింగ్ సందర్భంగా సోమవారం పలు దుకాణాలు బంద్ చేసారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పోలింగ్ సరళిని గమనిస్తే ఉదయం 9గంటలకు 8.2 శాతం,11గంటలకు 28.34శాతం మధ్యాహ్నం 1గంటకు 46.85 శాతం మధ్యాహ్నం 3గంటలకు 61.52శాతం సాయంత్రం 5గంటలకు 72.34 శాతం వెరసి 2,48,536 మందికి గాను 1,79,790 ఓట్లు పోలైనట్లు అధికారులు ప్రకటించారు.పట్టణంలో సాయంత్రం 6గంటలకే పోలింగ్‌ను బంద్ చేసారు.

**మొరాయించిన ఈ వి ఎంలు:** శ్రీకాళహస్తి పట్టణంలోని 68 పోలింగ్ బూత్‌లలో మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు చక్కటి ఏర్పాట్లు చేసారు. ఎండలను పరిగణలోకి తీసుకొని షామియానాలు ఏర్పాటు చేసారు. స్ట్రాంగ్ రూంను స్కిట్ కళాశాలలో ఏర్పాటు చేసారు. ఇక్కడ పలు మార్లు ఏర్పాట్లను కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షించారు. ఉదయం పలు కేంద్రాల్లో ఈవిఎంలు మొరాయించి సుమారు రెండు గంటల పాటు పోలింగ్ ఆలస్యం అయ్యింది. అలాగే సాలిపేట పోలింగ్ బూత్‌లో కూడా ఈ వి ఎంలు మొరాయించాయి. ఇక పలు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ విఎంలు మొరాయించాయి. అయితే వెంటనే పోలింగ్ అధికారులు సరిదిద్దారు.పోలింగ్ సరళిని ఓ వైపు వైకాపా అభ్యర్థి బియ్యపు మధుసూధనరెడ్డి, మరో వైపు తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి పోతుగుంట రాజేష్‌నాయుడు పర్యవేక్షించారు.



## ప్రజల మనోభావాలను అంత తేలికగా అంచనా వేయలేం

### - మాజీ ఎంపి రాజగోపాల్

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజకీయాలను,ప్రజల మనోభావాలను అంత తెలికగా అంచనా వేయలేమని విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ స్పష్టం చేసారు.ఇప్పుడు రాజకీయాల్లో పార్టీల గెలుపు, ఓటములపై అంత సునాయాసంగా ప్రికిడిక్షన్ చెప్పలేమన్నారు. లగడపాటికి ఆంధ్ర ఆక్టోపస్‌గా పేరుంది. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే విషయంపై లగడపాటి గతంలో తన సర్వే ఫలితాలు వెల్లడించేవారు. ఈ ఫలితాలు కొంచెం అటూఇటూగా కచ్చితంగా ఉండటంతో.. ఆయన సర్వేలపై ప్రజల్లో ఎంతో ఆసక్తి ఉండేది. అయితే, 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు,ఏపీ ఎన్నికలపై ఆయన సర్వే ఫలితాలు తారుమారయ్యాయి. ఆ తర్వాత ఆయన తన అంచనాలను వెల్లడించడం మనేశారు. విజయవాడ తూర్పు నియోజక వర్గంలో లగడపాటి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్ లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతే..2019 నుంచి తాను సర్వేలు చేయడం మానేశానని చెప్పారు. గతంలో రాజకీయాల్లో ఉన్నప్పుడు ప్రజల నాడి ఎలా ఉంది అనే విషయాన్ని తెలుసుకునే వాడినని తెలిపారు. ఇప్పుడు రాజకీయాల్లో లేనని..ం ాజకీయాల్లోకి వచ్చే ఆలోచన కూడా లేదని చెప్పారు. ఏపీలో ఓటింగ్ బాగా జరుగుతోందని లగడపాటి అన్నారు. మధ్యాహ్నం క్యూలైన్లలో ఓటర్లు తక్కువగా ఉంటారని ఓటు వేయడానికి వచ్చానన్నారు. ఓటర్లు బారులతీరి ఉన్నారని చెప్పారు. అత్యంత విలువైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించేకోవాలని పిలుపునిచ్చారు. పోలింగ్ నేపథ్యంలో సగం హైదరాబాద్ ఖాళీ అయిపోయిందని చెప్పారు.

# తిరుమల సమాచారం

## పద్మావతి పరిణయోత్సవాలకు నారాయణగిరి ఉద్యానవనం ముస్తాబు

### -17నుండి శ్రీనివాసుడి పరిణయ వేడుకలు



**తిరుమల,ఏమే 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి కలి యుగంలో నారాయణవనంలోని పద్మావతిదేవి తో జరిగిన వివాహఘట్టాన్ని తలపిస్తూ ప్రతి ఏటా మూడురోజులు ఈ పరిణయోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానమ్ నిర్వహిస్తుంది. ఇందుకు తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో ప్రత్యేక కల్యాణవేదికను తీర్చిదిద్దుతారు. నారాయణవనంలోని ఆకాశ రాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన శుభసందర్భంలో నేటికీ వైశాఖమాసంలో పద్మావతి పరిణయోత్సవాలు జరిపిస్తారు. మూడురోజులపాటు జరిగే ఈ పరిణయోత్సవాల్లో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి రోజుకో వాహనంపై వేంచేపుచేసి నారాయణగిరి ఉద్యానవనాల్లోని పెళ్ళివేదికకు చేరుకుంటారు. ఇక్కడ మంగళవాయిద్యాల నడుమ,ఛత్ర చామరలతో కల్యాణవేదికలో అమ్మవార్లు, స్వామివారిని కొలువుదీర్చి కల్యాణఘట్టాన్ని శాస్త్రోక్తంగా జరిపిస్తారు. తొలిరోజు 17వతేదీ శుక్రవారం సాయంత్రం ఆలయంనుండి ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి గజవాహనంపై కల్యాణవేదికకు చేరుకుంటారు. అక్కడ ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల,పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణ మండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చుతారు. ఆగమోక్తంగా కల్యాణ ఘట్టాన్ని జరిపిస్తారు. కొలువు,ఎదురుకోలు, పూలబంతులాట, నూతన వస్త్రాలు ధరింపజేయడం వంటివి అర్చకులు జరిపిస్తారు. తొలిరోజు వేడుక ముగిసిన తరువాత స్వామి అమ్మవార్లు తిరిగి మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకుంటారు. 18వతేదీ శనివారం సాయంత్రం యధావిధిగా స్వామివారు, అమ్మవార్లు అశ్వవాహనంపై, పల్లకీపై నారాయణగిరి ఉద్యానవనం చేరుకుంటారు. అక్కడ శాస్త్రోక్తంగా కల్యాణఘట్టాన్ని నిర్వహిస్తారు. యధాతధంగా రెండవరోజు పూల బంతులాట ముగిసిన తరువాత ఆలయానికి వేంచేపుచేస్తారు. చివరగా 19వతేదీ ఆదివారం సాయంత్రం మలయప్పస్వామి తనకెంతో ఇష్టమైన గరుడవాహనాన్ని అధిరోహించి, అమ్మవార్లు పల్లకీపై నారాయణగిరి ఉద్యాన వనాలకు చేరుకుంటారు.అక్కడ శాస్త్రోక్తంగా వివాహఘట్టాన్ని జరిపించి నివేదనలు సమర్పిస్తారు. ఈ మూడురోజుల కల్యాణ ఘట్టానికి నారాయణగిరి ఉద్యానవనంలోని వేదికను పూర్తిగా అలంకరిస్తారు.

## వేసవి సెలవులు.. భక్తులతో కొండ కిటకిట



**తిరుమల,మే 13 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వేసవిసెలవులతో తిరుమలలో భక్తులు భారీగా ఉన్నారు. తెలుగురాష్ట్రాల్లో ఎన్నికలు జరిగినా తమిళనాడు, కర్నాటక ,తెలంగాణా రాష్ట్రాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు. వరుసగా మూడురోజులుసెలవులు రావడం, వేసవిసెలవులు తోడవడంతో భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. సోమవారం ఉదయం భక్తులు పోటెత్తారు. భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. వేసవిసెలవులు....ఆపై తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకోవడంతో విపరీతంగా రద్దీ ఏర్పడింది. దర్శనానంతరం తిరుగుప్రయాణంలో భక్తులు బస్సులకోసం తంటాలు పడ్డారు.

# ఇస్రో యువికా 2024 కార్యక్రమం ప్రారంభం

- ఈ సారి 355 మంది విద్యార్థులు ఎంపిక
- వర్చువల్ విధానంతో ఇస్రో చైర్మన్‌చే ప్రారంభం
- షార్‌లో డైరెక్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమం



షార్‌లో జరిగిన యువికా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

**శ్రీహరికోట (తడ), మే 13 ప్రభాతవార్త :** ఇస్రో 2024 సంవత్సరానికి సంబంధించి యువికా 2024 కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభమైంది. ఈ నెల 24వ తేదీ వరకు జరిగే యువికా కార్యక్రమాలలో 355 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. శ్రీహరికోటకు చెందిన 51 మంది విద్యార్థులు ఇందులో ఉన్నారు. వీరికి పలు ఇస్రో కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం వీరంతా భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు చేరుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు చత్తీస్ఘడ్,
మధ్యప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్‌లకు చెందిన యువకులు ఇందులో ఉన్నారు. సోమవారం ఇస్రో అధికారులు తెలిపిన వివరాల మేరకు, ఆన్‌లైన్ విధానంలో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ బెంగళూరు నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీహరి కోటలోని బ్రహ్మప్రకాష్ హాలులో పలువురు అధికారులు, శాస్త్రవేత్తలు ఇందులో పాల్గొన్నారు. షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్, పలువురు డిప్యూటీ డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్న కార్యక్రమంలో విద్యార్థులను సైన్స్ పట్ల అవగాహన, ఉత్సాహం కలిగి ఉండాలని ప్రోత్సహించారు. రెండువారాల పాటు జరిగే కార్యక్రమం కోసం షార్‌లో వివిధ ప్రసంగాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రైనింగ్ క్లాసులతో పాటు యోగా సందర్శన, క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు.

## ఇంద్రకీలాద్రిపై శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని కల్యాణోత్సవం



క్యూలైన్లు తనిఖీ చేస్తున్న ఇఓ కెఎస్ రామారావు

**ఇంద్రకీలాద్రి, మే 13, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్లకు సోమవారంనాడు వైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అర్చకస్వాములు ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను నూతన వధూవరులుగా అలంకరించి చూడముచ్చటగా ముస్తాబు చేసిన ప్రత్యేక వేదికపై వేంచేపు చేశారు. అనంతరం తలంబ్రాల వేడుకలు, మంగళసూత్రధారణలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు.

**- ఇఓ తనిఖీలు:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో సోమవారం నాడు ఇఓ కెఎస్ రామారావు తనికీలు నిర్వహించారు. క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, దోనర్ కౌంటర్లను, తదితర సౌకర్యాలపై ఇఓ పరిశీలించారు. భక్తుల కందుతున్న సేవలను తెలుసుకున్నారు. సిబ్బందికి పలుసూచనలను చేశారు.

## మృత్యుంజయునికి అభిషేకాలు

**శ్రీకాళహస్తి, మే 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం సోమవారం మృత్యుంజయస్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో మృత్యుంజయ లింగానికి విశేష ప్రాధాన్యత ఉంది. కష్ట కాలంలోనూ, కరువు కరాళ నృత్యం చేస్తున్న సమయంలోనూ మృత్యుంజయస్వామికి విశేష పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికిషోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుం జయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమ వారం ఉదయం నుంచి అంగరంగ వైభ వంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావం ఉన్నపుడు స్వామికి పూజలు నిర్వహించారు.

# అనంతలో పలు చోట్ల హింసాత్మకం, నేతల కార్లు ధ్వంసం

### - ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి హౌస్ అరెస్ట్



బెస్తరపల్లిలో టిడిపి వర్గీయుల కారు ధ్వంసమైన దృశ్యం

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో సోమవారం ఎన్నికల పోలింగ్ సందర్భంగా పలు చోట్ల హింసాత్మక సంఘటనలు చెదురు మొదురు ఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసులు తగిన చర్యలు వెంటనే తీసుకోకపోతే ఇంకా పెద్ద ఎత్తున హింసాత్మక సంఘటనలు చోటు చేసుకునేవి. కాడిపత్రి పట్టణంలోని ఓం శాంతి నగర్‌లో పోలింగ్ సరళిని పరిశీలించే సమయంలో వైసీపీ, టీడీపీ రెండు వర్గాలు రాళ్లు రువ్వుకున్నారు. ఈ సంఘటనలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి, ఆయన ఇద్దరు కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి, సాయి ప్రతాప్‌రెడ్డితోపాటు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డిలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయాల్సి వచ్చింది. తాడిపత్రిలోని ఓం శాంతి నగర్‌లో పోలింగ్ కేంద్రంలో ఘర్షణ జరుగుతోందని ఎమ్మెల్యే పెద్దారెడ్డి కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి పోలింగ్ బూత్‌కు వెళ్తుండగా, అదే సమయంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కూడా అక్కడకు వచ్చినట్లు సమాచారం. అదే సమయంలో ఎ మ్మెల్యే పెద్దారెడ్డి కూడా ఆ పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్న నేపథ్యంలో టిడిపి, వైసీపీ వర్గాలు పరస్పరం రాళ్ల దాడులు చేసుకున్నాయి. ఈ రాళ్ల దాడుల్లో బిఎస్‌ఎఫ్ జవాన్‌కు తలకు గాయం అయినట్లు ఇరు వర్గాల వారి కార్ల అద్దాలు పగిలినట్లు తెలివచ్చింది. ఈ సంఘటన జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇరు వర్గాలపై పోలీసులు లాఠీ చార్జీ చేయడంతో పరిస్థితి సర్దు మనిగింది. అదే విధంగా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలంలోని హుస్సేనాపురంలో టిడిపి,
వైసీపీ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. ఈ సంఘటనలో వైసీపీ నేత పురుషోత్తం రెడ్డి తలకు తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనలో రెండు స్కార్పియో వాహన అద్దాలు పగలగొట్టినట్లు సమాచారం. కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం బెస్తరపల్లిలో కూడా టిడిపి, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు సమీప బంధువు ధర్మతేజకు సంబంధించిన కారు అద్దాలను వైసీపీ వర్గీయులు పగలగొట్టినట్లు సమాచారం.

## ఇది ప్రభుత్వ.. అనుకూలతకు సంకేతమా? వ్యతిరేకతకు సంకేతమా..?

### - వైఎస్సార్సీ, టిడిపిలు ఎవరి ధీమా వారిదే

అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు పోలింగ్ బూతుల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందని సమాచారం ఉన్నా.. ఉదయం 6:30 గంటలకు ఎక్కడ చూసినా ఓటర్లు క్యూ కట్టారు. మహిళలు, వృద్దులు పెద్ద సంఖ్యలో క్యూలలో నిల్చున్నారు. సోమవారం రాత్రి 7 గంటలైనా కొన్ని ప్రాంతాల్లో ఓ టర్లు క్యూ లైన్‌లో ఉన్నారు. పెద్ద ఎత్తున ఓటర్లు క్యూలు కట్టి తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 70 శాతం పైగా ఓట్లు నమోదు కావడం విశేషం. రాప్తాడు లాంటి నియోకవర్గాల్లో కూడా ఓటింగ్ సరళిని పరిశీలిస్తే పెద్ద ఎత్తున ఓట్లు పోలయ్యాయి. జిల్లాలోని 14 శాసనసభస్థానాల్లో ఓటింగ్ శాతం బాగా పెరిగింది. ఓటింగ్ శాతం బాగా పెరగడానికి కారణం ప్రభుత్వంపై ఉన్న సానుకూలతేనని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే దీనికి కారణం అని వైసీపీ వర్గీయులు చెబుతున్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతోపాటు సీఎం మ ఏనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని అమలు చేశారని, ఆ నమ్మకం ప్రస్తుతం కూడా పె రిగిందని, వైసీపీ మేనిఫెస్టోను నమ్మి ఓటర్లు ఈ విధంగా తీర్పు ఇస్తున్నారని, అందుకే పెద్ద ఎత్తున ఓటర్లు క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు. అయితే టిడిపి నేతలు మరోవిధంగా అభిప్రాయ పడుతున్నారు. భారీ ఎత్తున ఓటర్లు క్యూ కట్టి తమ ఓటు హక్కు వినియోగించడం వెనుక రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకతేనని సీఎం జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వాన్ని దించి వేసి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆధ్వ ర్యంలో కూటమి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చే సేందుకు ఓటర్లు ఇలా స్పందించారని అ భిప్రాయ పడ్డారు. పోలింగ్ సరళిని బట్టి టిడిపి నేతృత్వంలో ప్రభుత్వం రావడం ఖాయమని టిడిపి వర్గాలు ధీమా వ్యక్తం చేశారు. దేశ విదేశాల నుంచి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం రావాలన్నదే వారి ఉద్దేశ్యం అన్నారు.

# చిత్తూరు జిల్లా పోలింగ్‌లో ఉద్రిక్తత

- పుంగనూరు నియోజకవర్గం బురగమందలో ముగ్గురు 'దేశం' ఏజెంట్లు కిడ్నాప్
- వారిని పీలేరులో గుర్తించి విధులకు హాజరు పరచిన పోలీసులు
- గుడిపాలలో వైఎస్సార్సీ ఏజెంట్‌పై తెలుగుదేశం నేత కత్తితో దాడి
- సాయంత్రం 5 గంటల వరకు 74.93 శాతం పోలింగ్



గాయపడిన వైఎస్సార్సీ ఏజెంట్

**చిత్తూరు, మే 13 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లాలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఉద్రిక్త వాతావరణంలో ముగిసింది. పోలింగ్ రోజు ప్రత్యర్థి పార్టీల ఏజెంట్ల కిడ్నాప్‌లు, ఏజెంట్లపై హత్యాయత్నం, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల మధ్య వాగ్వివాదం లాంటి ఘటనల నడుమ పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యింది. జిల్లాలో ఉదయం 7 గంటలకు మందకోడిగా ప్రారంభమైన పోలింగ్ క్రమేపీ ఊపందుకొంది. సాయంత్రం 5 గంటల వరకు 74.93 శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం 6 గంటలు దాటిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరడంతో పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొనే వరకు పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల కమీషన్ ఆదేశించడంతో ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం బురగమంద పోలింగ్ బూత్‌కు చెందిన ముగ్గురు తెలుగుదేశం పార్టీ ఏజెంట్లను పోలింగ్ ప్రారంభానికి ముందే కిడ్నాప్ చేయడంతో కలకలం రేపింది. ఈ మేరకు రాజంపేట జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన పోలీసులు రంగంలోకి దిగి కిడ్నాప్‌కు గురైన తెలుగుదేశం పార్టీ ఏజెంట్ల కోసం గాలింపులు చేపట్టారు. ఈ విషయంను ఎలక్షన్ కమీషన్ సైతం సీరియస్‌గా తీసుకోవడంతో పోలీసులు కిడ్నాప్‌కు గురైన ఏజెంట్లు ఎక్కడ వున్నారనే విషయంను గుర్తించారు. కిడ్నాప్‌కు గురైన ముగ్గురు తెలుగుదేశం పార్టీకి చెందన ఏజెంట్లు పీలేరులో వున్నట్లు గుర్తించిన పోలీసులు హుటాహుటిన అక్కడికి వెళ్ళి కిడ్నాప్‌కు గురైన తెలుగుదేశం పార్టీకి చెందిన ముగ్గురు ఏజెంట్లను తమ వెంట తీసుకొని బూరగమంద పోలింగ్ స్టేషన్‌లో విధులకు హాజరు పరచడంతో పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభమైంది. జిల్లా కేంద్రం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని గుడిపాల మండలం మండికృష్ణాపురం పోలింగ్ బూత్‌లో వైకాపా ఏజెంట్‌గా వున్న సురేష్‌పై తెలుగుదేశం నాయకుడు చంద్ర కత్తితో దాడి చేయడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. కత్తితో గాయడిన సురేష్‌ను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిత్తూరులో డిఇఒ కార్యాలయం ప్రక్కన వున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో తెలుగుదేశం ఏజెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అతనిపై వైకాపా ఏజెంట్ దాడి చేయడంతో ఉద్రిత్తత చోటు చేసుకొంది. తమ ఏజెంట్‌పై దాడి చేసిన వైకాపా ఏజెంట్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడు, మాజీ మేయర్ కఠారి హేమలత తదితరులు ఆందోళనకు సిద్ధం కావడంతో పోలీసులు తెలుగుదేశం ఏజెంట్‌పై దాడి చేసిన వైకాపా ఏజెంట్‌ను అరెస్టు చేశారు. మండల కేంద్రం గుడిపాలలోని పోలింగ్ బూత్‌లో ఒకే పార్టీకి ఓట్లు నమోదు అవుతున్నాయని కొంతమంది వైకాపా అభ్యర్థి ఎంసి విజయానందరెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒకేసారి అక్కడికి తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడు, వైకాపా అభ్యర్థి ఎంసి విజయానందరెడ్డిలు చేరుకోడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకొంది. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఎస్పీ మణికంఠ చందోలు, డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డిలు అక్కడికి చేరుకొని పరిస్థితులను చక్కదిద్దడంతో పోలింగ్ మళ్ళీ ప్రారంభం అయ్యింది.

14-5P7exHMNWJQE.qxd:14-5P7exHMNWJQE.qxd 01/01/01 7:35 AM Page 1



# గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ఓట్లు వేసిన మహిళలు

## -మూడు అడుగుల వెడల్పుతో అదే ప్రవేశద్వారం, అదే వెలుపలి ద్వారం -మహిళలు, పురుషులకు ఒకే ద్వారం



జగ్గయ్యపేట జిల్లా పరిషత్ బాలికల హైస్కూలులోని పోలింగ్ కేంద్రంలో ఇబ్బందులు పడుతూ బారులు తీరిన మహిళలు

**జగ్గయ్యపేట, మే 13, ప్రభాతవార్త :** ఇప్పటి వరకు ఎప్పుడూ లేని విధంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలు ఓటర్లకు ప్రత్యక్ష నరకాన్ని చవిచూపించాయి. ఎన్‌టిఆర్ జిల్లా 'జగ్గయ్యపేట' నియోజకవర్గ పరిధిలో మొత్తం 222 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటిలో దాదాపు నాల్గవ వంతు గల పోలింగ్ కేంద్రాలు ఓటర్ల సహనాన్ని పరీక్షించాయి. రెండు నుండి నాలుగు గంటలపాటు క్యూలైన్లలో నిలబడి ఉక్కపోత, దాహంలను సహిస్తూ మహిళలు పడిన కష్టాలను వర్ణించటానికి మాటలు చాలవు. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసే సందర్భంలో ప్రభుత్వ యంత్రాంగం ఇలా ఏవిధంగా నిర్ణయం తీసుకుందనే ప్రశ్నకు ఎవరికి అంతుచిక్కని సమాధానంగానే ఈ నిర్ణయం మిగిలిపోయింది. జగ్గయ్యపేట జిల్లా పరిషత్ బాలికల హైస్కూలులో ఒకే చోట గల గదుల్లో మొత్తం ఐదు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేశారు. ఇందులో 67వ నెంబర్ పోలింగ్‌బూతు వద్ద మహిళలు చిత్రహింసలకు గురయ్యారు. పురుషులకు, స్త్రీలకు ఒకే ప్రవేశద్వారంలో పోలింగ్ కేంద్రం ఏరా ్పటుచేశారు. చిత్రం ఏమిటంటే ఓటు వేసిన వారు తిరిగి అదే మార్గంలో వెలుపలకు రావాల్సి వుంది. అసలే పోలింగ్ యంత్రాలు పలుచోట్ల మొరాయిస్తూ ప్రారంభంలోనే కాలహరణ చేశాయి. ఉదయం వేళలో ఎండవేడిమి పెరగకముందే ఓటు వేసి వెళ్ళాలని వచ్చిన ఓటర్లకు చాలా చోట్ల చుక్కెదురైంది. ఇవిఎంలు పనిచేయటానికి పది హేను నిముషాలకు పైగా కాలహరణ అయ్యింది. దీంతో పోలింగ్ ప్రారంభం కాకముందే ఉదయం గం.7.15లకే ఓటర్లు పోలింగ్ కేంద్రం నుండి స్కూలు బయట రోడ్డుపై వంద అడుగుల వరకు క్యూలైన్‌లో నిలిచిపోయారు. పిల్లలతో వచ్చిన తల్లులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు గంటల తరబడి నిరీక్షించటం దుర్భరంగా మారింది. 67వ పోలింగ్ కేంద్రం వద్ద మహిళలు తాము భరించలేని పరిస్థితులను అధిగమించేందుకు పోలీసులతో వాగ్వాదపడాల్సి వచ్చింది. పోలీసులు కూడా నిర్ధాక్షిణ్యంగా మహిళలపట్ల వ్యవహరించారు. చాలా మంది తిరిగి ఇండ్లకు వెళ్ళిపోయారు. తిరిగి మధ్యాహ్నం పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వారికి అప్పటి కూడా ఈసమస్యలు పరిష్కారం కాకపోటంతో తప్పనిసరై రెండు గంటలపైబడి క్యూలైన్‌లో నిలబడి ఓటుహక్కు వినియోగించుకోవాల్సి వచ్చింది. పట్టణమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో కూడా ఓట్లు వేసే ప్రక్రియలో తాత్సారం చోటుచేసుకుంది. మంచినీటిని సరిపడ ఏర్పాటు చేయకపోవటంతో దాహంతో చాలా మంది అవస్థలు పడ్డారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని దాదాపు 90 శాతం వరకు పోలింగ్‌లో పాల్గొన ్నట్లు సమాచారం తెలిసింది. ఈవార్త ప్రచురించే వరకు ఇంకా కొన్ని కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ, పోల్ అయిన ఓట్ల వివరాల స్పష్టతను అధికారులు ఇవ్వలేకపోయారు. రాత్రి పదకొండు గంటల సమయం దాటుతుందనే సమాచారం మాత్రం ఇవ్వగలిగారు. సాయంత్రం గం.6ల వరకు పోల్ అయిన వివరాల ప్రకారం 78.20 శాతం నమోదైంది. అయితే ఆరుగంటలకు గేట్లు మూసివేసిన తర్వాత కూడా క్యూలైన్స్ ఎక్కువగా ఉండటంతో కొన్ని కేంద్రాల్లో ఓటింగ్‌కు చాలా సమయం పట్టింది. ఇంతకు ఓటర్లు పెద్దసంఖ్యలో హాజరై ఓటు హక్కు వినియోగించుకోవటంపై రెండు ప్రధాన పార్టీల్లోను అంతర్మథనం మొదలైంది. ప్రభుత్వ వ్యతిరేకత వలననే అని తెలుగుదేశం, జనసేన, బిజెపి భావిస్తుండగా, వైఎస్ జగన్మోహనరెడ్డి పథకాలు కొనసాగాలని కోరుతున్నందునే పోలింగ్ శాతం పెరిగిందని వైఎస్‌ఆర్‌సిపి నేతలు భావిస్తున్నారు. ఫలితాలు వచ్చే వరకు నీళ్ళు నమలటం తప్పదని పరిశీలకులు అంటున్నారు. ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం కూడా మురికివాడల్లోని పలు కుటుంబాలకు రెండు పార్టీల వారు మరోమారు కుటుంబానికి ఇంత అంటూ నగదు పంపిణీచేశారనేది తెల్లవారేసరికే బహిరంగ రహస్యమే అయ్యింది.

# దాడులు.. ప్రతిదాడులు

**- దద్దరిల్లిన ఉమ్మడి గుంటూరు జిల్లా**
**- పల్నాడులో పేట్రేగిన హింస**
**- పలుచోట్ల ఇవిఎంలు ధ్వంసం**
**- ఎన్నికల నిర్వహణలో పోలీసు వైఫల్యం**

**మాచర్ల, మే 13 ప్రభాతవార్త** దాడులు.. ప్రతిదాడులతో ఉమ్మడి గుంటూరు జిల్లా దద్దరిల్లింది. ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీ నేతలు, కార్యకర్తలు కర్రలు, రాడ్లతో హల్‌చల్ చేశారు. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు. తాజా మాజీ ప్రజాప్రతినిధులను అని కూడా చూడలేదు.. అసెంబ్లీ అభ్యర్థులనీ లెక్క చేయలేదు. వాహనాలను ధ్వంసం చేశారు. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం రెంటాలలో హింస పెట్రేగిపోయింది. పోలింగ్‌కు అరగంట ముందు గ్రామంలోని టీడీపీ నేతలను వైసీపీ నేతలు చావబాదారు. పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వెళ్లిన కూటమి అభ్యర్థి బ్రహ్మారెడ్డిపై మహిళలు కారం చల్లారు. ఆయన వాహనాన్ని ధ్వంసం చేయడమే కాకుండా నిప్పంటించి దగ్ధం చేశారు. ఇదే మండలంలోని పాలు వాయిగేటులో తాజా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. పోలింగ్ పరిశీలనకు వెళ్లిన ఆయన వాహనంపై రాళ్లు రువ్వారు. రామకృష్ణారెడ్డి తనయుడికి, కారు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. మహిళలు దుర్భాషలాడుతూ విరుచుకుపడ్డారు. తుమ్మకోట, జెట్టిపాలెం, పాలువాయిగేటుతో పాటు కారంపూడి మండలంలోని ఒప్పిచర్లలో ఈవీఎంలను ధ్వంసం చేశారు. ఆయా చోట్ల ప్రత్యామ్నాయ ఈవీఎంలు ఏర్పాటు చేసి పోలింగ్ కొనసాగించారు. గురజాల నియోజకవర్గంలోని తంగెడలో వైసీపీ కార్యకర్తలు పెట్రోలు బాంబులతో విరుచుకుపడ్డారు. టీడీపీ నేతల గృహాలపై దాడులు చేశారు. కాగా తెనాలిలో వైసీపీ అభ్యర్థి తాజా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఓటరుపై చేయగా ఆ ఓటరు తిరిగి ఎమ్మెల్యే చెంప చెళ్లు మనిపించడంతో ఆయన అనుయాయులు ప్రతిదాడి చేశారు. నరసరావుపేట కూటమి అభ్యర్థి చదలవాడ అరవింద్‌బాబు కారు ధ్వంసం చేశారు. దీనికి ప్రతీగా టీడీపీ కార్యకర్తలు వైసీపీ అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇల్లు ముట్టడించారు. పోలీసులు రబ్బర్ బుల్లెట్ల కాల్పులతో చెదరగొట్టారు. అలాగే కూటమి నరస రావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు దొండపాడులో పోలింగ్ సరళిని పరిశీలిస్తుండగా ఆయన కారును వైసీపీ మూకలు ధ్వంసం చేశా యి. ముప్పాళ్ల మండలం చాగంటి వారిపాలెంలో కన్నా లక్ష్మీనారాయణ కారు అద్దాలను వైసీపీ మూకలు పగులకొట్టాయి. ముప్పాళ్ల మండలం నార్నేపాడులో అంబటి రాంబాబు అల్లుడు ఉపేష్ చౌదరి కారును ధ్వంసం చేశారు. నకరికల్లు మండలం చీమలమర్రిలో వైసీపీ శ్రేణులు ఈవీఎంలను ధ్వంసం చేశాయి. మాదల, తొండపిలో రాళ్ల దాడి జరగగా, తొండపిలో 30 మందికి, మాదలలో 10 మందికి గాయాలయ్యాయి.

దొడ్లేరులో పరస్పర దాడులు జరగగా 20 మందికి గాయాలయ్యాయి. నకరికల్లు మండలం గుండ్లపల్లెలో ఈవీఎంలను టీడీపీ శ్రేణులు పగులకొట్టగా వైసీపీ నేతలు రీపోలింగ్‌కు డిమాండ్ చేస్తున్నారు.

# నెల్లూరు జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ప్రముఖులు, డికేడబ్ల్యూ కళాశాలలో ఓటు వేసిన కలెక్టర్

**నెల్లూరు అర్బన్, మే 13, ప్రభాతవార్త** 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సోమవారం ఉదయం ఏడు గంటలకు మొదలైన పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. ఉదయం నుంచి అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద క్యూలైన్లలో ఓటర్లు బారులు తీరి పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఉదయం 9 గంటలకు 9.51 శాతం, 11 గంటలకు 23.77 శాతం, మధ్యాహ్నం ఒంటిగంటకు 42.38 శాతం, మూడు గంటలకు 58.14 శాతం, సాయంత్రం ఐదు గంటల వరకు 69.95 శాతంగా పోలింగ్ నమోదైంది. సాయంత్రం 6 గంటల తరువాత కూడా పెద్ద ఎత్తున ఓటర్లు ఓటేసేందుకు క్యూలైన్లు వేచి ఉన్నారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు అధికారులు ఓటు హక్కు కల్పించారు.

- కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ సరళి పరిశీలించిన కలెక్టర్...

జిల్లా వ్యాప్తంగా 2470 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, వెబ్ కాస్టింగ్ ద్వారా నెల్లూరు మున్సిపల్



కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. సాయంత్రం వరకు కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించి, ఎప్పటికప్పుడు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని, అక్కడక్కడ మాక్ పోలింగ్ సమయంలో ఈవీఎంలు మొరాయించగా, సకాలంలో ఇబ్బందులు పరిష్కరించి పోలింగ్ ప్రారంభించినట్లు కలెక్టర్ చెప్పారు. సాయంత్రం 6 గంటల లోగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించినట్లు కలెక్టర్ చెప్పారు.

**- డీకే డబ్ల్యూ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్, పలువురు ప్రముఖులు**

నెల్లూరు డీకేడబ్ల్యూ కళాశాలలో కలెక్టర్ హరి నారాయణన్ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో పలువురు ప్రముఖులు క్యూలైన్లలో నిల్చుని కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పొదలకూరు మండలం తోడేరులో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు మాగుంట లేఔట్‌లోని ఎస్ఆర్‌కె హైస్కూల్‌లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి, కొండాయపాలెం గేట్ సెంటర్‌లోని మున్సిపల్ ప్రాథమికోన్నత

పాఠశాలలో విజయసాయి రెడ్డి, అల్లిపురంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి ఇంకా పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# ఎప్ సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ ప్రాథమిక కీపై

# అభ్యంతరాలకు ముగిసిన గడువు

## నిపుణుల కమిటీ పరిశీలన తర్వాత ఫైనల్ కీ విడుదల

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఎప్ సెట్- 2024 పరీక్షలు ఈ నెల 7 నుంచి 11 వరకు రెండు తెలుగు రాష్ట్రా ల్లోనూ ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 7, 8 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరిగాయి. అగ్రి కల్చర్, ఫార్మసీకి రెండు రాష్ట్రాల నుంచి 99,890 దరఖాస్తులు వచ్చాయి. వారిలో 96 శాతం మంది విద్యార్థులు పరీక్షలకి హాజరయ్యారు. వారికి ప్రాథమకి కీని శనివారమే(మే 11) నుంచే అందుబాటులో ఉంచారు. అగ్రి కల్చర్, ఫార్మసీ పరీక్షకి సంబంధించిన ప్రాథమిక కీపై అభ్యంతరాలు ఉంటే సోమవారం ఉదయం 11 గంటల వరకు అభ్యంతరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సోమవారంతో అభ్యంతరాల గడువు ముగిసింది. ఇక ఇంజినీరింగ్ పరీక్షలు ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహించారు. ఇంజనీరింగ్‌కి తెలంగాణ నుంచి 2,06,472 మంది ఏపీ నుంచి 49,071 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలు 9 నుంచి 11 వరకు మూడు రోజులపాటు కొనసాగాయి. రెండు రాష్ట్రాల్లో కలిపి 94శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌తోపాటు ప్రాథమిక కీని ఆదివారం (మే12న)న ఎప్ సెట్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

# ఇసికి ఫిర్యాదుల వెల్లువ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 13:** ఎన్నికల వేళ ఈసీకి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. మూడు పార్టీలు పోటీలు పడి ఫిర్యాదులు చేసుకున్నాయి. సోమవారం ఉదయం ఓటేసేందుకు వచ్చిన సికింద్రాబాద్ బిజెపి అభ్యర్థి కిషన్‌రెడ్డి మోడీ పేరును ప్రస్తావించారంటూ కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావుపై కూడా ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. వారు పోలింగ్ స్టేషన్ల నుంచి బయటకు వచ్చిన తర్వాత ఓటర్లను ప్రభావితం చేసే విధంగా వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొంది. కొడంగల్‌లో ఓటేసిన సిఎం రేవంత్‌రెడ్డి ప్రెస్ మీట్ పెట్టడం కోడ్ ఉల్లంఘణ కిందకే వస్తుందని పేర్కొంటూ బిజెపి నాయకుడు, మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఆజంపురాలోని ఓ పోలింగ్ బూత్‌కు వెళ్లిన హైదరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత ఓటర్ల ఐడెంటిఫికేషన్ చెక్ చేశారు. బురఖాలు తీసి మరీ చూడడం వారిని అవమానించడమేనని పేర్కొంటూ ఎంఐఎం ఈసీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఆమెపై కేసు నమోదైంది. ఇదిలా ఉండగా గోషామహల్ రాజాసింగ్ ఆయన ఓటును వినియోగించుకునేందుకు మంగళ్‌హాట్ పరిధిలోని ఎస్ఎస్‌కే జూనియర్ కాలేజీకి వెళ్లారు. ఓటు వేసేందుకు పోలింగ్‌బూత్‌లోకి వెళ్లిన ఆయన పోలింగ్ అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎన్నికల స్క్వాడ్ ఫిర్యాదు మేరకు మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో రాజాసింగ్‌పై కేసు నమోదు చేశారు.

# డిజిపిసహా ఓటుహక్కు వినియోగించుకున్న పోలీసు ఉన్నతాధికారులు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో డిజిపి రవిగుప్తా సహా పలువురు పోలీసు ఉన్నతాధికారులు కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు. నగరంలోని జూబ్లీ హిల్స్‌లో గల సెంట్రల్ నర్సరీలో డిజిపి రవి గుప్తా కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎసిబి డిజి సి.వి. ఆనంద్ జూబ్లీ హిల్స్‌లో తన కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. నిఘా విభాగం అధిపతి బి. శివధర్‌రెడ్డి తన సతీమణితో కలిసి గోపన్‌పల్లిలోని గిరిజన ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మణికొండలో తన కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిఐడి చీఫ్ శిఖా గోయల్ వెంకటగిరిలో గల వాల్టర్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. రైల్వే అదనపు డిజిపి మహేష్ భగవత్ కుందన్‌బాగ్‌లో గల చిన్మయ పాఠశాలలో కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు.



# కిషన్‌రెడ్డి, కెటిఆర్‌పై ఇసి చర్యలు తీసుకోవాలి

## నిబంధనలు ఉల్లంఘించడం బాధ్యతారాహిత్యం

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మల్కాజ్‌గిరి లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్‌తోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీ రామారావుపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని నారాయణ డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఉంటూ వారు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని నారాయణ మండి పడ్డారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించిన వారిపై ఇసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**నాగపట్నం ఎంపి సెల్వరాజన్ మృతికి నారాయణ, కూనంనేని సంతాపం**

తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం ఎంపీగా కొనసాగుతున్న సీపీఐ పార్టీకి చెందిన సెల్వరాజన్ సోమవారం ఉదయం మరణించారని.. ఆయన మృతికి సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి కూనంనేని సాంబశివరావు సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సెల్వరాజన్ మృతి దళిత, బహుజనులకు, సీపీఐ పార్టీకి తీరని లోటన్నారు. మంగళవారం నాగపట్నంలో జరిగే సెల్వరాజన్ అంత్యక్రియలకు తాను హాజరుకానున్నట్లు నారాయణ సోమవారం ఒక వీడియో ప్రకటనలో తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ..

# ఎన్నికల బహిష్కరణ

## పలుచోట్ల రోడ్లపై బైఠాయింపు

## తాగునీరు, రోడ్లు, విద్యుత్, మైనింగ్‌లపై ఆందోళన

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఓటర్లు లోక్ సభ ఎన్నిల పోలింగ్‌ను బహిష్కరించారు. తమ సమస్యలను తీర్చితేనే కాని ఓటు వేసేది లేదని కరాఖండితంగా చెబుతున్నారు. వాళ్లను బుజ్జగించి ఓట్లు వేసేలా అధికారులు సర్ది చెప్పే ప్రయత్నాలు చేస్తున్నా పలు చోట్ల వాటిని ఖాతరు చేయడం లేదు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నాగర్‌కర్నూలు, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లోని ఓటర్లు ఓటు వేయకుండా నిరసన తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బావోజిపేట్ గ్రామంలో తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు ఎన్నికలను బహిష్కరించారు. గ్రామానికి రోడ్లు వేయాలని, త్రీఫేజ్ విద్యుత్ అందించాలని డిమాండ్ చేవ్వారు. అధికారులు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా, తమ సమస్యలు పరిష్కరించిన తదుపరే ఓట్లు వేస్తామని స్పష్టం చేశారు.

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని కొడిచెర్ల గ్రామ వాసులు ఎన్నికలను బహిష్కరించారు. తమకు ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి రోడ్డుపై బైఠాయించారు. కొత్తూరు తహసీల్దార్ తన సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని నిరసన చేస్తున్న వారితో సంప్రదింపులు జరిపారు. రాబోయే ఎన్నికలకు ప్రత్యేక పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేస్తామని రాతపూర్వకంగా హామీ ఇవ్వడంతో శాంతించారు. అలాగే ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలోని రాయమాదారం గ్రామసుథలు ఎన్నికలను బహిష్కరించారు. ఉదయం ఆ గ్రామం నుండి ఓటు వేయడానికి ఒక్కరు కూడా ముందుకు రాలేదు. తమ గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేశారు. రైతులు తమ పొలాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎస్ఎస్పీ కాలువపై వంతెన లేక సమస్యలు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని రహదారిపై గ్రామస్థులు బైఠాయించారు. పోలింగ్ ప్రారంభమైన తరువాత గంట సమయం పూర్తి అయినా ఎవరూ ఓటు వేయకపోవడంతో మండల అధికారులు అక్కడకు చేరుకున్నారు. తొలుత పోలింగ్ కేంద్రం ఎదుట ఆందోళన చేసిన వారిని దూరంగా పంపించారు. గ్రామ శివారుకు వెళ్లి అక్కడ ఆందోళన చేస్తున్న గ్రామస్థులతో తహశీల్దారు, ఎంపీడీఓ, ఎస్సై సంప్రదింపులు జరిపారు. ఎన్నికల తర్వాత తమ వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని నచ్చచెప్పి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. తదుపరి గ్రామస్థులు ఓట్లు వేశారు. కాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు గ్రామాల్లో ఓటర్లు ఎన్నికలను బహిష్కరించారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని అమరగిరిలో తాగు నీరు, విద్యుత్, రహదారుల సమస్యలను పరిష్కారం చేయాలని గిరిజనులు ఓట్లు వేయకుండా నిరసన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూలు జిల్లా పరిధిలోని బల్మూర్ మండలం మైలారంలో ప్రజలు ఓట్లు వేయకుండా నిరసన వ్యక్తం చేవారు. తమ గ్రామంలో నిర్వహిస్తున్న ఐనింగ్‌కు అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఓటింగ్‌ను బహిష్కరించారు. పోలింగ్ బూత్‌లలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తరపున ఒక్క ఏజెంట్ కూడా రాలేదు,

# సిఎం రేవంత్‌రెడ్డిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు



కొడంగల్‌లో పోలింగ్ సరళిపై వివరాలు తెలుసుకుంటున్న డి.కె.అరుణ

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ

**కొడంగల్, మే 13, ప్రభాతవార్త:** కొడంగల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమించడంపై రాష్ట్ర, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని బిజెపి జాతీయ ఉపాధ్య క్షురాలు, మహబుబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డి.కె.అరుణమ్మ తెలి పారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించి పోలింగ్ ప్ర క్రియను పరిశీలించారు. అనంతరం కొడంగల్‌లో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ కొడంగల్‌లో సిఎం ఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమించారని, ఓటమి భయంతో ముఖ్యమంత్రి అసహనంతో ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని చెప్పారు.

పోలింగ్ కొనసాగుతున్న సమయంలో ప్రెస్‌మీట్ పెట్టడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీని తిట్టడం, రాజకీయాలు మాట్లాడడం కరెక్ట్ కాదని, ఇది ఇసి నిబంధనలకు విరుద్ధమని, ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సిఎం స్థాయిలో ఉండి ఈ విషయం తెలుసుకోక పోవడం అవగాహన రాహిత్యమేనన్నారు. ఎంపిగా గెలువగానే మహబుబ్‌నగర్ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, ఓటమి భయంతోనే రేవంత్ అబద్ధపు మాటలు, టైంపాస్ మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. 69 జిఓ కోసం రేవంత్‌రెడ్డి ఎందుకు పోరాటాలు చేయలేదని ప్రశ్నించారు. దమ్ముంటే జూరాల నుంచి పాలమూరు ప్రాజెక్టుకు నీళ్లు తీసుకునేలా అడ్మినిస్ట్రేషన్ అనుమతులు ఇప్పించాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టులు, కమీషన్‌లు రేవంత్‌కు అలవాటని, దశాబ్దాల తరబడి రాజకీయాల్లో ఉన్న తాను రేవంత్ రెడ్డిలాగా ఆలోచిస్తే దేశంలో కోటీశ్వరులుగా ఉండేటోళ్లమన్నారు. ప్రజలకు ఏమిచేస్తారో చెప్పకుండా ఓటుకు డబ్బు అని ప్రజల్ని అలవాటు చేయడం కరెక్ట్ కాదని మెడికల్ కాలేజీ కావాలంటే సెంట్రల్ గవర్నమెంట్ నిబంధనలు, మార్గదర్శకాలు లేకుండా ఎలా ఇస్తారని అన్నారు. ఎన్నికల్లో తాను గెలిస్తే కొడంగల్ రూపురేఖలు మారుస్తానని తెలిపారు.

# డ్రైవింగ్ లైసెన్స్ పొందడం ఇకపై ఈజీ

## రవాణా శాఖ కొత్త మార్గదర్శకాలు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** ద్విచక్ర, మూడు చక్రాల లేదా నాలుగు చక్రాల వాహనా లను లైసెన్స్ ఇకపై సులభంగా లభిస్తుంది. ఈ మేరకు రవాణా శాఖ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. 2024 తాజా డ్రైవింగ్ లైసెన్స్ అప్‌డేట్ నియమాలతో ఈ మార్పులు అన్ని ప్రైవేట్ డ్రైవింగ్ పాఠశాలలు, సంస్థలకు వర్తిస్తా యి.

# ఓటు హక్కు వినియోగించుకున్న ట్రాన్స్‌జెండర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 13:** తెలంగాణ వ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కాగా, రాష్ట్రం లోని ట్రాన్స్‌జెండర్స్ తమ ఓటుహక్కును వినియోగించుకుని ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో పలువురు ట్రాన్స్‌జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే నారాయణపేట జిల్లా జాజాపూర్ గ్రామ పంచాయతీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రాన్స్‌జెండర్ జనని ఓటు వినియోగించుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన ఓటుహక్కును విజ్ఞతతో ఆలోచించి వినియోగించు కోవాలన్నారు.

అన్నివిధాలుగా అండగా ఉండే వ్యక్తులనే ఎన్నుకోవాలని వారు సూచించారు. ఓటువేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.

14-5pg10.qxd:14-5pg10.qxd 01/01/01 7:07 AM Page 1




# టీమిండియా హెడ్ కోచ్‌కు దిగ్గజాలు ఢీ

## రేసులో ముందున్న ఎన్‌సిఎ చీఫ్ లక్ష్మణ్



**ఢిల్లీ:** క్రికెట్ జట్ల విజయాల్లో ప్రధాన కోచ్ పాత్ర కీలకంగా ఉంటుంది. ప్లేయర్లను మెరికల్లా తీర్చి దిద్దే బాధ్యత వారికి శిక్షణ ఇచ్చే కోచ్ సత్తాపైనే ఆధారపడుతుంది. ఈ నేపధ్యంలోనే రాహుల్ ద్రవిడ్ శిక్షణ సారథ్యంలో గత ఏడాది జరిగిన వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో టీమిండియా ఫైనల్‌కు చేరుకుంది. అంతకు ముందు టీ 20 ప్రపంచ కప్‌లో సెమీ ఫైనల్‌లో ఓడిపోయింది. పొట్టి వరల్డ్‌కప్-2021 తర్వాత రవిశాస్త్రి స్థానంలో మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ టీమిండియా హెచ్‌కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అయితే 2023 వన్డే వరల్డ్ కప్ ముగిసిన తర్వాత అతని కాంట్రాక్ట్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) పొడిగించింది. త్వరలో జరిగే టీ 20 ప్రపంచ కప్‌తో ద్రవిడ్ కాంట్రాక్ట్ ముగియనుంది. ఈ కాంట్రాక్ట్ ఈఏడాది జూన్ నెల చివరి వరకూ మాత్రమే చెల్లుబాటు అవుతుంది. కానీ ద్రవిడ్‌కు మరోసారి పొడిగింపు ఇచ్చేలా కనిపించడం లేదు. ఈ నేపధ్యంలో టీమిండియాకు త్వరలో కొత్త ప్రధాన కోచ్ వచ్చే అవకాశం ఉంది. దీంతో టీమిండియాకు తదుపరి ప్రధాన కోచ్ ఎవరు అనే చర్చ ఇప్పుడు మొదలైంది. అదే సమయంలో కొత్తకోచ్ పదవికి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జైషా ప్రకటించారు. కొత్త కోచ్‌గా భారతీయ క్రికెటర్ లేదంటే విదేశీ ఆటగాడైనా రావొచ్చని సంకేతాలు ఇచ్చాడు. అంతేకాకుండా ద్రవిడ్ కోరుకుంటే హెడ్‌కోచ్ పదవికి మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని, అయితే మునుపటిలా ఆటోమేటిక్ పొడిగింపు ఉండదని తేల్చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని టీమిండియా ప్రధాన కోచ్ పదవికై పలువురు క్రికెట్ దిగ్గజాలు ఢీ అంటే ఢీ అంటున్నాయి. టీమిండియా కోచ్ పదవికి ముఖ్యంగా క్రికెట్‌లో దిగ్గజ ప్రముఖ ప్లేయర్లు ఐదుగురు పోటీ పడుతున్నారు. వీరిలో టీమిండియా సొగసరి బ్యాటర్, నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ ప్రధాన కోచ్ రేసులో ముందున్నాడు. గతంలో రాహుల్ ద్రవిడ్ గైర్హాజరీతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అతడికి ఇన్ ఛార్జి ప్రధాన కోచ్ బాధ్యతలు అప్పగించింది. అలాగే ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ జస్టిస్ లాంగర్ కూడా టీమిండియా ప్రధాన కోచ్ పదవికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు దరఖాస్తు చేసుకునేందుకు సిద్ధమవుతున్నాడు. ఇక ఆస్ట్రేలియా మాజీ దిగ్గజ ఆల్ రౌండర్ టామ్ మూడీ కూడా హెడ్‌కోచ్ రేసులో ఉన్నాడు. మూడీ గతంలో శ్రీలంక క్రికెట్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. ప్రపంచ కప్‌లో ఆఫ్గనిస్థాన్ క్రికెట్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించిన అజయ్ జడేజా కూడా భారత్ క్రికెట్‌కు కోచ్ పదవి కోసం పోటీ పడుతున్నాడు. అయితే జడేజా ఎంపికపై పెద్దగా అంచనాలు లేవు. కానీ అజయ్ జడేజా సారథ్యంలోని వన్డే ప్రపంచ కప్ అద్భుత ప్రదర్శన చేసింది. వీరితో పాటు గుజరాత్ టైటాన్స్ ప్రధాన కోచ్ ఆశిష్ నెహ్రా కూడా టీమిండియా కోచ్ పదవికి పోటీ పడుతున్నాడు. అతని మార్గదర్శకత్వంలో గుజరాత్ టైటాన్స్ జట్టు అరంగేట్రంలోనే ఛాంపియన్‌గా నిలిచింది. గత సీజన్‌లో రన్నరప్‌గా నిలిచింది. ప్రధాన ఆటగాళ్లు లేకపోయినా ఈసారి కూడా గుజరాత్ బాగానే ఆడటం విశేషం.




## పరుగులో దీక్ష సరికొత్త జాతీయ రికార్డు

**ఢిల్లీ:** భారత్ ట్రాక్ అథ్లెట్ కెఎం దీక్ష మహిళల 1500 మీటర్ల పరుగు పందెంలో సరికొత్త జాతీయ రికార్డును సృష్టించింది. లాస్ ఏంజెల్స్ వేదికగా జరుగుతున్న సౌండ్ రన్నింగ్ ట్రాక్ ఫెస్ట్‌లో భాగంగా ముగిసిన ఫైనల్ రేసును 4:4:78 నిముషాల్లో పూర్తి చేసిన దీక్ష మూడో స్థానంలో నిలిచింది. 2021లో హర్మినల్ బెయిన్స్ నెలకొల్పిన 4:05:39 నిముషాల రికార్డును బ్రేక్ చేసింది. ఇదే టోర్నీలో మహిళల 5వేల మీటర్ల రేసును పారుల్ చౌదరి 15:10:69 నిముషాల్లో పూర్తి చేసి ఐదోవ స్థానం దక్కించుకుంది. పురుషుల 5వేల మీటర్ల రేసులో అవినాష్ సాబ్లే 13:19:30 నిముషాల్లో పూర్తి చేసి పదో స్థానంతో సరిపెట్టుకున్నాడు.




## ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో భారత్‌కు స్వర్ణం

**ఢిల్లీ:** సౌత్ ఈస్టర్న్ కాన్ఫరెన్స్ ఔట్‌డోర్ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు స్వర్ణం దక్కింది. ఫ్లోరిడా వేదికగా జరుగుతున్న ఈ ఔట్‌డోర్ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ యువ అథ్లెట్ పర్వేజ్ ఖాన్ స్వర్ణ పతాకాన్ని సాధించాడు. పురుషుల 1500 మీటర్ల రేసును పర్వేజ్ 3నిముషాల 42.73 సెకన్లలోనే పూర్తి చేసి ఈ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. హర్యానాలోని మేవాత్ జిల్లా చహల్కా గ్రామంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన 19 ఏండ్ల ఈ కుర్రాడు ఇదే టోర్నీ 800 మీటర్ల రేసులో కాంస్యం కూడా సాధించడం విశేషం.






## పాత గొడవలకు గుడ్‌బై: కోహ్లితో గంగూలీ అలయ్ బలయ్

**ఢిల్లీ:** రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు స్టార్ విరాట్ కోహ్లి, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు మాజీ అధ్యక్షుడు, ఢిల్లీ క్యాపిటల్స్ డైరక్టర్ సౌరవ్ గంగూలీ తమ పాత వివాదాలు, పంచాయితీలకు గుడ్‌బై చెప్పారు. గత పాత విషయాలన్నింటినీ మరిచి ఒకరికొకరు అలయ్ బలయ్ చేసుకున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజనులో 17లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో తాజాగా జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 47 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ అనంతరం ఇరుజట్ల ఆటగాళ్లు ఒకరికొకరు అభినందనలు తెలుపుకొంటున్న క్రమంలో సౌరవ్ గంగూలీ, విరాట్ కోహ్లి ఒకరికొకరు తారసపడ్డారు. కోహ్లిని చూసిన గంగూలీ అతని గౌరవార్థం క్యాప్‌ను తీసేసి మరీ అభినందనలు తెలిపాడు. అనంతరం ఇద్దరూ హగ్ చేసుకున్నారు. దీంతో ఫ్యాన్స్ తమదైన శైలిలో స్పందిస్తున్నారు. మొన్న గంభీర్, నేడు గంగూలీ తమ పాత పంచాయితీలను మరిచి కోహ్లితో స్నేహ పూర్వకంగా మెదలడం బాగుందని కామెంట్లు చేస్తున్నారు. కాగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షునిగా గంగూలీ ఉన్నప్పుడే టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలను నిర్వర్తిస్తున్న కోహ్లిని దాని నుండి తప్పించారు. కోహ్లికి చెప్పే ఈ నిర్ణం తీసుకున్నామని గంగూలీ మీడియా ముందు చెప్పాడు. అయితే కెప్టెన్సీ మార్పు విషయంపై తనకు ఎవరూ సమాచారం ఇవ్వలేదని అప్పట్లో కోహ్లి అసంతృప్తి వ్యక్తం చేశాడు. దీంతో గంగూలీ, కోహ్లి మధ్య ఉన్న విభేదాలు బయటపడ్డాయి. తనపై ఒత్తిడి తగ్గించుకు నేందుకు కోహ్లి టీ 20 ఫార్మాట్ సారధ్య బాధ్యతలను వదిలేయగా, 2023 వన్డే ప్రపంచ కప్ కోసం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు రోహిత్ శర్మను సారధిగా నియమించింది. వన్డే కెప్టెన్సీ వదులుకునేందుకు కోహ్లి సముఖంగా లేకపోవ డంతో చెప్పాపెట్టకుండా రోహిత్ శర్మ పరిమిత ఓవర్ల కెప్టెన్ అని ప్రకటించింది. ఈ నిర్ణయంపై అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. కోహ్లి సైతం మీడియా ముఖంగా అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేశాడు. ఆ తర్వాత టెస్ట్ కెప్టెన్సీని కూడా వదులుకున్నాడు. అప్పటి నుండి కోహ్లి, గంగూలీ ఎక్కడైనా అనుకోకుండా తారసపడినా ఎడమొహం, పెడమొహంగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇద్దరి మధ్య ఇప్పుడు ఏమైందో ఏమో ఐపీఎల్ 2024 పుణ్యమా అని పాత గొడవులకు స్వస్తిపలికి ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని హత్తుకున్నారు.

# హెచ్చుతగ్గులున్నా లాభాల్లోనే ముగింపు

**ముంబయి, మే 13:** సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ జరుగుతున్న వేళ స్టాక్ మార్కెట్ల ప్రారంభంలో కొంత హెచ్చుతగ్గులున్నప్పటికీ క్రమేపీ నిఫ్టీ, సెనెక్స్‌లు రికవరీ అయ్యాయి. 50 నిఫ్టీ సూచి 22,050 పాయింట్ల వద్ద ముగిసింది. మెటల్, ఆయిల్‌అండ్ గ్యాస్ సూచీలు మద్దతుతో రికవరీఅయింది. ఐటి రియాల్టీ స్టాక్స్ ఒత్తిడికి లోనయ్యాయి. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. వచ్చే వారం అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా రానుండటంతో స్టాక్ మార్కెట్లలో ట్రేడర్లు ఎంతో ఉత్కంఠతో ట్రేడింగ్ చేస్తున్నారు. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 260.30 పాయింట్లు పెరిగి 72,664.47 పాయింట్లవద్ద ముగిసింది. నిఫ్టీ 50సూచి 97.70 పాయింట్లు పెరిగి 22,055.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీలో బ్యాంక్‌సూచి దిగువస్థాయిలోనే ముగిసింది. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచి 0.81శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ సూచి కూడా 0.80 శాతం ముందుకు సాగింది. మార్కెట్లలో బిఎస్‌ఇపరంగా 2214 షేర్లు పెరిగాయి. 1591 షేర్లు కొంత మేర పతనం చవిచూసాయి. మొత్తం 126 కంపెనీల షేర్లు మాత్రం స్థిరంగా కొనసాగాయి. 10యేళ్ల బెంచ్‌మార్క్ బాండ్లు 0.11శాతం క్షీణించాయి. 7.127కొనసాగాయి. అంతకుముందు ముగింపు 7.135గా ఉంది. విదేశీ మార్కెట్లపరంగా డాలరుతో రూపాయి మారకం విలువలు 83.5000గా కొనసాగింది. అంతకు ముందురోజు 83.4800 కంటే కొంత మేర పెరిగింది. ఎంఎస్‌ఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ జూన్ ఐదో తేదీ నాటికి సెటిల్‌మెంట్ల పరంగా చూస్తే 1.65శాతం పెరిగి 72,822 రూపాయలుగా నడిచాయి. యుఎస్ పదేళ్ల బాండ్ల రాబడులు 0.16శాతం పెరిగి 4.457గా నడిచాయి. కమొడిటీ మార్కెట్లపరంగా బ్రెంట్ ముడిచమురు జులై నాటికి చూస్తే 61 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 84.49 డార్లుగా నడిచింది. యుఎస్ డౌజోన్స్ సూచి ఫ్యూచర్స్ 87 పాయింట్లు పెరిగాయి. యూరోపియన్ స్టాక్స్ వారాంతంలో పెరిగాయి. బ్రిటన్ మాంద్యం నుంచి బయటపడటంతో జిడిపి 0.6శాతం వృద్ధి నమోదు చేసింది. ఆసియా మార్కెట్లు వాల్‌స్ట్రీట్ కదలికలకు అనుగుణంగా కొనసాగాయి. పేటిఎం షేర్లు ఐదుశాతం ఎగువన ముగిసాయి. సిప్లా 1.42శాతం క్షీణించింది. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ 4.44శాతం పెరిగింది. నికరలాభాల్లో వృద్ధి ఇందుకు మద్దతిచ్చింది. డా.లాల్ పాథ్‌ల్యాబ్స్ 5.38శాతం పెరిగింది. కంపెనీ లాభాలు 49.03శాతం పెరగడమే ఇందుకు కారణం. అలాగే పాలిక్యాబ్ ఇండియా కూడా 6.7శాతం పెరిగింది. ఎబ్బట్ ఇండియా 3.18శాతం పెరిగింది. రిలాక్సో ఫుట్‌వేర్ 0.92శాతం క్షీణించింది. మహానగర గ్యాస్ కూడా 2.11శాతం క్షీణించింది. ఆయా కంపెనీల త్రైమాసిక ఫలితాలే స్టాక్స్‌ను ప్రభావితం చేసాయి.



## క్షీణించిన టాటా మోటార్స్..

**ముంబై, మే 13:** దేశీయ స్టాక్ మార్కెట్లలో సోమవారం టాటా మోటార్స్ స్టాక్ ఒక్కసారిగా క్షీణించింది. ఇంట్రాడేలో కంపెనీ షేర్లు 9శాతానికి పైగా పతనం కావడంతో మార్కెట్ సూచీలు కూడా భారీ నష్టాలను నమోదు చేశాయి. వాస్తవానికి తాజాగా టాటా మోటార్స్ విడుదల చేసిన నాలుగో త్రైమాసిక ఫలితాల్లో యేడాది ప్రాతిపదికన లాభాలు మూడింతలయ్యాయి. కంపెనీ ఫలితాల్లో అత్యుత్తమ పనితీరును కనబరిచినప్పటికీ, మార్కెట్లోని ఇన్వెస్టర్లు కంపెనీ భవిష్యత్తు అమ్మకాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్టాక్ 10 శాతం మేర క్షీణించి ఇంట్రాడేలో షేరు ధర రూ.950 స్థాయికి పడిపోయింది. జనవరి-మార్చి త్రైమాసిక కాలంలో టాటా మోటార్స్ యేడాది ప్రాతిపదికన నికర లాభం 222శాతం పెరిగి రికార్డుస్థాయిలో రూ.17,407 కోట్లకు చేరుకుంది. అమ్మకాల పెరుగుదల, ముడి సరుకుల ధరలు, ఉత్తమ పనితీరు వంటి అంశాలు నాలుగో త్రైమాసిక ఫలితాల్లో కీలక పాత్ర పోషించినట్లు కంపెనీ వెల్లడించింది. దీంతో త్రైమాసిక కాలంలో కంపెనీ ఆదాయం గత యేడాదితో పోలిస్తే 13శాతం పెరిగి రూ.1.2 లక్షల కోట్లకు చేరుకుంది. కంపెనీ అత్యుత్తమ పనితీరు కనబరిచినప్పటికీ, దలాల్ స్ట్రీట్‌లో ట్రేడర్లను ఆకట్టుకోవడంలో విఫలమైందని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి కంపెనీ వద్ద నగదు నిల్వలు మెరుగుపడడంతో పాటు అప్పులు తగ్గాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లపై బ్రోకరేజ్ కంపెనీల అభిప్రాయాన్ని పరిశీలిస్తే, జెపి మోర్గాన్ టాటా మోటార్స్‌పై బుల్లిష్‌గా ఉంది. ఈ క్రమంలో కంపెనీ షేర్లకు టార్గెట్ ధరను తాజాగా రూ.1,115కి పెంచింది. మరో బ్రోకింగ్ సంస్థ జెఫరీస్ టాటా షేర్లపై బై రేటింగ్ అందిస్తూ భవిష్యత్తు టార్గెట్ దరను రూ.1,250గా ప్రకటించింది. ఇదే క్రమంలో జెఎల్ఆర్ డిమాండ్ ప్రమాదాన్ని ఎదుర్కోగలదని అంచనా వేసినందున నోమురా స్టాక్‌ను బై రేటింగ్ నుంచి న్యూట్రల్‌కి తగ్గించింది.




## జేబులు ఖాళీ చేస్తున్న యుపిఐ..




**న్యూఢిల్లీ, మే 13:** యుపిఐ చెల్లింపుల వ్యవస్థ మరో కోణం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులు అందుబాటులోకి రావడం నగదు లావాదేవీలను చాలా సులభతరం చేసింది. ప్రజలు అధికంగా వినియోగిస్తున్న యుపిఐ పేమెంట్స్ ప్రజలు తమ డబ్బును ఖర్చు చేసే విధానంపై భారీ ప్రభావాన్ని చూపుతున్నట్లు వెల్లడైంది. రూపాయినుంచి లక్ష వరకు ఎంత చెల్లించాలన్నా ప్రజలు ఫోన్ తీసి స్కాన్ చేసి చెల్లింపుల చేసేస్తున్నారు. నేరుగా నగదును వినియోగించడం చాలా వరకు తగ్గించేశాయి. అలాగే చిన్న కిరాణా దుకాణం నుంచి ఎక్కడికి వెళ్లినా ఏ వస్తువు కొనుగోలు చేసినా యుపిఐ చెల్లింపులు చేసేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంద్రప్రస్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఢిల్లీ యుపిఐ చెల్లింపులపై చేసిన అధ్యయనంలో షాకింగ్ విషయాలు బయటకు వచ్చాయి. చాలా మంది ప్రజలు యుపిఐ, ఇతర డిజిటల్ పేమెంట్ ప్లాట్‌ఫారమ్‌లు నగదు బదిలీ ప్రక్రియను మునుపటి కంటే చాలా సులభతరం చేశాయని అనేకమంది అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రజలు యుపిఐ చెల్లింపుల ద్వారా డబ్బును ఖర్చుచేస్తున్న తీరు విషయంలో షాకింగ్ విషయాలు వెలుగులోకివచ్చాయి. చేతితో డబ్బు ఖర్చు చేయకుండా యుపిఐ చెల్లింపుల వల్ల అనవసర ఖర్చులు ప్రజలు ఎక్కువగా చేస్తున్నట్లు వెల్లడైంది. తాజా అధ్యయనం ప్రకారం యుపిఐ, ఇతర డిజిటల్ చెల్లింపు పద్ధతులను ఉపయోగించడం వల్ల భారతదేశంలో 75శాతం మంది ప్రజలు ఎక్కువ ఖర్చు చేశారని వెల్లడైంది. సర్వే ప్రకారం దాదాపు 81శాతంమంది వ్యక్తులు రోజువారీగా యుపిఐ లావాదేవీలను ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే యుపిఐవల్ల చెల్లింపులు సులభతరంగా మారాయని 91.5శాతం మంది ప్రజలువెల్లడించారు. ఇదేక్రమంలో వ్యక్తులు యుపిఐ ద్వారా సగటు రోజుకు రూ.200 ఖర్చు చేస్తున్నట్లు వెల్లడైంది. ఏప్రిల్‌లో యుపిఐ లావాదేవీల సంఖ్య దేశంలో 1,330 కోట్లకు చేరుకున్నాయి.

## జొమాటో నికర లాభం రూ.175 కోట్లు

**ముంబై, మే 13:** దేశంలోని ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ వ్యాపారంలో ఉన్న స్టార్టప్ సంస్థ జొమాటో తన మార్చి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జొమాటో జనవరి-మార్చి త్రైమాసిక కాలానికి రూ.175 కోట్ల నికర లాభాన్ని నివేదించింది. గత యేడాది మార్చి త్రైమాసికంలో జిమాటో రూ.188 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసిన విషయం విదితమే. ఫుడ్ అగ్రిగేటర్ ఆదాయంలో వరుసగా నాలుగో త్రైమాసికంలో లాభదాయకంగా ఉంది. ఇ-కామర్స్ రంగం అధిక ద్రవ్యోల్బణం, మందగించిన డిమాండ్ ఒత్తిడితో కొట్టుమిట్టాడుతున్న సమయంలో కంపెనీ ఆదాయం యేడాది ప్రాతిపదికన 73శాతం పెరిగి రూ.3,562 కోట్లకు చేరుకుంది. గత యేడాది ఇదే సమయంలో కంపెనీ ఆదాయం రూ.2,056 కోట్లుగా నమోదైంది. ఫుడ్ డెలివరీ కంపెనీ స్టాక్ ధర దాని ప్రధాన వ్యాపారంలో లాభదాయకత పెరగడం, క్విక్ డెలివరీ విభాగం బ్లింకిట్ వేగవంతమైన వృద్ధి నేపథ్యంలో పుంజుకుంటోంది. అలాగే జొమాటోకు చెందిన బ్లింకిట్ లాభాలు పెరుగుతాయని గోల్డ్‌మన్ శాచ్ గ్రూప్ అంచనా వేస్తోందని విశ్లేషకుడు మనీష్ అదుకియా ఇటీవలి నోట్‌లో రాశారు. గతంలో ఇన్వెస్టర్లు జొమాటో క్విక్ కామర్స్ ప్లాన్లపై అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ, మెరుగుపడుతున్న ఆదాయాలు, తాజా ఫలితాలతో ఆందోళనలు తగ్గాయి. కంపెనీ తాజాగా ఉద్యోగులకు స్టాక్ ఆప్షన్ ప్లాన్ కింద 18.2 కోట్ల షేర్లను కేటాయించేందుకు షేర్ హోల్డర్ల అనుమతి కోరింది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం వీటి విలువ రూ.3,500 కోట్లుగా ఉంటుందని కంపెనీ తెలిపింది. కొత్త పిఎస్ఐపి ప్లాన్ ఆమోదించబడిన తర్వాత సాధారణంగా కొన్ని సంవత్సరాల్లో ఉద్యోగులకు మంజూరు చేయబడతాయి. తాజాగా మార్చి త్రైమాసికంలో జొమాటో స్టాక్ ఆప్షన్ ప్లాన్ ఖర్చు రూ.161 కోట్లకు పెరిగింది. గడచిన యేడాది ఇదే సమయంలో ఇది కేవలం రూ.84 కోట్లుగా ఉంది.




## 30% పెరుగుతున్న సిఎన్‌జి అమ్మకాలు

**ముంబై, మే 13:** దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సిఎన్‌జి వాహనాల అమ్మకాలు 30శాతం వరకు పెరుగుతాయని అంచనా వేస్తోంది. దాంతో మొత్తం సిఎన్‌జి వాహనాల సంఖ్య 6 లక్షల యూనిట్లకు చేరు కుంటాయని కంపెనీ సీనియర్ అధికారు తెలిపారు. అంతేకాకుండా 2024-25లో కంపెనీ దాదాపు 3 లక్షల యూనిట్లను ఎగుమతి చేయాలనే లక్ష్యంతో ఉంది. దీనికోసం గతేడాది ప్యాసింజర్ వాహనాల్లో సుమారు 4.50 లక్షల సిఎన్‌జి కార్లను తయారు చేశాము. ఈ సారి 6 లక్షల మార్కును దాటాలని ఆశిస్తున్నాం. హర్యానాలోని మానేసర్ ప్లాంటులో కంపెనీ సామర్థ్యాన్ని యేడాదికి లక్షల యూనిట్లకు పెంచడం ద్వారా ఈ లక్ష్యాన్ని చేరకుంటామని కంపెనీ కార్పొరేట్ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ రాహుల్ భారతీ చెప్పారు. ప్రస్తుత మార్కెట్లో ఎర్టిగా సిఎన్‌జి కార్లకు డిమాండ్ అత్యధికంగా ఉండడం వల్ల సర ఫరా సమస్యలు తలెత్తాయని, దాన్ని అధిగమిం చేందుకే మానేసర్ ప్లాంటులో ఉత్పత్తి పెంచుతున్నట్లు రాహుల్ వెల్లడిం చారు. కాగా మారుతిసుజుకీ 2023 -31 నాటికి యేటా 40లక్షల వాహ నాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా ఉంది. ఇది ప్రస్తుతం ఉన్న దానికి రెట్టింపు కావడం విశేషం.




# వాణిజ్యం

## బోనస్ షేర్లతో కిక్ ఇస్తున్న లిక్కర్ స్టాక్

**ముంబై, మే 13:** దేశీయ స్టాక్ మార్కెట్లో స్మాల్ క్యాప్ లిక్కర్ స్టాక్ జిఎం బ్రూవరీస్ కంపెనీ మాత్రం ఇన్వెస్టర్లకు కిక్ ఇస్తోంది. కంపెనీ వరుసగా నాలుగో సారి షేర్ హోల్డర్లకు బోనస్ షేర్లను ప్రకటించడంతో ఇంట్రాడేలో కంపెనీ షేర్లు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. చిన్న లిక్కర్ తయారీ సంస్థ తన పెట్టుబడిదారులకు భారీ బహుమతిని సిద్ధం చేసింది. తాజాగా అర్హులైన ఇన్వెస్టర్లకు బోనస్ రూపంలో ఉచిత షేర్లను అందించాలని చూస్తోంది. జిఎం బ్రూవరీస్ తన ఎక్చేంజ్ ఫైలింగ్స్ ప్రకారం మే 27న నిర్వహించనున్న డైరెక్టర్ల బోర్డు సమావేశంలో బోనస్ షేర్ల కేటాయింపును పరిశీలించి ఆమోదించనున్నారు. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు రూ.765స్థాయికి చేరుకున్నాయి. కంపెనీ తన ఇన్వెస్టర్లకు నాలుగోసారి బోనస్ షేర్లను బహుమతిగా ఇవ్వబోతోంది. దీనికి ముందు మద్యం కంపెనీ మే 2014లో 1:4 నిష్పత్తిలో తన వాటాదారులకు బోనస్ షేర్లను అందించింది. అప్పట్లో కంపెనీ ప్రతి 4 షేర్లకు ఒక బోనస్ షేర్‌ని బహుమతిగా ఇచ్చింది. దీని తర్వాత 2016లో 1:4 నిష్పత్తిలో బోనస్ షేర్లను అందించగా, చివరిగా మూడోసారి మే 2018లో కంపెనీ తన పెట్టుబడిదారులకు 1:4 నిష్పత్తిలోబోనస్ షేర్లను ప్రకటించింది. అయితే తాజాగా కంపెనీ మరోసారి అర్హులైన పెట్టుబడిదారులకు బోనస్ షేర్లను అందించనున్నట్లు తెలిసింది. గడచిన యేడాది కాలంలో జిఎం బ్రూవరీస్ షేర్లు 35శాతం కంటే ఎక్కువ పెరిగాయి. మే 15, 2023న రూ.569.30 వద్ద ఉన్న కంపెనీషేర్ ధర మే 13, 2024 నాటికి పెరిగి రూ.765 స్థాయికి చేరుకుంది. కంపెనీ షేర్లు గడచిన 6నెలల్లో 15శాతం కంటే ఎక్కువ పెరిగాయి. అలాగే బిఎస్‌ఇలో కంపెనీ షేర్లు యేడాది గరిష్ట స్థాయి రూ.825గా ఉండగా, యేడాది కనిష్ట ధర రూ.548.65గా ఉంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ దాదాపు 1,370 కోట్ల రూపాయలుగా ఉంది. కంపెనీ ప్రమోటర్లు అత్యధికంగా 74.43 శాతం వాటాను హోల్డ్ చేస్తున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14